


ESTD: 1999
www.voodayam.com

# వుదయం




ఆదిలాబాద్ | 22-06-2026 సోమవారం | సంపుటి : 13 | సంచిక : 232 | SINCE 25 YEARS CIRCULATED TELUGU DAILY | రూ. 3.00 | పేజీలు : 12 | VOODAYAM Telugu DAily

Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal | Follow us on


కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అలుగునూరు సమీపంలో అగ్నికి దగ్ధమైన ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సు

## ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సు దగ్ధం

**డ్రైవర్ అప్రమత్తతో దిగిన 41మంది సురక్షితం**

**ప్రమాదంతో తప్పడంలో ఊపిరి పీల్చుకున్న ప్రయాణికులు**

**వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని మంటలార్పిన అగ్నిమాపక సిబ్బంది**

2

## పిల్లలకు విషమిచ్చి తల్లి ఆత్మహత్యాయత్నం

**పిల్లలు మృతి.. ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న తల్లి**




**ఖమ్మం, జూన్ 21 (వుదయం ప్రతినిధి) :** అల్లారు ముద్దుగా పిల్లలను చూసుకోవాల్సిన తల్లే విషమిచ్చి ప్రాణాలు తీసింది. ఖమ్మం నగరంలోని గాంధీనగర్‌లో జరిగిన విషాదకర సంఘటన పలువురిని కంటతడి పెట్టించింది. 2లో

# సమయానుకూల నిర్ణయం

**నీట్ కోసం మోడీ ప్రయాణం వాయిదా**

**నీట్ పరీక్ష కోసం ఎగ్జామ్ సెంటర్లకు వెళ్లే విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా ఈ మేరకు నిర్ణయం**

**నీట్ పరీక్షకు వెళ్లే విద్యార్థులకు ఎలాంటి అంతరాయం కలగకుండా ఉండేందుకే..**

**మధ్యాహ్నం 2 గంటలకు పరీక్ష ప్రారంభమైన తర్వాత ఎయిర్‌పోర్ట్ నుంచి తన నివాసానికి ప్రధాని**



**న్యూఢిల్లీ, జూన్ 21 (వుదయం బ్యూరో) :** దేశవ్యాప్తంగా నీట్ రీటెస్టు జరుగుతోంది. దీనికోసం అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. ఈ పరీక్షను దృష్టిలో ఉంచుకుని ప్రధాని నరేంద్ర మోదీ సైతం సమయానుకూల నిర్ణయం తీసుకున్నారు. పశ్చిమ బెంగాల్ పర్యటన అనంతరం మధ్యాహ్నం ఢిల్లీ విమానాశ్రయానికి చేరుకున్న ఆయన.. అధికారిక నివాసానికి వెళ్లేందుకు తన ప్రయాణాన్ని కాసేపు వాయిదా వేసుకున్నారు. నీట్ పరీక్ష కోసం ఎగ్జామ్ సెంటర్లకు వెళ్లే విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. నీట్ రీటెస్టు ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమైంది. అయితే, ప్రధాని మోడీ మధ్యాహ్నం 1.15 గంటల సమయంలో ఢిల్లీ విమానాశ్రయానికి చేరుకున్నారు. షెడ్యూల్ ప్రకారం ఆయన వెంటనే అక్కడి నుంచి అధికారిక నివాసానికి బయల్దేరాలి. కానీ.. తన ప్రయాణాన్ని కాసేపు వాయిదా వేసుకున్నారు. నీట్ పరీక్షకు వెళ్లే విద్యార్థులకు ఎలాంటి అంతరాయం కలగకుండా ఉండేందుకు దేశ రాజధానిలో ట్రాఫిక్ సజావుగా సాగేలా ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు పరీక్ష ప్రారంభమైన తర్వాత ఎయిర్‌పోర్ట్ నుంచి తన నివాసానికి బయలుదేరినట్లు చెప్పారు. నీట్ రీటెస్టును ఎన్‌టీఏ కట్టుదిట్టంగా నిర్వహిస్తోంది. 22 లక్షల మందికిపైగా విద్యార్థుల కోసం దేశవ్యాప్తంగా 5,440, విదేశాల్లో 14 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసింది. ఏఐ ఆధారిత నిఘా సహకారంతో 1.38 లక్షల సీసీటీవీ కెమెరాల ద్వారా 95 వేలకుపైగా పరీక్షా గదులను అధికారులు పర్యవేక్షిస్తున్నారు. ఎలక్ట్రానిక్ పద్ధతిలో జరిగే మోసాలను అరికట్టేందుకు 51 వేలకుపైగా సిగ్నల్ జామర్లను ఏర్పాటు చేశారు.

# రష్యాపై ఉక్రెయిన్ గురి

## రష్యాలో చమురు క్షేత్రాలు బుగ్గి

**2,000 కిలోమీటర్లు చొచ్చుకెళ్లి మరీ ఉరల్ ప్రాంతంలోని ట్యూమెన్ చమురు క్షేత్రం ధ్వంసం**

**స్పందించిన ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ : లాంగ్ రేంజ్ డ్రోన్లను అభివృద్ధి చేసినట్లు ప్రకటన**

**వరుస దాడులతో రష్యాలోని పలు ప్రాంతాల్లో చమురు కొరత**





**మాస్కో, జూన్ 21 :** రష్యా ఆర్థిక జీవనాడి అయిన చమురు క్షేత్రాలపై ఉక్రెయిన్ గురిపెట్టింది. తాజాగా రష్యాలోపలికి దాదాపు 2,000 కిలోమీటర్లు చొచ్చుకెళ్లి మరీ ఉరల్ ప్రాంతంలోని ట్యూమెన్ చమురు క్షేత్రాన్ని ధ్వంసం చేసింది. ఇందుకోసం దీర్ఘశ్రేణి డ్రోన్‌లను వాడింది. కాకపోతే ప్రధాన ప్లాంట్ మాత్రం ఈ దాడిలో దెబ్బతినలేదని ఉరల్స్ గవర్నర్ అలెగ్జాండర్ మూర్ పేర్కొన్నారు. ఈ చమురు క్షేత్రం ఉక్రెయిన్ సరిహద్దు నుంచి దాదాపు 2,000 కిలోమీటర్ల దూరంలో ఉండటం విశేషం. మరోవైపు ఈ దాడుల వేళ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ స్పందించారు. తాము లాంగ్ రేంజ్ డ్రోన్లను అభివృద్ధి చేసినట్లు ప్రకటించారు. ఇవి దాదాపు 3,000 కిలోమీటర్ల మేరకు ప్రయాణించగలవన్నారు. రష్యాలోని అతిపెద్ద ప్రైవేటు రిఫైనరీల్లో ట్యూమన్ కూడా ఒకటి. ఇక్కడ రోజుకు 1,51,000 బ్యారెళ్ల చమురును శుద్ధి చేస్తుంది. రష్యాకు దేశీయంగా భారీగా చమురును సరఫరా చేస్తుంది. ఇటీవల కాలంలో రష్యా చమురు క్షేత్రాలను ఉక్రెయిన్ ధ్వంసం చేస్తోంది. గత వారం మాస్కోలోని రిఫైనరీపై రెండు సార్లు భారీగా దాడి చేసింది. ఈ వరుస దాడులతో రష్యాలోని పలు ప్రాంతాల్లో చమురు కొరత ఏర్పడింది. పెట్రోల్ ధరలు కూడా పెరిగాయి. తాజాగా ఉక్రెయిన్ డ్రోన్లు ఉరల్స్ పర్వతాల వరకు చేరుకొన్నాయి. శనివారం ఈ ప్రాంతంలోని పలు విమానాశ్రయాలను మూసివేశారు.

## నా కోసం ఎవరూ

# రాజీనామా చేయొద్దు

**కేసుల అంశాన్ని ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ నాయకులు సమాచారం ఇచ్చారనేది పచ్చి అబద్ధం**

**బీజేపీనే కావాలని అబద్ధాలు సృష్టించింది : కేసు ఉన్నంత మాత్రాన నామినేషన్ తిరస్కరణ కాలేదు**

**తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్**



**హైదరాబాద్, జూన్ 21 (వుదయం ప్రతినిధి) :** నా కోసం ఎవరూ రాజీనామా చేయాల్సిన అవసరం లేదని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షీ నటరాజన్ స్పష్టం చేశారు. తాను మధ్యప్రదేశ్‌కు చెందిన వ్యక్తిని తెలిపారు. తెలంగాణ నుంచి రాజీనామా చేయించినా తాను ఆ రాజ్యసభ స్థానాన్ని తాను తీసుకోనన్నారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, ప్రముఖ న్యాయవాది, ఎంపీ అభిషేక్ మను సింఘ్వీ లాంటి వ్యక్తుల కోసం వేరే రాష్ట్రాలు సీట్లు ఇవ్వాలని అభిప్రాయపడ్డారు. ఆదివారం నాంపల్లిలోని గాంధీ భవన్‌లో ఆమె మాట్లాడారు. తన లాంటి వారి కోసం తెలంగాణ రాజ్యసభ స్థానాన్ని ఇస్తే.. అందుకు తాను ఒప్పుకోనని పేర్కొన్నారు. తన కేసుల అంశాన్ని ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ నాయకులు సమాచారం ఇచ్చారనేది పచ్చి అబద్ధమని మీనాక్షి నటరాజన్ తెలిపారు. బీజేపీనే కావాలని అబద్ధాలు సృష్టించిందంటూ మండిపడ్డారు. తాను ఎప్పుడైనా బాధితుల పక్షమేనని పేర్కొన్నారు. శ్రీలతకు కూడా తాను అండగా ఉన్నానని చెప్పారు. ఆమెకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వక పోవడానికి చాలా కారణాలు ఉన్నాయని వివరించారు. శ్రీలతపై అనేక ఆరోపణలు ఉన్నప్పటికీ.. ఒక మహిళగా ఆమె వెర్షన్ విన్నామని తెలిపారు. ఆమె బాధను అర్థం చేసుకొని డీసీసీ అధ్యక్షుడిని తొలగించామని చెప్పారు. కేసు ఉన్నంత మాత్రాన తన నామినేషన్ తిరస్కరణ కాలేదని స్పష్టం చేశారు. బీజేపీ, ఎన్నికల సంఘం పూర్తిగా కాంప్రమైజ్ అయ్యాయని.. అందువల్లే తన నామినేషన్ తిరస్కరించారని మీనాక్షి అన్నారు. కేవలం ఇది ఒక్క సీటుకు సంబంధించిన విషయం కాదని తెలిపారు. ఒకే దేశం ఒకే ఎన్నిక చేయాలని బీజేపీ చూస్తోందని విమర్శించారు. తన నామినేషన్ విషయంలో బీజేపీ చేస్తున్న ఆరోపణలు అబద్ధమని చెప్పారు. గణపతి పాలు తాగుతున్నాడని బీజేపీ అబద్ధాలను సృష్టించిందని సోదాహరణగా వివరించారు. ఇప్పుడు సోషల్ మీడియా యుగం అని.. అన్ని విషయాలు బయటకు వస్తాయని మీనాక్షి నటరాజన్ ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీని ఇబ్బంది పెట్టేందుకు బీజేపీ అనేక అబద్ధాలను సృష్టించిందని అన్నారు. రాజ్యసభ నామినేషన్ రిజక్ట్ చేసినందుకు తనకేం బాధ లేదన్నారు. తన నామినేషన్ తిరస్కరించడం వల్ల బీజేపీ బండారం బయట పడిందని పేర్కొన్నారు. న్యాయ వ్యవస్థపై తనకు నమ్మకం ఉందని తెలిపారు. బీజేపీ నేతలను నామినేషన్ రూంలోని ఎలా అనుమతించారంటూ ఈ సందర్భంగా సందేహం వ్యక్తం చేశారు. స్వతంత్రంగా ఉండాల్సిన సంస్థలన్నీ కాంప్రమైజ్ అయ్యాయని మీనాక్షి నటరాజన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యసభ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ అవకాశం లేదని బీజేపీకి అర్థమైంది. క్రాస్ ఓటింగ్ అవకాశం లేదని ఎన్నికల అధికారులతో ఆ పార్టీ నేతలు కుమ్మక్కు అయ్యారని విమర్శించారు. పరిమళ్ నత్వానీకి ఇచ్చిన అవకాశం తనకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. 2023 రూల్ బుక్ అడ్డం పెట్టుకొని నత్వానికి నామినేషన్ కరెక్షన్ కోసం 24 గంటలు మిగతా 2లో

## గ్యాస్ లీకై..

- ఏడుగురు మహిళలు దుర్మరణం
- 60 మంది కార్మికులకు తీవ్ర అస్వస్థత



**తిరువళ్లూర్, జూన్ 21 :** తమిళనాడు తిరువళ్లూర్‌లోని ఓ ప్రైవేటు రొయ్యల ప్రాసెసింగ్ ప్లాంట్‌లో తీవ్ర ప్రమాదం చోటుచేసుకుంది. అమ్మోనియా గ్యాస్ లీకైన ఘటనలో ఏడుగురు మహిళలు ప్రాణాలు కోల్పోయారు. మరో 60 మందికి పైగా కార్మికులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. బాధితులను స్థానిక ఆసుపత్రుల్లో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. అయితే, వీరిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఘటనా ప్రాంతంలో పర్యటించిన స్థానిక కలెక్టర్ బాధిత కార్మికులను పరామర్శించారు. ఈ ప్రమాదంపై పూర్తి స్థాయి దర్యాప్తునకు ఆదేశించారు. ఈ ఘటనపై తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించాలని సంబంధిత మంత్రులను ఆదేశించారు. ఈ ఘటనలో ఫ్యాక్టరీ యజమానితో పాటు మరో ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలిసింది.

## రెండున్నరేళ్లు దాటుతున్నా..

**ఆరు గ్యారంటీలు ఏమయ్యాయి?**

**హామీల అమలులో దారుణంగా విఫలమైన ప్రభుత్వం**

**రాహుల్‌తో సమావేశం ఏర్పాటు చేయండి**

**విఫలమైతే తెలంగాణ ప్రజలకు ఆ పార్టీ చేసిన మహా ద్రోహ మవుతుంది**

**సిఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ బిజెపి అధ్యక్షుడు రామచందర్‌రావు లేఖ**



**హైదరాబాద్, జూన్ 21 (ఎఎంఎస్) :** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు దాటుతున్నా.. ఆరు గ్యారంటీలు, హామీల అమలులో దారుణంగా విఫలమైందని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు ధ్వజమెత్తారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. రాష్ట్రంలో నెరవేరని కాంగ్రెస్ గ్యారంటీలపై నిలదీసేందుకు, తెలంగాణ ప్రజల గోడు వినిపించేందుకు.. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీతో తమకు అత్యవసరంగా అపాయింట్‌మెంట్ ఇప్పించాలని లేఖలో పేర్కొన్నారు. ఒకవేళ కాంగ్రెస్ నాయకత్వం ఈ అపాయింట్‌మెంట్ ఇప్పించడంలో విఫలమైతే.. అది తెలంగాణ ప్రజలకు ఆ పార్టీ చేసిన మహా ద్రోహంగా నిర్ధరణ అవుతుందని విమర్శించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో రాహుల్ గాంధీ, సోనియా, ప్రియాంకా గాంధీలు తెలంగాణ వ్యాప్తంగా పర్యటించి, స్వయంగా ప్రజలకు ఇచ్చిన గ్యారంటీలను నమ్మే జనం కాంగ్రెస్‌కు ఓటేశారని రామచందర్ రావు అన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఇంతకాలమవుతున్నా మహిళలు, రైతులు, విద్యార్థులు, యువత, వృద్ధులు, పేద కుటుంబాలు నేటికీ ఆ పథకాల కోసం కళ్లు కాయలు కాసేలా ఎదురుచూస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు, కాంగ్రెస్ నెరవేర్చని హామీలను నేరుగా రాహుల్ గాంధీ దృష్టికి తీసుకెళ్లి నిలదీయడానికి తాము సిద్ధంగా ఉన్నామని, సీఎం స్పందించి రాహుల్‌తో సమావేశం ఏర్పాటు చేయాలన్నారు.

## ఢిల్లీకి ముఖ్యమంత్రి

**కాంగ్రెస్ పెద్దలను కలువనున్న సిఎం**

**మూడు రోజులపాటు అక్కడే**



**న్యూఢిల్లీ, జూన్ 21 (వుదయం బ్యూరో) :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం సాయంత్రం ఢిల్లీకి వెళ్లారు. మూడు రోజులపాటు ఆయన ఢిల్లీలో పర్యటించనున్నారు. ఇందులో భాగంగా కాంగ్రెస్ పెద్దలను సీఎం రేవంత్ కలిసే అవకాశం ఉంది. పలువురు కేంద్రమంత్రులను కూడా కలువనున్నారని సమాచారం. ఇప్పటికే మెట్రో రెండో దశ ఫేజ్‌పై కిషన్‌రెడ్డికి సీఎం రేవంత్ లేఖ రాశారు. రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ అపాయింట్‌మెంట్ తీసుకోవాలని కిషన్‌రెడ్డిని సీఎం కోరారు.

## జీవితంలో యోగా

# భాగమవ్వాలి

**మన జీవన ప్రక్రియలో ఒక అంతర్భాగం**

**యోగాపై ప్రేరణ కలిగించాలి**

**ఆరోగ్య తెలంగాణకు యోగానే మార్గం**

**రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**



**సిద్దిపేట, జూన్ 21 (వుదయం ప్రతినిధి) :** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు వద్ద యోగా దినోత్సవంలో పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. మంత్రి పొన్నం, స్థానిక యువకులు, ఔత్సాహితులతో కలిసి యోగాసనాలు చేసి, కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం తరుపున 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. యోగా అనేది సంప్రదాయంగా ప్రాచీన భారత వ్యవస్థలో, మన జీవన ప్రక్రియలో ఒక అంతర్భాగమని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. ప్రజలందరికీ యోగాపై ప్రేరణ మిగతా 2లో

## తీరని విషాదం

**ఒకే కుటుంబంలో ముగ్గురిని బలి తీసుకున్న రోడ్డు ప్రమాదం**



**ములకలపల్లి, జూన్ 21 (వుదయం ప్రతినిధి) :** రోడ్డు ప్రమాదం ఒకే కుటుంబంలో ముగ్గురిని బలి తీసుకుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రోడ్డు ప్రమాదం జరిగింది. ములకలపల్లి మండలం మాదారం అటవీ ప్రాంతంలో ఓ కారు చెట్టును ఢీకొట్టింది. ఈ ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అక్కడికక్కడే మృతిచెందగా.. మరొకరికి తీవ్రగాయాలయ్యాయి. ములకలపల్లి వెళ్లి తిరిగి వస్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది. మృతులను భార్యాభర్తలు సాయికుమార్ (25), సంధ్య (23), వారి కుమారుడు మోక్షిత్ (4)గా గుర్తించారు. సాయికుమార్ తల్లి జ్యోతికి తీవ్రగాయాలు కావడంతో ఆమెను పాల్వంచ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ముసలిమడుగు గ్రామానికి చెందిన వీరు ఓ వేడుక కోసం ములకలపల్లిలోని బంధువుల ఇంటికి వెళ్లారు. అక్కడి నుంచి తిరిగి వస్తుండగా ప్రమాదం జరిగింది.

## చల్లారిన కాకా పంచాయతీ

**ముగిసిన కామారెడ్డి కాంగ్రెస్ పంచాయితీ**

**షబ్బీర్ అలీ, చంద్రశేఖర్‌రెడ్డి రాజీ.. ఇరువర్గాల నేతలతో సుదీర్ఘ చర్చ**

**విభేదాలను పక్కనపెట్టి, కాంగ్రెస్ బలోపేతం కోసం పనిచేయాలి**

**వివాదాల కోసం పోలీసుస్టేషన్ల చుట్టూ తిరగడం సరికాదు**

**కాంగ్రెస్ సీనియర్ నేత మల్లు రవి హెచ్చరికలు జారీ**



**హైదరాబాద్, జూన్ 21 (ఎఎంఎస్) :** గత కొన్ని రోజు లుగా తీవ్ర దుమారం రేపిన కామారెడ్డి కాంగ్రెస్ అంతర్గత వివాదానికి ముగింపు పలి కింది. గాంధీభవన్ లో ఆది వారం జరిగిన కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ సమక్షంలో ఈ వివాదం ముగిసింది. ఈ పంచాయితీలో కీలక నేతలు షబ్బీర్ అలీ, చంద్రశేఖర్‌రెడ్డి పరస్పరం చేతులు కలిపి, కలిసి పని చేసేందుకు అంగీకరించారు. కామారెడ్డి నియోజకవర్గంలో పార్టీ ప్రతిష్ఠకు భంగం కలగకుండా ఉండటానికి కాంగ్రెస్ క్రమశిక్షణ మిగతా 2లో

# ఖమేనీ అంత్యక్రియలకు పాక్ ప్రధాని

## షెహబాజ్ షరీఫ్‌కు ఇరాన్ ఆహ్వానం

## జులై 3,4 తేదీల్లో అంతిమ సంస్కారాలు



**టెహ్రాన్, జూన్ 21:** అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్త దాడిలో ఫిబ్రవరి 28న మరణించిన ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ అంత్యక్రియలకు దేశం తరపున ప్రతినిధులను పంపనున్నట్టు పాకిస్థాన్ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ శుక్రవారం ప్రకటించారు. ఆయన జాతీయ అసెంబ్లీలో ప్రసంగిస్తూ.. ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజిష్కియాన్‌తో గురువారం సాయంత్రం ఫోన్‌లో మాట్లాడినట్టు తెలిపారు. ఈ సందర్భంగా కష్టసమయంలో అండగా నిలిచినందుకు పాకిస్థాన్‌కు కృతజ్ఞతలు తెలిపారని, జులై 3, 4 తేదీల్లో జరగనున్న ఖమేనీ అంత్యక్రియలకు ఆహ్వానించారని చెప్పారు. ''పాకిస్థాన్ ప్రతినిధి బృందం అక్కడ ఉంటుంది.. కాబట్టి మా హృదయాల్లో ఆయన పట్ల ఎంత గౌరవం ఉందో ప్రపంచానికి చెప్పగలమని నేను చెప్పాను'' అని షరీఫ్ చట్టసభ సభ్యులతో అన్నారు. అమెరికా, ఇరాన్‌ల మధ్య శాంతి ఒప్పందాన్ని కుదర్చడంలో ఇస్లామాబాద్ పోషించిన పాత్రను కూడా పాక్ ప్రధాని ప్రముఖంగా ప్రస్తావించారు. అమెరికా, ఇజ్రాయెల్ భీకర దాడుల కారణంగా ఇప్పటి వరకూ ఖమేనీ అంత్యక్రియలను ఇరాన్ నిర్వహించని విషయం తెలిసిందే. రెండుసార్లు వాయిదా వేసింది. ''జపాన్ నుంచి సౌదీ అరేబియా వరకు, కౌలాలంపూర్ నుంచి కాసాబ్లాంకా వరకు, మెక్సికో నుంచి భారత దేశం వరకు గౌరవ మర్యాదలతో పాకిస్థాన్ పేరు మారుమోగుతుంది'' అని ఆయన అన్నారు. ఈ ఒప్పందాన్ని కుదర్చడంలో సైన్యాధిపతి అసిమ్ మునీర్ అత్యంత కీలక పాత్ర పోషించారని, అలాగే శాంతి ప్రక్రియకు ఉప ప్రధానమంత్రి ఇషాక్ దార్, అంతర్గత వ్యవహారాల మంత్రి మొహ్సిన్ నఖ్వీలు చేసిన సేవలను కూడా ఆయన కొనియాడారు. అలాగే, ఇంధన ధరలలో భారీ తగ్గింపును కూడా ఆయన ప్రకటించారు. ఇదిలా ఉండగా, అమెరికా, ఇరాన్ మధ్య శాంతి నెలకొల్పడంలో పాకిస్థాన్ చేస్తున్న ప్రయత్నాలను ప్రశంసిస్తూ జాతీయ అసెంబ్లీ ఒక తీర్మానాన్ని ఆమోదించింది. అమెరికా-ఇరాన్ శాంతి ఒప్పందం కోసం స్విట్జర్లాండ్ పర్యటనకు వెళ్లాల్సి ఉండగా.. షరీఫ్ గురువారం వాయిదా వేసుకున్నారు. ఇరుపక్షాలు డిజిటల్‌గా అవగాహన ఒప్పందంపై సంతకాలు చేసిన నేపథ్యంలో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన ప్రతినిధి తెలిపారు. ''అవగాహన ఒప్పందంపై ఇప్పటికే ఎలక్ట్రానిక్‌గా సంతకాలు జరిగి, అది అమల్లోకి వచ్చినందున ప్రధాని తన పర్యటన వాయిదా పడింది'' అని షెహబాజ్ ప్రతినిధి మొషర్రఫ్ జైదీ తెలిపారు. ఈ సంతకాల కార్యక్రమం శుక్రవారం స్విట్జర్లాండ్‌లోని బర్గెన్‌స్టాక్ రిసార్ట్‌లో జరగాల్సి ఉంది. ఈ ఒప్పందం తక్షణమే అమల్లోకి వస్తుందని ప్రధాని షరీఫ్ సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన కొన్ని గంటల్లోనే తన పర్యటనను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ''మొదటి అడుగుగా హర్మూజ్ జలసంధిని ఇరాన్ తక్షణమే తిరిగి తెరుస్తుంది.. అమెరికా వెంటనే దిగ్బంధనాన్ని ఎత్తివేస్తుంది''అని పాకిస్థాన్ ప్రధాని ఎక్స్ (ట్విట్టర్)లో వెల్లడించారు. పశ్చిమాసియాలో సంఘర్షణకు దారితీసిన ఫిబ్రవరి 28 నాటి అమెరికా-ఇజ్రాయెల్ దాడులకు ప్రతీకారంగా హర్మూజ్ జలసంధిని ఇరాన్ మూసివేసింది. దీనికి ప్రతిస్పందనగా వాషింగ్టన్ ఏప్రిల్‌లో ఇరాన్‌పై దిగ్బంధనాన్ని విధించింది.

# సర్ తో 15 లక్షల మంది గల్ఫ్ కార్మికుల ఆందోళన

### మంత్రి పొన్నం ప్రభాకర్ తో కాంగ్రెస్ గల్ఫ్ ప్రతినిధుల భేటీ

### గల్ఫ్ లో పర్యటించేందుకు మంత్రి నిర్ణయం



**హైదరాబాద్, జూన్ 21 (వుదయం ప్రతినిధి) :** గల్ఫ్ కార్మికులు, ఎన్నారైల ఓటు హక్కుల పరిరక్షణపై మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కాంగ్రెస్ పార్టీ గల్ఫ్ ప్రతినిధులు ఆదివారం చర్చించారు. సమగ్ర ఓటరు జాబితా సవరణ (సర్) కార్యక్రమం సందర్భంగా విదేశాల్లో నివసిస్తున్న గల్ఫ్ కార్మికులు, ఎన్నారైల పేర్లు ఓటర్ల జాబితాలో కొనసాగింపునకు తీసుకోవాల్సిన చర్యలపై రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో వారు చర్చించారు. తెలంగాణ రాష్ట్ర 'గల్ఫ్ కాంగ్రెస్' ప్రతినిధి సుతారి సత్యనారాయణ పటేల్, తెలంగాణ రాష్ట్ర ఎన్నారై అడ్వైజరీ కమిటీ వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి ఆదివారం హుస్నాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా విదేశాల్లో ఉన్న తెలంగాణకు చెందిన గల్ఫ్ కార్మికులు, ఎన్నారైలు తమ ఓటరు నమోదును కొనసాగించుకునేలా విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరాన్ని వారు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా ఆన్‌లైన్ జూమ్ సమావేశాలు, సోషల్ మీడియా వేదికల ద్వారా ఓటరు నమోదు, సవరణ ప్రక్రియలపై అవగాహన కల్పించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ ప్రతిపాదనలను మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్వీకరించినట్లు వారు తెలిపారు. అలాగే తెలంగాణకు చెందిన ప్రవాస భారతీయులు, గల్ఫ్ కార్మికులతో ప్రత్యక్షంగా మమేకమయ్యేందుకు గల్ఫ్ దేశాలను పర్యటించాల్సిందిగా మంత్రిని ఆహ్వానించారు. స్వయంగా గల్ఫ్ దేశాల్లో పర్యటించేందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ సుముఖత వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ప్రవాస తెలంగాణ వాసుల పాత్ర ఎంతో కీలకమని, వారి సమస్యల పరిష్కారం, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.

# మధుయాష్కీని కుట్రపూరితంగానే ఓడగొట్టారు

### అందుబాటులో లేడనడం సరికాదు

### తెలంగాణ ఉద్యమకారుడు నకిరే కంటి శ్రీనివాస్ గౌడ్



**ఎల్బీనగర్, జూన్ 21 (వుదయం ప్రతినిధి) :** తెలంగాణ ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జ్, మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కి గౌడ్ ఓటమికి కుట్ర జరిగిందని తెలంగాణ ఉద్యమకారుడు నకిరే కంటి శ్రీనివాస్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. మధుయాష్కీ అందుబాటులో ఉన్నా.. అందుబాటులో లేడనే ప్రచారం జరుగుతుందని, ఇది సరికాదని ఆయన అన్నారు. గత 12 సంవత్సరాలుగా నాగోల్ డివిజన్లో మమతా నగర్ జైపూర్ కాలనీ అలానే డీమార్ట్ కు దగ్గర్లో వర్షాలు పడ్డప్పుడు ఆ పరిస్థితి గోరంగా ఉండేదని.. కానీ మధుయాష్కీ క్షణాలో పరిష్కరించారని, వనస్థలిపురంలో పేద ప్రజలకు ఇబ్బంది కలిగించే ఏ సమస్యనైనా తొందరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారన్నారు. ఆదివారం విలేకరుల సమావేశంలో శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు. గతంలో 118 జీవో ఆధార భాదరగా ఎలక్షన్లలో లబ్ది కోసం ఇండోర్ స్టేడియంలో సమావేశాన్ని ఏర్పాటు చేసి పేద ప్రజలకు అన్యాయం చేసిన గత పాలకులు దానిపై కూడా రాద్ధాంతం చేశారని గుర్తు చేశారు. పేద ప్రజలకు సంబంధించిన ఏ విషయాల పైన కూడా నేను ఊరుకునే ప్రసక్తి లేదని అవసరమైతే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ఎంతటి పెద్ద సమస్యలను పరిష్కరిస్తానని చెప్పినారు. అలాంటి వ్యక్తిపై ఆరోపణలు చేయడం న్యాయమేనా అని ఆయన ప్రశ్నించారు. ప్రజల కోసం అన్ని పార్టీలను కలుపుకు పోయే వ్యక్తిని మన ఓడగొట్టడం మన అభివృద్ధిని మనం దూరం చేసుకోవడమే అవుతుందన్నారు.

# బొలీవియాలో రాజకీయ సంక్షోభం

### అధ్యక్షుడు రోడ్రిగో పాజ్

### రాజీనామాకు డిమాండ్

### అత్యవసర పరిస్థితిని విధింపు



**సుక్రే, జూన్ 21:** బలీవియాలో అత్యవసర పరిస్థితిని విధిస్తున్నట్లు దేశాధ్యక్షుడు రోడ్రిగో పాజ్ శనివారం ప్రకటించారు. పెరుగుతున్న జీవన వ్యయం, ఆర్థిక ఒత్తిడుల కారణంగా ఉధృతమవుతున్న ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలు రాజకీయ సంక్షోభాన్ని తీవ్రతరం చేయడంతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. పాజ్ తన పదవికి రాజీనామా చేయాలని కార్మిక సంఘాలు, రైతులు, మాజీ అధ్యక్షుడు ఎవో మోరల్స్ మద్దతుదారులు డిమాండ్ చేస్తున్నారు. ఆందోళనకారులు రోడ్లను దిగ్బంధించడంతో కొన్ని ప్రాంతాలలో ఆహారం, ఇంధనం, మందుల సరఫరాలకు అంతరాయం ఏర్పడింది. గత యాభై రోజులుగా దేశ ఆర్థిక వ్యవస్థ స్తంభించిపోయింది. 'రహదారుల దిగ్బంధనాన్ని తొలగించేందుకు నేను అత్యవసర పరిస్థితిని ప్రకటిస్తున్నాను' అని జాతినుద్దేశించి చేసిన ప్రసంగంలో పాజ్ చెప్పారు. ఈ చర్య శాంతి భద్రతల పునరుద్ధరణకు సైన్యానికి, పోలీసులకు అవకాశం ఇస్తుందని తెలిపారు. దేశంలో సాధారణ పరిస్థితులను నెలకొల్పేందుకే ఎమర్జెన్సీని విధించామని పాజ్ వివరించారు. దేశాన్ని స్తంభింపజేయడానికి కొన్ని వ్యవస్థీకృత గ్రూపులు హింసకు పాల్పడుతున్నాయని ఆయన ఆరోపించారు. అంతరంగిక ఘర్షణలలో సైనిక జోక్యాన్ని అనుమతిస్తూ పాజ్ గత నెలలోనే ఓ చట్టాన్ని ఆమోదించారు. చర్చలకు అన్ని దారులు మూసుకుపోయాయని, చట్టబద్ధమైన డిమాండ్లు లేవనెత్తిన వారితో ఒప్పందాలు కుదుర్చుకున్నామని అంటూ దేశాన్ని అస్థిరపరచేందుకు హింసకు పాల్పడుతున్న వారిని గుర్తించామని, ఈ నేపథ్యంలోనే అత్యవసర పరిస్థితిపై నిర్ణయం తీసుకున్నామని చెప్పారు.

పాజ్ ఏడు నెలల క్రితమే బలీవియా అధ్యక్ష బాధ్యతలు చేపట్టారు. అయితే ఆర్థిక లోటును పూడ్చడానికి ఇంధన సబ్సిడీలలో కోత విధించడంతో గత నెలలో ఆందోళనలు మొదలయ్యాయి. ఒకప్పుడు సహజవాయువు ఎగుమతులతో గణనీయంగా ఆదాయాన్ని పొందిన బలీవియా ఇప్పుడు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయింది. 40 సంవత్సరాల కాలంలో ఎన్నడూ లేనంగా ద్రవ్యోల్బణం పెరిగింది. ఇంధన కొరతతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. అధ్యక్షుడు రాజీనామా చేయడంతో పాటు తమ వేతనాలు పెంచాలని, ఇంధనం-డాలర్ కొరతను తీర్చాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# యోగాస్త్రం శరీరానికి దివ్య ఔషధం

### తెలంగాణ ఎకనామిక్ ఫోరం అధ్యక్షులు నేదునూరి కనకయ్య



**హైదరాబాద్, జూన్ 21 (వుదయం ప్రతినిధి) :** ప్రతి వ్యక్తి యోగను జీవన శైలి లో భాగం చేసుకోవాలని యోగాస్త్రం శరీరానికిదివ్య ఔషదం అనిఆత్మకు స్వచ్చత మనసుకు ప్రశాంతతను చేకూర్చే ఉత్తమ సాధనమని రచయిత కాలమిస్ట్ తెలంగాణ ఎకనామిక్ ఫోరం అధ్యక్షులు నేదునూరి కనకయ్య అన్నారు. రాజేంద్రనగర్ డివిజన్ అత్తాపూర్ జి'హెచ్'ఎం'సి లక్ష్మీ .నగర్ పార్కు లో అత్తాపూర్ యోగ సెంటర్అద్వెర్యంలో 12వ అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈకార్యక్రమానికి ప్రధాన వక్తగా హాజరైన నేదునూరి కనకయ్య ప్రసంగిస్తూ భారతదేశంప్రపంచానికి అందించిన గొప్పగిఫ్ట్ యోగ అని యోగ చేయడం వల్లశరీరం మనసు ఏకీకరణశారీరకపటుత్వం కలుగుతుందని యోగ మార్గం ఆరోగ్య భాగ్యమని అన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన లక్ష్మీ నగర్ పార్క్ అధ్యక్షులు అత్తాపూర్ యోగ సెంటర్ గురువు పి మహేందర్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ నిరంతర యోగ సాధన ద్వారా ఆరోగ్య సౌభాగ్యం మానసిక స్థిరత్వం కలుగుతుందని అన్నారు. యు నరసింహారావు అత్తాపూర్ వాకింగ్ అసోసియేషన్ అడ్వైసర్ ప్రసంగిస్తూ యోగాస్థం అత్యంత ప్రబావ వంతమైన వాక్సిన్ లాగా పనిచేస్తుందని అన్నారు. బీజేపీ నాయకులు కొమురయ్య మల్లారెడ్డి శ్రీధర్ మాట్లాడుతూ యోగ ప్రాణాయామం ఆరోగ్యానికి రక్షణ కవచాలన్నారు. ప్రముఖ సంఘ సేవకులు సీనియర్ పాత్రికేయులు మధు మాట్లాడుతూ యోగ సాధన ద్వారా భావోద్వేగాల నియంత్రణ ఆత్మ నిర్భరత ఏర్పడి వ్యక్తుల్లో ఉత్పాదక సామర్థ్యం ఇనుమడించి జీవన ప్రమాణాలు పెరుగుతాయి అన్నారు. యోగ శ్వాస క్రీయ మానవుని రోగ నిరోధక శక్తి పెంచుతుందని రాష్ట్ర వ్యవసాయవిశ్వవిద్యాలయంమాజీ వైస్ ఛాన్సలర్ ప్రోఫసర్ రాఘవ రెడ్డి అన్నారు. ఉచిత యోగ తరగతులను నిర్వహించిన యోగ సెంటర్ గురువు పి మహేందర్ ను అత్తాపూర్ యోగా సెంటర్ సభ్యులు మిత్రులు శ్రేయాభిలాషులు శాలువ గిఫ్ట్ పూల మాల తోసభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ యోగా సభ్యులను సన్మానించారు. యోగ దినోత్సవం సందర్బంగా సభ్యులు సామూహికంగా సూర్యనమస్కారాలు వృక్ష ఆసనం చక్రాసనం ప్రదర్శించారు. అత్తాపూర్ యోగ సెంటర్ సభ్యులు ఘనంగా యోగ దినోత్సవం నిర్వహించారు.

# బూత్ లెవల్ ఏజెంట్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

### సర్ పై బూత్ లెవెల్ ఏజెంట్లతో మంత్రి దామోదర్ రాజనర్సింహ అవగాహన సమావేశం



**సంగారెడ్డి, జూన్ 21 (వుదయం ప్రతినిధి) :** ఆందోల్ నియోజకవర్గంలో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంపై ఆందోల్, వట్పల్లి, పుల్కల్, చౌటకూరు మండలాలకు చెందిన బూత్ లెవెల్ ఏజెంట్స్ లతో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డిలోని తన నివాసంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్క పౌరుడు ఓటరుగా నమోదు అయ్యేలా బూత్ లెవెల్ ఏజెంట్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఓటర్ల జాబితాలో ఉన్న తప్పులను గుర్తించి సవరణలు చేపట్టేందుకు కృషి చేయాలని, అర్హులైన ఓటరు కూడా జాబితా నుండి తప్పిపోకుండా చూడాలని అన్నారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని పేర్కొన్న మంత్రి, ప్రతి ఓటరులో తమ ఓటు హక్కుపై అవగాహన పెంపొందించే దిశగా బూత్ లెవెల్ ఏజెంట్లు పనిచేయాలని కోరారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియపై ప్రతి ఏజెంట్ పూర్తి అవగాహన కలిగి ఉండాలని, దాని ముఖ్య ఉద్దేశాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ఓటర్ల జాబితా పారదర్శకంగా, ఖచ్చితంగా ఉండేందుకు ఎన్నికల సంఘం చేపడుతున్న సర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో బూత్ లెవెల్ ఏజెంట్ల పాత్ర ఎంతో కీలకమని మంత్రి దామోదర్ రాజనర్సింహ పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆందోల్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, బూత్ లెవెల్ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు విషమిచ్చి తల్లి ఆత్మహత్యాయత్నం

మొదటి పేజీ తరువాయి

పచ్చని సంసారంలో వచ్చిన కుటుంబ కలహాలు ఇద్దరు అమాయక చిన్నారుల ప్రాణాలను బలితీసుకున్నాయి. భార్యాభర్తల మధ్య జరిగిన వివాదం కారణంగా ఓ తల్లి, తన ఇద్దరు కన్నబిడ్డలకు ఎలుకల మందు తినిపించి, తాను కూడా తిని ఆత్మహత్యకు యత్నించింది. ఈ ఘటనలో ఇద్దరు పిల్లలు మృతిచెందగా, తల్లి ఆస్పత్రిలో ప్రాణాలతో కొట్టుమిట్టాడుతోంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# జీవితంలో యోగా భాగమవ్వాలి

మొదటి పేజీ తరువాయి

కలిగే విధంగా హుస్నాబాద్‌లో 12 సూర్య నమస్కారాలతో విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. అందరు కూడా జీవితంలో తప్పనిసరిగా యోగాను ఓ భాగంగా చేసుకొని ఆరోగ్య హుస్నాబాద్, ఆరోగ్య తెలంగాణ, ఆరోగ్య భారత్‌గా ఎదగాలని ఆకాంక్షించారు. యోగా చేయడానికి వయసుతో ఎలాంటి సంబంధం లేదని, ప్రతి ఒక్కరూ యోగాను తమ జీవితంలో భాగంగా చేసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# కరీంనగర్‌లో ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సు దగ్ధం

**కొత్తపల్లి, జూన్ 21 (వుదయం ప్రతినిధి) :** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అలుగునూరు సమీపంలో ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సు అగ్నికి దగ్ధమైంది. కరీంనగర్ నుంచి హైదరాబాద్‌కు వెళ్తోన్న ఆర్టీసీ బస్సులో అలుగునూరు సమీపంలోకి రాగానే పొగలు వచ్చాయి. దీంతో అప్రమత్తమైన డ్రైవర్.. బస్సులో ఉన్న 41 మంది ప్రయాణికులను కిందకు దించేశారు. ప్రయాణికులు బస్సులో నుంచి కిందకు దిగిన తర్వాత క్షణాల్లోనే బస్సు అంతా మంటలు వ్యాపించి పూర్తిగా దగ్ధమైంది. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని మంటలు ఆర్పివేశారు. పెను ప్రమాదం తప్పటంతో ప్రయాణికులు, ఆర్టీసీ సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు.

# గ్రామీణ పేదల పొట్ట కొడుతున్న కేంద్రం

### మహాత్మా గాంధీ పేరును తొలగించడం దేశ చరిత్రను అవమానించడమే

### ఎంజీఎన్ఆర్ఈజీఏను నిర్వీర్యం చేసే కుట్రను తెలంగాణ ప్రభుత్వం అడ్డుకుంటుంది

### వీబీ-జీ రామ్-జీ చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి

### నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి



**హైదరాబాద్, జూన్ 21 (ఎఎంఎస్) :** కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన వికసిత్ భారత్-గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ్) (వీబీ-జీ రామ్-జీ) చట్టం-2025 దేశంలోని కోట్లాది గ్రామీణ పేదల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదకరమైన చట్టమని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం మొదటి సమావేశం ఆదివారం రోజున డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉపసంఘం చైర్మన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన తొలి సమావేశం నిర్వహించారు. మంత్రివర్గ ఉపసంఘ సభ్యులు తుమ్మల నాగేశ్వరరావు, దనసారి అనసూయ(సితక్క)గడ్డం వినోద్ లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమావేశంలో పాల్గొన్నారు. పంచాయతీ రాజ్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దానకిశోర్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ, ఉపాధి హామీ చట్టం ద్వారా గ్రామీణ పేదలకు కల్పించిన హక్కులను క్రమంగా నిర్వీర్యం చేసి, రాష్ట్రాల అధికారాలను హరించేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా ఈ కొత్త చట్టాన్ని తీసుకువస్తోందని ఆయన ఆరోపించారు. "ఉపాధి హామీ చట్టం కేవలం ఒక పథకం కాదు... అది గ్రామీణ భారతదేశానికి ఆర్థిక భరోసా కల్పించిన సామాజిక విప్లవం. అలాంటి చట్టాన్ని బలహీనపరచడం అంటే రైతులు, కూలీలు, మహిళలు, స్వయం సహాయక సంఘాల సభ్యుల జీవితాలతో ఆటలాడటమే" అని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ ప్రతిపాదిత చట్టం ద్వారా రాష్ట్రాల పాత్రను తగ్గించి, అన్ని అధికారాలను ఢిల్లీ చేతుల్లో కేంద్రీకరించాలనే ప్రయత్నం జరుగుతోందని ఆయన విమర్శించారు. గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పన, అమలు, పర్యవేక్షణలో రాష్ట్రాలకు ఉన్న స్వేచ్ఛను హరించడం సహకార సమాఖ్య స్ఫూర్తికి పూర్తిగా విరుద్ధమన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరులో నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని మంత్రి తీవ్రంగా ఖండించారు."దేశ స్వాతంత్ర్య సమరానికి మార్గదర్శకుడైన మహాత్మా గాంధీ పేరును తొలగించడం కేవలం పేరు మార్పు కాదు... అది భారతదేశ చరిత్రను, జాతిపిత వారసత్వాన్ని అవమానించే చర్య. రాజకీయ కక్షసాధింపుతో చరిత్రను చెరిపివేయాలని ప్రయత్నించడం అత్యంత దురదృష్టకరం" అని ఆయన అన్నారు. యూపీఏ ప్రభుత్వ హయాంలో సోనియా గాంధీ నాయకత్వంలో, స్వర్గీయ రాజీవ్ గాంధీ కలల సాకారంగా రూపుదిద్దుకున్న ఉపాధి హామీ చట్టం గ్రామీణ భారతదేశంలో కోట్లాది కుటుంబాలకు రక్షణ కవచంగా నిలిచిందన్నారు. కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థను నిలబెట్టిన ప్రధాన కార్యక్రమం ఇదేనని గుర్తు చేశారు. వీబీ-జీ రామ్-జీ చట్టం అమల్లోకి వస్తే గ్రామీణ కార్మికులు, చిన్న సన్నకారు రైతులు, మహిళా సంఘాలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రాష్ట్రాలపై అదనపు ఆర్థిక భారం పడటంతో పాటు గ్రామీణ పేదలకు అందుతున్న ఉపాధి, జీవనోపాధి భద్రత దెబ్బతింటుందని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ పేదల ప్రయోజనాల విషయంలో ఎలాంటి రాజీ పడదని స్పష్టం చేసిన ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రస్తుత ఎంజీఎన్ఆర్ఈజీఏ చట్టాన్ని యథాతథంగా కొనసాగిస్తూ ప్రతిపాదిత వీబీ-జీ రామ్-జీ చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామీణ భారతదేశ ప్రయోజనాల పరిరక్షణ కోసం అవసరమైతే ఇతర రాష్ట్రాలతో కలిసి పోరాటం చేపట్టేందుకు కూడా తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన ప్రకటించారు.

# ఉస్మానియా విశ్వవిద్యాలయ ఈఎంఆర్సీలో డిజిటల్ స్టూడియో ప్రారంభం

**హైదరాబాద్, జూన్ 21 (వుదయం ప్రతినిధి) :** ఆధునిక సాంకేతికతతో ఉస్మానియా విశ్వవిద్యాలయ ఈఎంఆర్సీలో కొత్తగా అభివృద్ధి చేసిన డిజిటల్ స్టూడియోను ప్రొఫెసర్ ఆచార్య కుమార్ మొలుగరం ప్రారంభించారు. కన్సార్టియం ఫర్ ఎడ్యుకేషనల్ కమ్యూనికేషన్ డైరెక్టర్ ప్రొఫెసర్ పరిక్షత్ సింగ్ మన్హాస్, యూజీసీ జాయింట్ సెక్రటరీ డాక్టర్ జితెంద్ర కుమార్ త్రిపాఠి లతో కలిసి రిబ్బన్ కట్ చేశారు. ఓయూ ఈఎంఆర్సీ నిర్వహించిన జాతీయ సదస్సు ద్వారా ఎంపికైన పరిశోధనా పత్రాలతో కూడిన పుస్తకం... "రీ ఎన్విజనింగ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఇన్ డిజిటల్ ఎరా... టువర్డ్స్ వికసిత్ భారత్ 2047" పుస్తకాన్ని ఆవిష్కరించారు. పుస్తక ప్రతులను ఎంపికైన వ్యాస పరిశోధకులకు అందజేశారు. జూలై సెమిస్టర్ లో సీఈసీ – ఈఎంఆర్సీ ఓయూ అందిస్తున్న 11 స్వయం ఆన్లైన్ కోర్సుల వివరాలతో కూడిన పోస్టర్లను విడుదల చేశారు. పలు పాఠ్యాంశాలను వీక్షించారు. ప్రీ ప్రొడక్షన్, ప్రొడక్షన్, పోస్ట్ ప్రొడక్షన్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఈఎంఆర్సీలో అందుబాటులోకి వచ్చిన నూతన స్టూడియోలో మూక్స్ కో-ఆర్డినేటర్లు, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలోఓయూ ఉపకులపతి ప్రొఫెసర్ కుమార్ మొలుగరం మాట్లాడుతూ.... డిజిటల్ విద్యారంగంలో ఉన్న అపూర్వ అవకాశాలను అధ్యాపకులు అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. ఓయూ ఈఎంఆర్సీ అందబాటులోకి తెచ్చిన ఆధునిక సంకేతికతను వినియోగించుకుని విద్యార్థులకు అవసరమైన నాణ్యమైన పాఠాలను రూపొందించాలని సూచించారు. ఆన్లైన్ విద్య ప్రాధాన్యతను వివరిస్తూ... ప్రస్తుతం అందుబాటులోకి తెచ్చిన 11 ఆన్లైన్ కోర్సులు డిగ్రీ (యూజీ), పీజీ విద్యార్థులందరికీ ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ఈ కోర్సులపై విద్యార్థులలో, అధ్యాపకులలో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా, వివిధ సబ్జెక్టులలో నిపుణులైన అధ్యాపకులు సీఈసీ నుండి ప్రాజెక్టులను పొంది, మూక్స్ కోర్సుల రూపకల్పనలో చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. విద్యాసంస్థల్లో ఉన్న అధ్యాపకుల కొరతను అధిగమించడానికి మూక్స్ కోర్సులు ఎంతగానో దోహదపడతాయని, దేశవ్యాప్తంగా ఒకే రకమైన, అత్యున్నత ప్రమాణాలతో కూడిన స్థిరమైన విద్యను అందించడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని ఆయన స్పష్టం చేశారు. ఈఎంఆర్సీ డైరెక్టర్ రఘుపతి, డాక్టర్ కె. శ్రీరామ్ ఎడిటర్లుగా రూపొందించిన 45 పరిశోధనా పత్రాలతో కూడిన పుస్తకం అధ్యాపకులు, విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. ఇటీవలి కాలంలో ఓయూ ఈఎంఆర్సీ అత్యుత్తమ పనితీరు కనబరుస్తోందని అభినందించారు. యూజీసీ, సీఈసీ నుంచి మరింత సహకారం అందించాల్సిందిగా కోరారు. సీఈసీ, న్యూఢిల్లీ డైరెక్టర్ ప్రొఫెసర్ పరిక్షత్ సింగ్ మన్హాస్ మాట్లాడారు.

# నా కోసం ఎవరూ రాజీనామా చేయొద్దు

మొదటి పేజీ తరువాయి

సమయం ఇచ్చారని.. కానీ తనకు 2026 రూల్ బుక్ ప్రకారం నామినేషన్ కరెక్షన్‌కు అవకాశం ఇవ్వలేదని చెప్పారు. తనకు సంబంధం లేని కేసుతో నామినేషన్ తిరస్కరించారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రైవేట్ వ్యక్తి ఇచ్చిన కేసులో తనకు లీగల్ నోటీస్ వచ్చిందని అన్నారు. లీగల్ నోటీస్.. క్రిమినల్ కేసు ఎలా అవుతుందని ప్రశ్నించారు. నామినేషన్ పత్రంలో లీగల్ నోటీస్ అనే కాలమ్ లేదని గుర్తు చేశారు. మధ్యప్రదేశ్ కాంగ్రెస్ పార్టీలో 62 మంది ఎమ్మెల్యేలు ఉన్నారని వివరించారు. రాజ్యసభ ఎంపీగా గెలవాలంటే 58 మంది సభ్యుల అవసరం అవుతారన్నారు. ఖచ్చితంగా కాంగ్రెస్ పార్టీ గెలిచే సీటు ఇది అని స్పష్టం చేశారు. అయితే బీజేపీకి సంఖ్యాబలం లేకున్నా మూడో స్థానానికి నామినేషన్ వేశారని తెలిపారు. మూడో నామినేషన్ వేశారంటేనే బీజేపీ కుట్ర అర్థమవుతోందని చెప్పారు.

# చల్లారిన కాకా పంచాయతీ

మొదటి పేజీ తరువాయి

కమిటీ ఇరువర్గాల నేతలతో సుదీర్ఘంగా చర్చించింది. ఈ సందర్భంగా కమిటీ నేతలకు పలు కీలక సూచనలు చేసింది. వ్యక్తిగత విభేదాలను పక్కనపెట్టి, కాంగ్రెస్ బలోపేతం కోసం, పార్టీ ఉన్నతి కోసం ప్రతి ఒక్కరూ కట్టుబడి పనిచేయాలని స్పష్టం చేసింది. నియోజకవర్గంలో పార్టీలో ఎలాంటి సమస్యలు తలెత్తినా, వాటిని అంతర్గతంగా హైకమాండ్ దృష్టికి తీసుకురావాలే తప్ప, బహిరంగ విమర్శలు చేయకూడదని సూచించింది. పార్టీ నేతలు తమ పరిధిలోని వివాదాల కోసం పోలీసుస్టేషన్ల చుట్టూ తిరగడం సరికాదని, దీనివల్ల పార్టీకి చెడ్డపేరు వస్తుందని కాంగ్రెస్ సీనియర్ నేత మల్లు రవి హెచ్చరికలు జారీ చేశారు. షబ్బీర్ అలీ గతంలో చేసిన కొన్ని వివాదాస్పద వ్యాఖ్యలపై తదుపరి సమావేశాల్లో సమగ్రంగా చర్చిస్తామని మల్లు రవి పేర్కొన్నారు. ఈ వివాదంలో భాగంగా కాంగ్రెస్ సీనియర్ నేత షబ్బీర్ అలీ హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో క్రమశిక్షణ కమిటీ ఎదుట హాజరై తన వివరణ ఇచ్చారు. ఇటీవల సోషల్ మీడియాలో, రాజకీయ వర్గాల్లో తీవ్ర కలకలం రేపిన ఆడియో టేపుల వ్యవహారంపై ఆయన స్పందించారు. ప్రస్తుతం వైరల్ అవుతున్న వివాదాస్పద ఆడియో టేపులకు, తనకు ఎలాంటి సంబంధం లేదని షబ్బీర్ అలీ కమిటీకి స్పష్టం చేశారు. ఆ వాయిస్ తనది కాదని ఆయన ఖండించారు. తనను రాజకీయంగా ఇబ్బంది పెట్టడానికి, తన ప్రతిష్ఠను దిగజార్చడానికి కొందరు ప్రత్యర్థులు కావాలనే కుట్ర పూరితంగా ఈ ఆడియోను సృష్టించి వైరల్ చేశారని కమిటీ ఎదుట తెలిపారు. షబ్బీర్ అలీ, చంద్రశేఖర్‌రెడ్డి చేతులు కలపడంతో కామారెడ్డి కాంగ్రెస్ శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహం నెలకొంది.



# గ్రేటర్ హైదరాబాద్



## రానున్న ఎన్నికల్లో బీజేపీ విజయమే ఎజెండా – కష్టపడి పనిచేయాలి



**- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రవీందర్**

**అమీన్‌పూర్ (వుదయం):**

రానున్న ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రవీందర్ పిలుపునిచ్చారు.ఆదివారం అమీన్‌పూర్ పట్టణ బీజేపీ కన్వీనర్ ఆగరెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ శక్తి కేంద్రాల ఇన్‌చార్జీల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.
ఈ సందర్భంగా అదెల్లి రవీందర్ మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు దేశవ్యాప్తంగా ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రతి వర్గానికి చేరుతున్నాయని, ప్రజలు బీజేపీ పట్ల విశ్వాసం పెంచుకుంటున్నారని పేర్కొన్నారు.దేశ అభివృద్ధి, జాతీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రజలు బీజేపీకి మద్దతు ఇస్తున్నారని, రానున్న ఎన్నికల్లో కూడా పార్టీ విజయానికి కార్యకర్తలు క్షేత్రస్థాయిలో కృషి చేయాలని సూచించారు. ప్రతి బూత్‌లో పార్టీని బలోపేతం చేసి విజయానికి బలమైన పునాదులు వేయాలని పిలుపునిచ్చారు. అమీన్‌పూర్ పట్టణ కన్వీనర్ ఆగరెడ్డి మాట్లాడుతూ, బీఎల్ఏ2 కార్యకర్తలు ఎన్నికల సంఘం నిర్వహించే కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఓటరు జాబితాల పరిశీలనలో భాగస్వాములై అర్హులైన ఓటర్ల నమోదుకు సహకరించడంతో పాటు ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా కృషి చేయాలని కోరారు.
ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 12 సంవత్సరాల పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంస్కరణలను వివరించే "మోదీ 12 సంవత్సరాల విజయవంతమైన పరిపాలన" పుస్తకాన్ని ప్రముఖ విద్యావేత్త పాండురంగరావుకు అదెల్లి రవీందర్ అందజేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రవీందర్, పట్టణ కన్వినర్ ఆగరెడ్డి, ప్రధాన కార్యదర్శులు రమేష్ రెడ్డి, కొత్తపల్లి రమేష్, శ్రవణ్, లక్ష్మణ్ గుప్తా, గోపి, పాండురంగరావు, గోపాల్, కిరణ్ రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు స్వప్న, ప్రభాకర్, అనిల్, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అమీన్‌పూర్ గ్రీన్ మెడోస్ కాలనీ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

**- ఘనంగా సన్మానించిన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్**

**అమీన్‌పూర్, జూన్ 21 (వుదయం):**



సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని గ్రీన్ మెడోస్ కాలనీలో నూతనంగా ఎన్నికైన కాలనీ సంక్షేమ సంఘం కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించబడింది. కాలనీవాసులు, ప్రముఖులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమానికి అమీన్‌పూర్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కార్యక్రమంలో భాగంగా కాలనీవాసులు నందారం నరసింహ గౌడ్‌కు శాలువా కప్పి, పుష్పగుచ్చాలు అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేసి తమ బాధ్యతలను చేపట్టారు.గ్రీన్ మెడోస్ కాలనీ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడిగా పి. రఘుపతి రెడ్డి, ఉపాధ్యక్షుడిగా బలేరావు (సారా) శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా మన్నే మహేష్, కోశాధికారిగా నందూరి శ్రీనివాస రాజు, సంయుక్త కార్యదర్శిగా కొమ్మెర మహేందర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు కాలనీలో నెలకొన్న పలు సమస్యలను వివరిస్తూ నందారం నరసింహ గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రధానంగా రహదారుల అభివృద్ధి, పారిశుధ్య నిర్వహణ, వీధి దీపాలు, డ్రైనేజీ వ్యవస్థ, పార్కుల అభివృద్ధి, భద్రతా ఏర్పాట్లు వంటి అంశాలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు.వినతిపత్రాన్ని స్వీకరించిన నందారం నరసింహ గౌడ్ మాట్లాడుతూ, గ్రీన్ మెడోస్ కాలనీ అభివృద్ధికి తనవంతు సహకారాన్ని ఎల్లప్పుడూ అందిస్తానని హామీ ఇచ్చారు. కాలనీ సంక్షేమం కోసం కమిటీ సభ్యులు సమిష్టిగా పనిచేస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.
"ప్రజల సమస్యల పరిష్కారమే ప్రజాప్రతినిధులు, కమిటీ సభ్యుల ప్రధాన బాధ్యత. కాలనీలోని మౌలిక వసతుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం అయ్యేలా కృషి చేస్తాను. ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి కార్యక్రమాలకు తోడ్పాటును అందిస్తాను" అని ఆయన తెలిపారు.
ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు శ్రీనివాస్ రెడ్డి, కాలనీ కమిటీ సభ్యులు, మహిళలు, యువత, స్థానిక ప్రముఖులు మరియు పెద్ద సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు. నూతన కమిటీ ఎన్నికతో కాలనీ అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని కాలనీవాసులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## మిరియాల ప్రీతం ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ యోగా దినోత్సవం

**శేర్లింగంపల్లి: (వుదయం ప్రతినిధి)**



శేర్లింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని చందానగర్ పీజేఆర్ స్టేడియంలో ప్రపంచ యోగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు మిరియాల ప్రీతం ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో సంపూర్ణ ఆరోగ్యం కోసం యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ప్రస్తుత కాలమాన పరిస్థితుల్లో ప్రతి ఒక్కరికి ఉద్యోగ పరంగా వ్యాపార పరంగా ఎంతో ఒత్తిడి కిలోన్ అవుతున్నారని దాని నుంచి ఉపశమనం పొందాలంటే ప్రతి రోజు క్రమం తప్పకుండా యోగా సాధన ద్వారా ఆరోగ్యాన్ని రక్షించుకోవాలని ఆయన సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో కాలుష్యంతో నిండిన వాతావరణంలో మనుగడ సాధించాలంటే యోగా ఒక్కటే మంచి సాధనమని ఆయన తెలిపారు. పతంజలి యోగ కేంద్రం ఎందరికో సంవత్సరం మొత్తం ఉచితంగా యోగా శిక్షణ అందిస్తోందని దానిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులతోపాటు యువతి యువకులు అధిక సంఖ్యలో పాల్గొని యోగాభ్యాసాలు నిర్వహించారు.

## ఐసీఎఫ్ఏఐలో ఘనంగా యోగా దినోత్సవం

**- .'యోగ సంగమ్' కార్యక్రమానికి విద్యార్థులు, అధ్యాపకుల నుంచి విశేష స్పందన**

**- 14 రోజుల ప్రత్యేక యోగా సాధన శిబిరంతో ఆరోగ్య చైతన్యానికి కొత్త ఊపు**

**- ఒత్తిడి నియంత్రణ, ఏకాగ్రత పెంపుపై యోగా నిపుణుల ప్రత్యేక శిక్షణ**

**- యోగాను నిత్యజీవితంలో భాగం చేసుకుంటామని విద్యార్థుల ప్రతిజ్ఞ**

**శంకర్‌పల్లి, జూన్ 21 (వుదయం)**



అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఐసీఎఫ్ఏఐ బిజినెస్ స్కూల్ (ఐబీఎస్), హైదరాబాద్‌లో నిర్వహించిన 'యోగ సంగమ్' కార్యక్రమం ఘన విజయాన్ని సాధించింది. ఆరోగ్యకరమైన జీవనశైలి, మానసిక ప్రశాంతత, సమగ్ర శ్రేయస్సును ప్రోత్సహించాలనే లక్ష్యంతో విద్యార్థి కార్యకలాపాల విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి విద్యార్థులు, అధ్యాపకులు, ఆరోగ్యాభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.కళాశాల ప్రాంగణం యోగా సాధనతో సందడిగా మారగా, పాల్గొన్నవారు వివిధ యోగా ఆసనాలు, ప్రాణాయామం, ధ్యాన సాధనలను అభ్యసిస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు .ఈ కార్యక్రమాన్ని ఐబీఎస్ అధికారిక ఫిట్‌నెస్ అండ్ స్పోర్ట్స్ క్లబ్ 'టీమ్ వాప్స్' సమన్వయంతో నిర్వహించారు. క్లబ్ మెంటర్ ప్రొఫెసర్ శ్వేతా సింగ్, అంతర్గత యోగా నిపుణురాలు ప్రొఫెసర్ అనిత ఆచార్య, విద్యార్థి కార్యకలాపాల సమన్వయకర్త ప్రొఫెసర్ మాధవి గరికపర్తి మార్గనిర్దేశనంలో కార్యక్రమం విజయవంతంగా సాగింది. యోగా ద్వారా శారీరక ఆరోగ్యం మాత్రమే కాకుండా మానసిక దృఢత్వం, భావోద్వేగ సమతుల్యత కూడా సాధ్యమవుతుందని వారు విద్యార్థులకు వివరించారు.మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం ఎంబీఏ విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ముఖ్యంగా ఐబీఎస్‌లోని వివిధ విద్యార్థి క్లబ్‌ల సభ్యులు సమిష్టిగా పాల్గొనడం ద్వారా సంస్థలో నెలకొన్న ఐక్యత, సహకార భావన ప్రతిఫలించింది. విద్యా ఒత్తిళ్లు, పోటీ వాతావరణంలో మానసిక ప్రశాంతతను కాపాడుకోవడానికి యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని విద్యార్థులు అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో భాగంగా యోగాంత సంస్థకు చెందిన అనుభవజ్ఞులైన ధృవీకృత యోగా శిక్షకులు ప్రత్యేక శిక్షణ అందించారు. వారు వివిధ యోగా ఆసనాల ప్రాముఖ్యత, ప్రాణాయామ పద్ధతులు, ధ్యాన సాధనల ప్రయోజనాలను వివరించడంతో పాటు మేనేజ్‌మెంట్ విద్యార్థులు ఎదుర్కొనే ఒత్తిడిని అధిగమించడానికి యోగా ఎలా సహాయపడుతుందో ప్రాక్టికల్‌గా చూపించారు. ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం, నిర్ణయ సామర్థ్యాన్ని పెంపొందించడంలో యోగా పాత్ర కీలకమని వారు పేర్కొన్నారు.ఈ ఏడాది నిర్వహించిన యోగా దినోత్సవ వేడుకలకు భారత ప్రభుత్వ ఆయుష్ మంత్రిత్వ శాఖ చేపట్టిన ప్రతిష్ఠాత్మక 'యోగ సంగమ్' కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రధాన యోగా దినోత్సవానికి ముందు వరుసగా 14 రోజుల పాటు నిర్వహించిన ప్రత్యేక యోగా సాధన శిబిరంలో విద్యార్థులు, అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ శిబిరం ద్వారా యోగా యొక్క సమగ్ర ప్రయోజనాలను లోతుగా అర్థం చేసుకోవడంతో పాటు దానిని దైనందిన జీవితంలో భాగంగా చేసుకునే దిశగా ముందడుగు వేశారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా విద్యార్థి కార్యకలాపాల సమన్వయకర్త ప్రొఫెసర్ మాధవి గరికపర్తి మాట్లాడుతూ, కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన విశ్వవిద్యాలయ యాజమాన్యం, డైరెక్టర్, అధ్యాపకులు, మెంటర్లు, యోగా శిక్షకులు మరియు విద్యార్థులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పాల్గొన్న వారందరూ యోగాను తమ దైనందిన జీవితంలో విడదీయరాని భాగంగా చేసుకొని ఆరోగ్యవంతమైన, ఆనందకరమైన జీవనాన్ని కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించడంలో, యువతలో సానుకూల జీవనశైలిని ప్రోత్సహించడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని నిర్వాహకులు పేర్కొన్నారు.

## 15 ఏళ్ల తర్వాత కలయిక!

**శంకర్‌పల్లి జూన్ 21(వుదయం)**



శంకర్‌పల్లిలోని శ్రీ వివేకానంద హైస్కూల్ 2010-2012 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 15 సంవత్సరాల అనంతరం ఒకేచోట చేరిన పూర్వ విద్యార్థులు తమ చిన్ననాటి స్నేహాలను, పాఠశాల జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఆనందంగా గడిపారు.ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను కలిసి సత్కరించి వారి ఆశీస్సులు పొందారు. విద్యార్థి దశలో జరిగిన మధుర సంఘటనలను పరస్పరం పంచుకుంటూ పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ప్రస్తుతం వివిధ రంగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తమ అనుభవాలను ఒకరితో ఒకరు పంచుకున్నారు.
స్నేహబంధాలను మరింత బలోపేతం చేసిన ఈ ఆత్మీయ సమ్మేళనం ఉత్సాహభరిత వాతావరణంలో సాగగా, భవిష్యత్తులో కూడా ఇలాంటి సమావేశాలను నిర్వహించాలని పూర్వ విద్యార్థులు నిర్ణయించారు.

## అయ్యప్ప స్వామి నిర్మాణ పనులు పరిశీలన



**- శబరిమల అయ్యప్ప సేవా సమాజం జాతీయ ప్రధాన కార్యదర్శి నాయిని బుచ్చిరెడ్డి**

**జిన్నారం జూన్ 21 (వుదయం ప్రతినిధి)**

గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప ఆలయ నిర్మాణ పనులను ఆదివారం శబరిమల అయ్యప్ప సేవా సమాజం జాతీయ జనరల్ సెక్రెటరీ నాయిని బుచ్చిరెడ్డి సందర్శించి పరిశీలించారు. ఆలయ నిర్మాణ పనులు జరుగుతున్న తీరుపై సంతోషం వ్యక్తం చేశారు. సమాజ సేవా కార్యక్రమాలను సైతం చేపట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో శబరిమల అయ్యప్ప సేవా సమాజం సభ్యులు కాజుగురుస్వామి , చంద్రశేఖర్, దర్శన, బాల్వత్ రావు, శివ శంకర్, శ్రీనివాస్, మాధురిమని,పాల్గొన్నారు.

## శ్రీ సాయి నగర్ సమస్యలు పరిష్కరిస్తాం

**- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**హామీరామచంద్రాపురం, జూన్ 21(వుదయం)**



రామచంద్రపురం డివిజన్ పరిధిలోని శ్రీ సాయి నగర్ కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం కాలనీలో పర్యటించిన ఆయన స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అమ్మవారి ఆలయం, కమ్యూనిటీ హాల్ నిర్మాణాలకు కేటాయించిన స్థలాల విషయంలో వివాదాలు తలెత్తడంతో పనులు నిలిచిపోయినట్లు కాలనీవాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఆయన, సంబంధిత వ్యక్తులు, అధికారులతో త్వరలో సమావేశం నిర్వహించి సమస్యకు పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అంజయ్య యాదవ్, నాయకులు పరమేష్, ఐలేష్, ప్రమోద్ గౌడ్, కాలనీ అధ్యక్షుడు వీర్‌శెట్టి, మాజీ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో మానసిక ప్రశాంతత

**- జిన్నారం కోర్టు జడ్జి తేజశ్రీ**

**జిన్నారం జూన్ 21 (వుదయం ప్రతినిధి)**



యోగాతో మానసిక ప్రశాంతతతో పాటు సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని జిన్నారం జడ్జి తేజశ్రీ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిన్నారం కోర్టు ఆవరణలో నిర్వహించిన యోగా కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక యువకులు ఉద్యోగులు యోగ ప్రాముఖ్యతను చాటుతూ పలు ఆసనాలను వేశారు. అనంతరం జడ్జి మాట్లాడుతూ.. యోగా శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ యోగాను జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. సంపూర్ణ ఆరోగ్యానికి యోగ మెడిసిన్ లాంటిదని పిలుపునిచ్చారు. దైనందిన జీవితంలో యోగ ఒక భాగం కావాలన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ ప్రజలకు యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కోర్టు సిబ్బంది యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## చేవెళ్ల మండల ఉప సర్పంచుల ఫోరం ఏకగ్రీవ ఎన్నిక



**చేవెళ్ల, జూన్ 21 (వుదయం)**

తెలంగాణ రాష్ట్ర ఉప సర్పంచుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు అవిశిపేట ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో చేవెళ్ల మండల ఉప సర్పంచుల ఫోరం ఎన్నికలు నిర్వహించబడ్డాయి. ఈ ఎన్నికల్లో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల ఫోరం అధ్యక్షుడిగా శ్రీపతి, ఉపాధ్యక్షుడిగా గొల్లగూడ గ్రామానికి చెందిన ఇంజమూరి రాజేందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా మున్నూరు మహేందర్, కోశాధికారిగా తల్లారం దుద్దాగు ఎండి నవాస్, కార్యదర్శిగా న్యాలత గోవర్ధన్, మధుసూదన్ రెడ్డిలను ఎన్నుకున్నారు. అదేవిధంగా కార్యవర్గ సభ్యులుగా గుండ్ల శ్రీకాంత్, రావులపల్లి బూర్ల అనూష అంజనీకుమార్‌లను ఎంపిక చేయగా, సలహాదారులుగా ఆలూరు గ్రామానికి చెందిన మోకిల మనీషా, నవనీతం గౌడ్‌లను నియమించారు.ఈ సందర్భంగా ఫోరం సభ్యులు మాట్లాడుతూ...ఉప సర్పంచుల సమస్యల పరిష్కారం, గ్రామాల అభివృద్ధి, స్థానిక సంస్థల బలోపేతం కోసం సమిష్టిగా పనిచేస్తామని తెలిపారు.నూతన కమిటీ సభ్యులకు ఉప సర్పంచులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## యువత స్వయం ఉపాధితో అభివృద్ధి చెందాలి



**- కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి**

**కుత్బుల్లాపూర్, జూన్ 21, (వుదయం ప్రతినిధి )**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్‌లో భూపాల్ నూతనంగా ఏర్పాటు చేసుకున్న శివ డిజిటల్ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువత స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకుంటూ వ్యాపార రంగంలో ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. శివ డిజిటల్ స్థానిక ప్రజలకు నాణ్యమైన సేవలు అందిస్తూ విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ప్రజలకు అవసరమైన డిజిటల్ సేవలు అందుబాటులోకి రావడం ఈ ప్రాంత అభివృద్ధికి దోహద పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కొలన్ కృష్ణ రెడ్డి, నిజాంపేట్ మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, చిట్ల దివాకర్, సర్కిల్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి,
సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ జీవన్ రెడ్డి, తాతి రెడ్డి, మౌలేశ్వర్ రావు, ఏరోళ్ళ విష్ణు, మద్ది నారాయణ రెడ్డి, కొలన్ బాల్ రెడ్డి, ఆలేటి శ్రీనివాస్, మహేష్, సంజీవ రెడ్డి, కొలన్ ప్రశాంత్ రెడ్డి, ఆది రెడ్డి, జితేందర్, విష్ణు వర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలు



**బాచుపల్లి, జూన్ 21, (వుదయం ప్రతినిధి ),**

పునర్జన్ ఫౌండేషన్ అధినేత బొమ్ము వెంకటేశ్వర రెడ్డి (తాతిరెడ్డి) ఆధ్వర్యంలో ప్రగతినగర్ డివిజన్ (276) లోని బతుకమ్మ ఘాట్ వద్ద 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పునర్జన్ ఫౌండేషన్ మేనజింగ్ డైరెక్టర్ బొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ యోగా సాధన వల్ల అందరి జీవితాలను ఆరోగ్యంగా మలుచుకోవచ్చని, మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంతో తోడ్పాటు అందించిన ప్రజ్ఞ యోగ సెంటర్ నిర్వాహకురాలు కృష్ణవేణి, పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, ఎన్ఎంసి మాజీ కార్పొరేటర్లు చిట్ల దివాకర్, కొలన్ వీరేందర్ రెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి రావూరి మౌళిశ్వర రావు, సీనియర్ నాయకులు కొలన్ జీవన్ రెడ్డి, ఆలేటి శ్రీనివాస్ రావు, గూడూరు మురళి కృష్ణ, డాక్టర్ మద్ది నారాయణ రెడ్డి, భాస్కర్ రెడ్డి, దాసరి మహేష్ కుమార్, కుంచపు రమ, మేడ శ్రీనివాసరావు, ప్రశాంత్ రెడ్డి, అదిరెడ్డి, సురేంద్ర కుమార్ యాదవ్, చల్లా సందీప్ రెడ్డి, పర్వతనేని ఆంజనేయ వర్మ, బత్తుల చిరంజీవి, శ్రీకర్, ఎ వి రెడ్డి, మందలపు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అయ్యప్ప సేవా సమాజం: పెంటేష్

**జిన్నారం జూన్ 21(వుదయం ప్రతినిధి)**



శబరిమల అయ్యప్ప సేవా సమాజం SASS కార్యవర్గ సమావేశాన్ని ఆదివారం సదశివాపేట లో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి జాతీయ ప్రధాన కార్యదర్శి బుచ్చిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం శబరిమల అయ్యప్ప సేవా సమాజం జిల్లా ఉపాధ్యక్షుడిగ పంటేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమాజం తరపున విశేష సేవా కార్యక్రమాలలో పాలుపంచుకోవడం ముందుకు తీసుకెళ్లడం బాధ్యతగా నిర్వహిస్తున్న పెంటేష్ నియామకం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో సమాజం తరపున మరిన్ని కార్యక్రమాలను చురుకుగా నిర్వహించేందుకు కృషి చేస్తానని తనకు బాధ్యతలు అప్పగించిన జాతీయ రాష్ట్ర నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులను సమాజం సభ్యులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో శబరిమల అయ్యప్ప సేవా సమాజం సభ్యులు స్థానికులు అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

## జయశంకర్ సార్‌కు ఘన నివాళులు

**గండిపేట్ జూన్ 21 (వుదయం):**

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసి ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి సిద్ధాంతకర్తగా, తెలంగాణ స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా తెలంగాణ రక్షణ సేన పార్టీ కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ రక్షణ సేన పార్టీ నాయకుడు నిరుడు సర్వేష్ ముదిరాజ్ నాయకత్వం వహించగా, విష్ణుమూర్తి, రమేష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి ఆయన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా నిరుడు సర్వేశ్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన వెనుక జయశంకర్ సార్ చేసిన కృషి అపారమని కొనియాడారు.తెలంగాణ ప్రజల ఆకాంక్షలను దేశవ్యాప్తంగా వినిపిస్తూ ఉద్యమానికి సిద్ధాంతపరమైన బలాన్ని అందించిన మహనీయుడిగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు.తెలంగాణ ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన పోరాటం భావితరాలకు ఆదర్శమని అన్నారు.ప్రత్యేక తెలంగాణ ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో జయశంకర్ సార్ పాత్ర కీలకమని నాయకులు తెలిపారు. అనేక అవరోధాలు ఎదురైనా తెలంగాణ సాధనే లక్ష్యంగా ఆయన ముందుకు సాగారని, ఆయన ఆలోచనలు నేటికీ యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.తెలంగాణ ప్రజల హక్కులు, వనరుల పరిరక్షణ, సమాన అభివృద్ధి కోసం ఆయన నిరంతరం కృషి చేశారని గుర్తు చేశారు.జయశంకర్ సార్ ఆశయాలకు అనుగుణంగా బంగారు తెలంగాణ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కట్టుబడి పనిచేయాలని నీరుడు సర్వేశ్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, యువత సాధికారత, సామాజిక న్యాయం కోసం ఆయన చూపిన మార్గంలో నడవడమే నిజమైన నివాళి అవుతుందని అన్నారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు రెండు నిమిషాల మౌనం పాటించి జయశంకర్ సార్‌కు ఘన నివాళులు అర్పించారు.కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గడ్డపోతారం పారిశ్రామికవాడలో మైనర్ బాలికపై అత్యాచారం

**జిన్నారం జూన్ 21 (వుదయం ప్రతినిధి)**

ఇటీవల కాలంలో ఆడవారిపై అత్యాచారాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి చిన్న పెద్ద శిశువు వృద్ధులు అని తేడా లేకుండా ఆడవారు కనిపిస్తే చాలు కొన్ని మానవ మృగాలు వారిపై అత్యాచారానికి పాల్పడుతున్నారు. భారతదేశంలో ఫోక్సో చట్టం అందుబాటులో ఉన్నప్పటికీ కూడా ఆడవారిపై అఘాయిత్యాలు తగ్గడం లేదు. ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తీసుకువచ్చి కఠిన చర్యలు చేపట్టిన దారుణాలు జరుగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలోనే జిన్నారం మండలం గడ్డపోతారం పారిశ్రామికులు నివాసం ఉంటూ పరిశ్రమలో పని చేస్తున్నారు. ఈ క్రమంలోనే శనివారం సాయంత్రం కర్ణాటక రాష్ట్రం గర్ధన గ్రామంకు చెందిన ఖాసిం(45) అనే వ్యక్తి తల్లిదండ్రులు పనికి వెళ్లిన సమయం చూసి మైనర్ బాలిక పై అత్యాచారానికి పాల్పడ్డాడు. జరిగిన విషయాన్ని బాలిక తల్లిదండ్రులకు తెలపడంతో నిందితుడు పరారీ అయ్యాడు. వెంటనే తల్లిదండ్రులు బొల్లారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై బొల్లారం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



నిందితుడి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టగా 24 గంటల్లోనే నిందితుడి పోలీసులు అరెస్టు చేసి కేసు నమోదు చేశారు.


**IN THE COURT OF THE HON'BLE XIX JUNIOR CIVIL JUDGE,CITY CIVIL COURT AT: HYDERABAD**
**O.S. No. 1653 of 2026**
**Between:**
Lakkapragada Krishna Mohan And another.
**...Plaintiffs**
**AND**
Lakkapragada Sushma and another
**...Defendants**
To
All Concerned.
Take notice that above Plaintiffs filed the Declaration Suit to declare themselves and Defendant No.1 as legal heirs of Late **Neeraja Lakka Pragada** and the said case is posted on **20-07-2026** for objections if any from all concerned and for appearance at 10:30 am before the Hon'ble Court. On failure to appear on said date and time the case will be decided treating there are no objections for reliefs prayed.
***(BY ORDER OF THE COURT)***
Sd/-
**K. HARIHAR BABU**
**Advocate**
**Cell No.9849483227**

# కమ్యూనిస్టుల ఐక్యత ఎలా జరుగుతుంది!

కమ్యూనిస్టు శ్రేయోభిలాసులు, సానుభూతి పరులు, అభిమానులు, ప్రజాతంత్ర మేధావులు కమ్యూనిస్టు పార్టీలన్నీ ఐక్యం కావాలని కోరుకుంటున్నారు. కమ్యూనిస్టుల ఐక్యత వల్ల మోదీ ప్రభుత్వ మరియు ఆర్ ఎస్ ఎస్ ఫాసిస్ట్ విధాలను అడ్డుకోవడం సాధ్యం అవుతుందని చెబుతున్నారు. ఐక్యతను కోరుకుంటూ సదస్సులు జరుపుతున్నారు. ఆ విధంగా తమ ఆకాంక్షను వెలిబుచ్చుతున్నారు. భారత కమ్యూనిస్టులు అందరూ ఒకే పార్టీగా ఏర్పడితేనే బలీయమైన ఉద్యమాన్ని నిర్మించి నేటి దోపిడీ వ్యవస్థను మార్చడం సాధ్యం అవుతుంది. ఐక్యత అనేది మోదీ ప్రభుత్వ ఫాసిస్ట్ విధానాలను ఎదుర్కొనే ఒక్క అంశానికి పరిమితమైనదిగా ఉండకూడదు. నేటి వ్యవస్థను సమూలంగా మార్చేందుకు ఉమ్మడి అవగాహనతో పంథా, కార్యక్రమం ఉండాలి. దాన్ని అమలు జరపాలి.

**పార్లమెంటరీ విధానాన్ని అనుసరిస్తున్న పార్టీలు సోషలిజాన్ని కోరుకుంటున్నాయి. పార్లమెంటరీ విధానం ద్వారా సోషలిస్టు వ్యవస్థ సాధించవచ్చని చెప్పే ఈ పార్టీలు, పార్లమెంటరీ విధానంలో కూడా స్వతంత్ర విధానాన్ని అనుసరించడం లేదు. పార్లమెంటరీ విధానంలో కూడా బూర్జువా పార్టీలతో ఎన్నికల పొత్తులు చేసుకుంటున్నాయి. అందుకు అసంబంధమైన వివరణలు ఇస్తున్నాయి. ఎన్నికల ద్వారా ఏ దేశంలో కూడా వ్యవస్థ సమూలంగా మార్పు చెంద లేదు. రాజ్యాంగ యంత్రాంగాన్ని ధ్వంసం చేయకుండా వ్యవస్థ మార్పు సాధ్యం కాదు. మహనీయుడు లెనిన్ రాజ్యాంగ యంత్రం – విప్లవం అనే తన రచనలో ఈ విషయాన్ని స్పష్టం చేశారు.**

**మార్క్సిజం – లెనినిజం సిద్ధాంత వెలుగులో, ఎన్నికల్లో ఎందుకు పాల్గొనాలి, ఎన్నికల్లో పాల్గొనడం ద్వారా ఉద్యమం వైపు ప్రజలను ఎలా సమీకరించాలి అన్న ఎత్తుగడలను రూపొందించు కోవాలి. ఆ విధంగా ఎన్నికల్లో పాల్గొనాలి. అందుకు ఇప్పటి దాకా అనుసరించిన విధానాన్ని మార్క్సిజం– లెనినిజం మార్గదర్శిగా సమీక్ష చేసుకోవాలి. ఆ సమీక్ష గుణపాఠాలను విప్లవ శ్రేణుల కు , కమ్యూనిస్టు అభిమానులకు తెలియ చేయాలి.**



నేడు దేశంలో కమ్యూనిస్టు ఉద్యమం అనేక కమ్యూనిస్టు పార్టీలుగా విభజించబడి ఉంది. వీటిల్లో విప్లవ పార్టీలు, పార్లమెంటరీ పార్టీలు ఉన్నాయి. అవి పంథా,కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నాయి. అమలుకు పూనుకున్నాయి. విప్లవ కమ్యూనిస్టు పార్టీలు, పార్లమెంటరీ కమ్యూనిస్టు పార్టీలు నేటి వ్యవస్థ స్వభావం, వ్యవస్థను ఏవిధంగా మార్చాలి, పాలక వర్గాల స్వభావం ఏమిటి అన్న దాని గురించిన అవగాహనలో తీవ్రమైన విభేదాలు ఉన్నాయి. ఒక దానితో మరొకటి పొసగదు. ఇలా ఉన్న పార్టీలన్నీ భారత సామాజిక వ్యవస్థ గురించి, ఆ వ్యవస్థను మార్చడం గురించి ఒక అవగాహన లేకుండా ఐక్యత ఎలా సాధ్యం అవుతుంది. ఐక్యత కోరుకునే మిత్రులందరూ ఈ వాస్తవాన్ని గ్రహించాలి గదా! వ్యవస్థ గురించి, దాన్ని మార్చడం గురించి ఉమ్మడి అవగాహన లేకుండా ఏర్పడే ఐక్యత ఎలా నిలబడగలుగుతుంది.

విప్లవ కమ్యూనిస్టు పార్టీలకు వ్యవస్థ, దాని మార్పు వెడల ఒకే అవగాహన ఉంది. అనుసరించే ఎత్తుగడల్లో తేడా లు ఉన్నాయి. కొన్ని పార్టీలు అతివాద విధానాలు అనుసరించాయి. దాని నష్టాలు ఉన్నాయి. విప్లవ పార్టీలు ఆత్మ విమర్శనా పద్ధతిలో అనుసరించిన కార్యాచరణను, వచ్చిన ఫలితాల నుంచి గుర్తించి గుణపాఠాలు తీసుకుంటే విభేదాలు తొలగిపోతాయి. అందుకు ఎటువంటి బేషజాలకు పోకూడదు. స్వీయాత్మక ఆలోచనకు లోను కాగూడదు. అలా జరిగితే విప్లవ పార్టీల మధ్య ఐక్యత సాధ్యమే. వ్యవస్థ మార్పుకు అంకితమైన ఈ పార్టీలు విడివిడిగాను, ఉమ్మడిగా ఇలాంటి సమీక్షకు ముందుకు రావాలి. గుణపాఠాలను విప్లవ శ్రేణులకు అందించాలి.

పార్లమెంటరీ విధానాన్ని అనుసరిస్తున్న పార్టీలు సోషలిజాన్ని కోరుకుంటున్నాయి. పార్లమెంటరీ విధానం ద్వారా సోషలిస్టు వ్యవస్థ సాధించవచ్చని చెప్పే ఈ పార్టీలు, పార్లమెంటరీ విధానంలో కూడా స్వతంత్ర విధానాన్ని అనుసరించడం లేదు. పార్లమెంటరీ విధానంలో కూడా బూర్జువా పార్టీలతో ఎన్నికల పొత్తులు చేసుకుంటున్నాయి. అందుకు అసంబంధమైన వివరణలు ఇస్తున్నాయి. ఎన్నికల ద్వారా ఏ దేశంలో కూడా వ్యవస్థ సమూలంగా మార్పు చెంద లేదు. రాజ్యాంగ యంత్రాంగాన్ని ధ్వంసం చేయకుండా వ్యవస్థ మార్పు సాధ్యం కాదు. మహనీయుడు లెనిన్ రాజ్యాంగ యంత్రం – విప్లవం అనే తన రచనలో ఈ విషయాన్ని స్పష్టం చేశారు.
మార్క్సిజం – లెనినిజం సిద్ధాంత వెలుగులో, ఎన్నికల్లో ఎందుకు పాల్గొనాలి, ఎన్నికల్లో పాల్గొనడం ద్వారా ఉద్యమం వైపు ప్రజలను ఎలా సమీకరించాలి అన్న ఎత్తుగడలను రూపొందించు కోవాలి. ఆ విధంగా ఎన్నికల్లో పాల్గొనాలి. అందుకు ఇప్పటి దాకా అనుసరించిన విధానాన్ని మార్క్సిజం– లెనినిజం మార్గదర్శిగా సమీక్ష చేసుకోవాలి. ఆ సమీక్ష గుణపాఠాలను విప్లవ శ్రేణుల కు , కమ్యూనిస్టు అభిమానులకు తెలియ చేయాలి.

కమ్యూనిస్టు ఉద్యమంలో రెండు పరస్పర విరుద్ధమైన విభాగాలు పని చేస్తున్నాయి. ఈ రెండు విభాగాలు తమ సిద్ధాంత వైఖరులకు కట్టుబడి ఉన్నారు. అందువల్ల వీటి మధ్య వెంటనే ఐక్యత సాధ్యం కాదు. ఈ రెండు విభాగాల మధ్య ఒక ఉమ్మడి అవగాహన ఏర్పడితే ఐక్యతా అవకాశాలు ఏర్పడతాయి.

వివిధ కమ్యూనిస్టు సంస్థలు, తమ,తమ సిద్ధాంత అవగాహనను అట్టి పెట్టుకుంటూనే, ఉమ్మడి అవగాహన ఉన్న అంశాలపై ఐక్య కార్యాచరణ కొనసాగించాలి.ఇప్పటికే కొన్ని సమస్యల వెడల ఐక్య కార్యాచరణ కొనసాగుతున్నది. ప్రధానంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాల మీద ఐక్య కార్యాచరణ ఉంది. ఐక్య కార్యాచరణ ఇంకా విస్తరించాలి. గ్రామీణ ప్రాంతంలో పేదలకు భూ పంపిణీ కోసం, ఎరువుల, విత్తనాల సబ్సిడీ పెంచాలని, కార్పొరేట్ వ్యవసాయానికి వ్యతిరేకంగా, గ్రామీణ పేదలపై భూస్వాముల, పెత్తందార్ల దాడులకు వ్యతిరేకంగా మరియు దేశంలో సామ్రాజ్యవాద, బహుళజాతి సంస్థల దోపిడీకి వ్యతిరేకంగా , ప్రజా ఉద్యమాల ప్రభుత్వ నిర్బంధానికి వ్యతిరేంగా ప్రజా ఉద్యమాల నిర్మాణానికి నిరంతర ఐక్య కార్యాచరణ కొనసాగాలి. ఈ ఐక్య కార్యాచరణ అనుభవాల ఆధారంగా భారత విప్లవోద్యమ ఉమ్మడి కార్యక్రమం రూపొందాలి. ఆది కమ్యూనిస్టుల ఐక్యతకు దారి తీస్తుంది. ఇదే కమ్యూనిస్టుల ఐక్యతకు పునాది.



బొల్లిముంత సాంబశివరావు
9885983526

## భారతీయ కవిత

### అది నువ్వని నాకు తెలుసు

గర్భం దాల్చిన మేఘాలు
కొండల మీదుగా సమృద్ధిగా
వర్షిస్తున్నపుడు
నువ్వు అనంతం నుంచి దిగొచ్చావని
అనుకుంటాను

బీచ్ లో నురగ నా దరికి
ఈదుకొచ్చినపుడు
నువ్వు నా కోసం చేతులు చాస్తున్నట్లు
అనుభూతిస్తాను

మంద్రంగా చల్ల గాలి వీస్తున్నపుడు
నువ్వు నన్ను నిమురుతున్న అనుభవాన్ని
పొందుతాను

వానలో నేను తడిస్తున్నపుడు
నువ్వు నా మీదకు వాలుతున్నట్లు అనిపిస్తుంది

నా కలలు మరేవీ కావు అవి నీ మాంత్రికపు కుంచె
దిద్దిన చిత్రాలేనని నాకు తెలుసు

ఇన్నిటినీ అనుభూతిస్తూ కూడా
నువ్వు నన్ను వంచించావని నేనెందుకు విచారించడం ?
నువ్వు వానవైతే గాలివైతే సముద్రానివైతే
అట్లా అయినట్లు నేను కలగంటే
అపుడు నువ్వు ఎప్పుడూ నాతో
ఉన్నట్లే !



నువ్వు నాకు ఇంత చేరువగా
ఉన్నపుడు
నింగి కింద వున్నదేదీ
నన్ను ఒక్క బాధక్కూడా గురి
చేయలేదు

ఒడియా మూలం: ప్రసన్న కుమార్ మొహంతి
ఆంగ్లానువాదం: ప్రసన్న కుమార్ మొహంతి
తెలుగు సేత: దర్భశయనం శ్రీనివాసాచార్య

## ఐదు కవితలు

1.చంద్రనఖం
---------------
దేవకన్య ఒకతి
ప్రియుని వెతుకుతూ
ఆకాశంలో దారి తప్పి
విరహపు బాధ నోర్వలేక
మునిపంటితో మునివేళ్ళను
కొరుక్కుంటూ
అన్యమనస్కంగా
కొరికి విసిరేసిన
చిటికెన వేలి గోరులా
చంద్రుడు –

మల్లెమొగ్గలు
-------------------
నువ్వెళ్ళిపోయాక
నీ మాటల మల్లెమొగ్గల్ని ఏరుకొని
ఎదగదిలో పదిలం చేస్తాను.

నేను అదమరిచినా
ఎదలో విప్పారిన
నీ మాటల మల్లెమొగ్గలు
మళ్ళీ నిను గుర్తు జేస్తాయి.

3.ఇంటి చంద్రుడు
---------------------------
రోజూ రాత్రి
నాతోపాటే ఇంటిదాకా
నడిచొస్తాడు చంద్రుడు.

ఇంటికి పైకప్పు లేకపోతే
ఇంట్లోకీ వచ్చేవాడు కదా..!

4.మారాం
---------------
రాత్రంతా కలలో
సీతాకోక చిలుకల్లా యదేచ్ఛగా
తిరుగాడిన పద్యాలు
తెల్లారి
కాగితం మీద వాలడానికి
మారాం చేసాయి.

5.వేదాంతి
------------
ఈ పిల్లాడు
అన్నీ రుచి చూసి
వదిలేస్తున్నాడు.

వీడి కన్నా ఇంక
వేదాంతి ఎవడు ?



పి.శ్రీనివాస్ గౌడ్
99494 29449

# శారీరక, మానసిక ఆరోగ్యానికి దివ్య ఔషధం యోగ

హైటెక్ యుగంలో ఉరుకుల పరుగుల జీవితంలో నిరంతరం కాలంతో పోటీ పడుతున్న మానవుని జీవితంలో శరీరము మనసు తీవ్ర ఒత్తిడికి గురౌతుంది . ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగించే దివ్యౌషధం యోగ . యోగాను ప్రపంచ దేశాలకు భారతదేశం పరిచయం చేసింది .క్రీస్తు పూర్వం పతంజలి మహర్షి యోగ ను అభివృద్ధి చేసి ప్రపంచానికి అందించాడు. భారతదేశం నుంచి ఉద్భవించిన జైన' బౌద్ధ ' హిందూ మతంలో యోగాకు ఒక ప్రత్యేక స్థానం కల్పించారు.20వ శతాబ్దం అనంతరం ఆరోగ్యపరిరక్షణలో యోగ ప్రముఖ పాత్ర పోషిస్తుంది.యోగ అభ్యసించే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. ప్రపంచానికి భారత్ అందించిన అద్భుతాలలో యోగా ఒకటి. మనిషి శారీరక 'మానసిక ప్రశాంతతకు ఆరోగ్యానికి యోగ ఎంతగానో దోహదపడుతుంది.నేడు ప్రపంచ వ్యాప్తంగా అన్నిదేశాలు యోగాను పాటిస్తున్నాయి. ప్రపంచానికి యోగాను పరిచయం చేసిన ఘనత భారతదేశానికి ఉంది కావున భారతదేశం ప్రపంచానికి గురువుగా గుర్తింపు పొందడం గమనార్హం.
యోగ మన ప్రాచీన సంస్కృతి వారసత్వం యోగ అన్న పదం సంస్కృతంలోని యజ అనే పదము నుండి పుట్టింది. యజ అనగా దేనినైనా ఏకం చేయగలమని అర్థం. ఆసనం అంటే భంగిమ ఈరెంటిని యోగాసనాలు అంటారు. మనసు శరీరాన్ని ఏకం చేసి ఆధ్యాత్మిక తాదాత్మ్యం అందించేది.శరీరం మనసు ఆత్మలో చేయడం, జ్ఞానోదయమైన అవగాహన సాధించడం. యోగ చరిత్ర యోగ వేదకాలం నుండే యోగ వుందని పురాణాలు చెబుతున్నాయి.
యోగకు 2000యేళ్ల చరిత్ర వుంది. మన దేశ సాంస్కృతిక ప్రాచీన వారసత్వ సంపదగా గుర్తింపు పొందింది.కానీ ఆనాటి రోజుల్లో యోగ కొన్నివర్గాలకేపరిమితమైంది. రుషులు ఆశ్రమాలలో వున్న శిష్యులకు మాత్రమే యోగ అభ్యసన అధ్యయనప్రక్రియను పరిమితం చేశారు. నరేంద్ర మోడీ యోగ ప్రాధాన్యత నరేంద్రమోడి భారత ప్రధాన మంత్రి బాధ్యతలు చేపట్టిన తర్వాత యోగాకు పెద్దపీట వేశారు. ప్రపంచ మానవాళి "అనారోగ్యం నుండి ఆరోగ్యం వైపు వెళ్లేందుకు యోగాయే ఉత్తమ మార్గమని" పిలుపునిచ్చారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారు 2014 సెప్టెంబర్ 27 న ఐక్య రాజ్య సమితి సర్వసభ్య సమావేశంలో యోగ ప్రాధాన్యం గురించి ప్రసంగించి ప్రపంచ దేశాలను యోగ ప్రాధాన్యతను గుర్తించే విధంగా చేసిన ప్రతిపాదనను డిసెంబర్ 11 2014 న ఐక్య రాజ్యసమితిఆమోదించింది.ప్రధాన మంత్రి చొరవతో ప్రతి యేటా జూన్ 21 న అంతర్జాతీయయోగదినోత్సవం నిర్వహించాలని యు'ఎన్ 'ఓ(UNO) నిర్ణయించింది. అంతర్జాతీయ యోగా దినోత్సవ తీర్మానాన్ని 193 దేశాలు సమర్థించాయి .నాటి నుండి ప్రతి ఏటా జూన్ 21న అంతర్జాతీయయోగాదినోత్సవం జరుపుకుంటారు.

**2023 యోగ దినోత్సవం థీమ్**

వసుదైక కుటుంబం కోసం యోగ అనే ఇతివృత్తంతో " ఇది ఒకే భూమి ఒకే కుటుంబం మరియు ఒక భవిష్యత్తు కోసం యోగానికి మానవత్వాన్ని జోడించి యోగను మరింత మందికి చేరువ చేయాలన్న ప్రధాని నరేంద్ర మోడీ ఆకాంక్ష అభినందనీయం. యోగ తత్వం మానవత్వం అనే సద్భావన ప్రతి ఒక్కరిలో కలుగ చేయడం
జూన్ 21.న న్యూయార్క్ లోని ఐ'రా'స సమితి



ప్రధాన కార్యాలయం నుండి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారు అంతర్జాతీయ యోగ వేడుకలకు నాయకత్వం వహిస్తారు. మధ్య ప్రదేశ్ లోని జబల్ పూర్ నుండి మన దేశంలో అంతర్జాతీయ యోగ వేడుకలు భారత ఉప రాష్ట్రపతి జగదీష్ దన్కర్ అధ్యక్షత వహిస్తారు. కనీసం 25 కోట్ల మంది హాజరు అవుతారని అంచనా. ఈరోజు జరిగే వేడుకల ద్వారా ప్రపంచ వ్యాప్తంగా యోగ ప్రాచుర్యం పెరుగుతోంది. చాలా దేశాల్లో యోగ అభ్యసించే వారి సంఖ్య క్రమక్రమంగా పెరగడం గమనార్హం. వివిధ వ్యాయామాల ద్వారా శారీరక మానసిక ఆరోగ్యం పొందవచ్చు .యోగలో ఒక భాగమైన హఠయోగ నేర్చుకుంటే వందల యేళ్లు బతుకవచ్చును అని వైద్య 'ఆరోగ్య అధ్యయనాలు తెలుపుతున్నాయి. పహారిబాబా నుండి స్వామి వివేకానంద వరకు హఠయోగ నేర్చుకునేందుకు తీవ్రంగా కృషి చేశారు.

2026 వ సంవత్సరం థీమ్ ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగా అనే థీమ్ తో ఈసారి దేశంలో అంతర్జాతీయ యోగ దినోత్సవం నిర్వహిస్తున్నారు. వృద్ధాప్యంలో కీళ్లు నొప్పులు తగ్గించి శరీర సమతుల్యత, ఫ్లెక్సీ బిలిటీ మేరుగుపరచడం, వయసు తోపాటు వచ్చే ఒత్తిడి ఆందోళన దూరం చేసి మానసిక ఉల్లాసాన్ని పెంచడం. దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యల తీవ్రత తగ్గించి రోగనిరోధక శక్తిని పెంచడం .వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ హెల్త్ ఏజింగ్

**(2021_ 2030)**
**లక్ష్యాలకు మద్దతుగా నిలవడం**

ఈ ఏడాది యోగ జాతీయ వేడుకలు పశ్చిమబెంగాల్ లోని కలకత్తా రెడ్ రోడ్ లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో జరుగుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఐక్య రాజ్య సమితి ఆధ్వర్యంలో సుమారు 200 కంటే ఎక్కువ దేశాల్లో ఈ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. కరోనా నియంత్రణ యోగ కరోనా కాలంలో యోగ సాధన అవసరం ప్రాధాన్యతనత పెరిగింది శ్వాస కోశ ఇబ్బందులను అధిగమించడానికి యోగ ఉత్తమ సాధనం కరోనా వైరస్ బారిన పడిన వారిలో తలెత్తే ప్రధాన అనారోగ్య సమస్య శ్వాస కోశ ఇబ్బందులు యోగ ద్వారా అధిగమించవచ్చును.ఊపిరి తీసుకోవడంలో తలెత్తే ఇబ్బందులను యోగా చిట్కాలద్వారా అధిగమించ వచ్చు. ప్రాణాయామం మానసిక దృఢత్వం ప్రాణాయామం ద్వారా మానసిక దృఢత్వాన్ని సాధించ వచ్చును.భారతీయ మూలాల్లో ప్రాణాయామ వ్యవస్థ వుంది దశాబ్దాల కిందటే ప్రాణాయామాన్ని ఆచరించిన చారిత్రిక ఆధారాలు ఉన్నాయి. మనో బలానికి యోగ మానవునికి అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో సడలని మానసిక దృఢత్వాన్నియోగ అందిస్తుంది .స్వామి వివేకానంద సైతంఈవిషయాన్ని వెల్లడించారు. కరోనా వైరస్ వల్ల ఏర్పడిన సంక్షోభ సంక్లిష్ట పరిస్థితుల్లో కూడా భారత్ ధైర్యంగ నిలబడటం గమనార్హం.

* నరేంద్ర మోడీ యోగ ప్రాధాన్యత నరేంద్రమోడి భారత ప్రధాన మంత్రి బాధ్యతలు చేపట్టిన తర్వాత యోగాకు పెద్దపీట వేశారు. ప్రపంచ మానవాళి "అనారోగ్యం నుండి ఆరోగ్యం వైపు వెళ్లేందుకు యోగాయే. ఉత్తమ మార్గమని" పిలుపు నిచ్చారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారు 2014 సెప్టెంబర్ 27 న ఐక్య రాజ్య సమితి సర్వసభ్య సమావేశంలో యోగ ప్రాధాన్యం గురించి ప్రసంగించి ప్రపంచ దేశాలను యోగ ప్రాధాన్యతను గుర్తించే విధంగా చేసిన ప్రతిపాదనను డిసెంబర్ 11 2014 న ఐక్య రాజ్యసమితిఆమోదించింది. ప్రధాన మంత్రి చొరవతో ప్రతి యేటా జూన్ 21 న అంతర్జాతీయ యోగదినోత్సవం నిర్వహించాలని యు'ఎన్ 'ఓ(UNO) నిర్ణయించింది. అంతర్జాతీయ యోగా దినోత్సవ తీర్మానాన్ని 193 దేశాలు సమర్థించాయి .నాటి నుండి ప్రతి ఏటా జూన్ 21న అంతర్జాతీయయోగాదినోత్సవం జరుపుకుంటారు.

యోగ ను పాఠ్యాంశంగా ప్రవేశ పెట్టాలి ప్రభుత్వం నూతన విద్య విధానంలో కేంద్ర 'రాష్ట్ర ప్రభుత్వాలు పాఠశాల' కళాశాల స్థాయిలో యోగ ప్రాణాయామం పాఠ్యాంశంగా ప్రవేశపెట్టాలి .యోగ పోటీలను నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి అవార్డులు రివార్డులు ఇచ్చి సత్కరించాలి.
స్వీయ పరిశీలన సరళ జీవనం వనరుల పరిమితమైవినియోగం ప్రకృతితో మమేకమై జీవించడం ఇవే యోగ మూల స్తంభాల అన్న ఆలోచనలు సమాజంలో కలిగించాలి

**యోగ సమగ్రవ్యక్తిత్వ వికాసం**

యోగా కేవలం శారీరక వ్యాయామం కాదని అది సమగ్ర వ్యక్తిత్వ పరివర్తనకు మార్గం అనే ప్రచారం జరగాలి. ఆటపాటలు సృజనాత్మకత అలవాట్లు పిల్లలు యోగలో పాల్గొనే అవకాశం కల్పించాలి . బాల్యంలో యోగాను ప్రోత్సహించడం అంటే తదుపరి జీవితంలో జ్ఞానానికి కావలసిన పునాదులు వేయడమే అన్న అవగాహన పెరగాలి . ప్రస్తుత వినిమయప్రపంచంలో అనవసర వస్తువు వినియోగం పెద్ద సమస్యగా మారింది .యోగ సూత్రాలను పాఠ్యాంశంలో చేర్చి పిల్లలకు వివరించాలి ఎలా ఆచరించాలో ఉదాహరణలతో చర్చించాలి. పర్యావరణ హితంగా వ్యవహరించడం ప్రజాజీవనంలో ఆడంబరాలు తగ్గించడం ఉత్తమమనే అభిప్రాయం కలగాలి
మానవీయ విలువలను పెంపొందించడంలో యువత ముందుకు రావాలి.రేపుటి పౌరుల ఆనందమయ జీవితానికి యోగను ఒక ఆచరణ మార్గంగా చూపించాల్సిన బాధ్యత అందరిది.
**యోగ యువత**.. యోగ సాధన లో యువత సంపూర్ణ భాగస్వాములైతె ఆత్మహత్యలు డ్రగ్స్ మాదక ద్రవ్యాల బారిన పడకుండా మనోనిబ్బర వైఖరి పెరుగుతుంది.యోగలో ప్రజలు భాగస్వాములు అవుతే రాజ్యాంగంలో పేరుకొన్న అందరికీ ఆరోగ్యం అన్న లక్ష్యం నెరవేరుతుంది. కార్పొరేట్ వైద్య దోపిడి అడ్డుకోవచ్చు వైద్య' ఆరోగ్య రంగములో రాజ్యమేలుతున్న కార్పోరేట్ వైద్య ఆరోగ్య ఆర్థిక దోపిడీని అడ్డుకోవచ్చు. పిల్లలు పెద్దలు యువకులు మహిళలు అన్ని వయసుల వారు యోగాసనాలు నిత్య జీవితములో ఒక భాగం చేసుకోవాలి.పౌర సమాజం యోగ వల్ల కలిగే విస్తృత ఆరోగ్య మానసిక ఆరోగ్యం ప్రయోజనాల పట్ల అవగాహన చైతన్య సదస్సులు సమావేశాలు నిర్వహించాలి . రోగరహిత సమాజ స్థాపనలోయోగ క్రియాశీల పాత్ర పోషించాలి . యోగ ప్రతి వ్యక్తి జీవన శైలి కావాలి. యోగ చేద్దాం ఆరోగ్య భారత్ నిర్మాణానికి పాటుపడుదాం అని ప్రతి పౌరుడు ప్రతిజ్ఞ చెయ్యాలి.



నేదునూరి కనకయ్య
అధ్యక్షులు
తెలంగాణ ఎకనామిక్ ఫోరం
9440245771

## ఓ నా ప్రేయసీ

వీచే చల్లని గాలి, అర్ధ రాత్రి అలా!
పచ్చని పైరు పంటల నడుమ,

పొలం గట్ల వెంబడి సాగుతున్న
ఆ వాగు ఒడ్డున నిప్పు రాచేసుకొని...

వెన్నెల ఆకాశాన్ని చూస్తూ,



ఆ నక్షత్రాలు మనమని సంబరపడుతూ...

నీ అందానికి బానిసయినా నేను,
నీ తియ్యని పలుకులకు మంత్రముగ్ధుడిని అవుతూ!...
చెక్కిలింతల నడుమ సేద తీరుతూ !...
నా కంటి పాపలో నిన్ను బందీగా చేసుకొని
నీ పాద పద్మం లాంటి అరచేతులను తాకుతూ
ఆ అందమైన ప్రపంచ కాగిట్లో
వాలి పోవాలనీ ఉంది.

చాపల అనిల్ కుమార్
9542415080

వుదయం

వుదయం సాహిత్య పేజీ 'ఉష' కు సాహిత్య వ్యాసాలు, కవితలు, విమర్శలు పంపించాలని రచయితలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. వాటిని ఈ కింది ఈమెయిల్ కు పంపించాలని మనవి.
voodayam2007@gmail.com
website : www.voodayam.com
Editor : 9247698676
1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020

## మళ్లీ చిగురిస్తా

ఆకాశం అంచుల్లో చీకట్లు ముసిరినా!
ఆశల రెక్కలను విరిచేసి విసిరినా...!!



కుంగిపోకు ఓ మనసా!
నువ్వు ఒరిగిపోతే ఆగిపోతుంది
బతుకు!!
కన్నీటి జడివాన నిలువెల్లా
ముంచినా!
కనుపాపలో నిండిన స్వప్నాలు

కాలినా!!
వేళ్లను ఇంకొంచెం లోతుగా నాటుకో!
గాయాలనే నీ గెలుపుకు పునాదిగా మార్చుకో!!
"రాలిన ఆకులను చూసి వృక్షం ఏడవదు!రాబోయే
వసంతం కోసం మౌనంగా తపస్సు చేస్తుంది!!

నిన్నటి అపజయం నీ ముగింపు కాదు!
నేటి నీ ఒంటరితనం శాశ్వతం కాదు!!
నమ్మకాల కొమ్మలు విరిగిపడినా!
నీ ఆత్మవిశ్వాసం అనే వేరు బ్రతికే ఉందిగా!!
కాలం కఠినంగా మారితే మారనీ!
కష్టాల సుడిగాలి నిన్ను చుట్టేయనీ!!



మళ్లీ నువ్వు చిగురిస్తావు!
సరికొత్త చరిత్రగా వెలుగులు
విరజిమ్ముతావు!!

డా. పూసపాటి వేదాద్రి
9912197694



# జాతీయం-అంతర్జాతీయం





## మళయాళ కవి నారాయణ కురుప్ కన్నుమూత

**దిగ్భ్రాంతిలో సాహితీలోకం**

**తిరువునంతపురం, జూన్ 21 (ఎ.ఎం.ఎస్)**

ప్రముఖ మలయాళ కవి, సాహితీ విమర్శకులు, పద్మశ్రీ పురస్కార గ్రహీత పి. నారాయణ కురుప్ (92) కన్నుమూశారు. తిరువనంతపురంలోని పెరూర్కడలోని తన నివాసంలో ఆయన నిన్న అనారోగ్యంతో తుదిశ్వాస విడిచారు. ఆయన మృతి పట్ల మలయాళ సాహితీ లోకం తీవ్ర దిగ్భ్రాంతిని, విషాదాన్ని వ్యక్తం చేస్తోంది. 1934 సెప్టెంబర్ 5న అప్పటి ట్రావెన్‌కోర్ సంస్థానంలోని హరిపాడులో జన్మించిన నారాయణ కురుప్, కవిగా, విమర్శకుడిగా మలయాళ సాహిత్యంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సుస్థిరం చేసుకున్నారు. నాలుగు దశాబ్దాలకు పైగా సాహితీ సేవ చేసిన ఆయన, సంప్రదాయ మరియు ఆధునిక సాహిత్య ప్రక్రియలపై చెరగని ముద్ర వేశారు.

కేవలం రచయితగానే కాకుండా కథాకళి, కూడియాట్టం వంటి శాస్త్రీయ కళల విమర్శకుడిగా, ప్రోత్సాహకుడిగా ఆయన విశేష ఖ్యాతి గడించారు. తపస్య, మార్గి వంటి పలు ప్రతిష్టాత్మక కళా, సాహిత్య సంస్థలకు అధ్యక్షుడిగా కూడా ఆయన సేవలందించారు.

### ప్రశాంతంగా నీట్ రీఎగ్జామ్

## 23 లక్షల మంది హాజరు

**న్యూఢిల్లీ, జూన్ 21 (ఎ.ఎం.ఎస్)**

వైద్యవిద్య ప్రవేశాల కోసం ఆదివారం నీట్‌యూజీ 2026 రీఎగ్జామ్ జరగనుంది. గతంలో పేపర్ లీక్ ఆరోపణలతో రద్దు అయిన పరీక్ష నేపథ్యంలో దాదాపు 23 లక్షల మంది విద్యార్థులు మరోసారి పరీక్ష రాయనున్నారు. తెలంగాణలో 73 వేల మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5.15 గంటల వరకు పెన్‌పేపర్ విధానంలో పరీక్ష జరగనుంది. దేశవ్యాప్తంగా 551 నగరాల్లో, విదేశాల్లోని 14 నగరాల్లో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు.

## 16 రకాల మందులపై కేంద్రం నిషేధం

**శాస్త్రీయ ధృవీకరణ లేని ఈ మందుల తయారీ, విక్రయం, పంపిణీని నిలిపివేస్తూ కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టం 1940లోని సెక్షన్ 26ఎ కింద ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది**




- **తక్షణమే అమల్లోకి అంటూ ఆదేశాలు**
- **వాటిని వినియోగిస్తే ఆరోగ్యానికి హానికరమని హెచ్చరిక**

**న్యూఢిల్లీ, జూన్ 21 (ఎ.ఎం.ఎస్)**

దేశవ్యాప్తంగా ప్రజారోగ్యానికి ముప్పు వాటిల్లే అవకాశం ఉన్న 16 రకాల ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషన్ (ఎఫ్‌డిసి) మందులపై కేంద్ర ప్రభుత్వం తక్షణమే నిషేధం విధించింది. శాస్త్రీయ ధృవీకరణ లేని ఈ మందుల తయారీ, విక్రయం, పంపిణీని నిలిపివేస్తూ కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టం 1940లోని సెక్షన్ 26ఎ కింద ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు డ్రగ్స్ టెక్నికల్ అడ్వైజరీ బోర్డ్ (డిటిఎబి) ఒక నిపుణుల కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ దేశంలోని మందుల ఫార్ములాలపై లోతైన శాస్త్రీయ సమీక్ష నిర్వహించింది. ఈ నేపథ్యంలోనే సదరు 16 రకాల కాంబినేషన్లు రోగులకు ఎటువంటి చికిత్సా ప్రయోజనాన్ని అందించడం లేదని తేలింది. వీటి వినియోగం రోగుల ఆరోగ్యానికి హానికరమని నిపుణుల కమిటీ తేల్చి చెప్పింది. దీంతో ప్రభుత్వం వీటిపై నిషేధం విధించింది. ఎక్కువగా వాడేవి ఇవే..జాబితాలో నొప్పి నివారణా మాత్రలు...చర్మవ్యాధుల మందులు, నొప్పి నివారణా మాత్రలు, యాంటీ బయోటిక్స్, యాంటీ డయాబెటిక్ మందులతో సహా మొత్తం 16 కాంబినేషన్లను ప్రభుత్వం నిషేధిత జాబితాలో చేర్చింది. వీటిలో ప్రజలు సాధారణంగా ఎక్కువగా వాడే, సుపరిచితమైన కొన్ని కాంబినేషన్లు ఉన్నాయి. అమోక్సిసిలిన్ + సెరాటియోపెప్టిడేస్ చాలా సాధారణంగా వాడే యాంటీబయోటిక్ కాంబినేషన్. అమోక్సిసిలిన్ అనేది ఇన్ఫెక్షన్లను తగ్గించడానికి, సెరాటియోపెప్టిడేస్ అనేది వాపును తగ్గించడానికి వాడతారు. పంటి నొప్పి, గొంతు ఇన్ఫెక్షన్లు లేదా శస్త్రచికిత్స తర్వాత వాపు తగ్గడానికి వైద్యులు వీటిని సూచిస్తుంటారు.

డైసైక్లోమైన్

పారాసెటమాల్ + క్లిడినియం బ్రోమైడ్‌ను కడుపునొప్పి, కడుపులో తిమ్మిర్లు, ప్రేగు సంబంధిత సమస్యలకు ఉపయోగిస్తారు.

పారాసెటమాల్ + లిగ్నోకైన్ పారాసెటమాల్‌ను నొప్పి, జ్వరం తగ్గించడానికి, లిగ్నోకైన్‌ను నొప్పి ఉన్న చోట మొద్దుబారేలా చేయడానికి ఉపయోగిస్తారు. ఇది కొన్ని రకాల నొప్పి నివారణ మందులలో ఉంటుంది. అలోవెరా బేస్డ్ కాంబినేషన్లు ఇవి చర్మ సంరక్షణ కోసం వాడే క్రీములు, లోషన్లలో ఎక్కువగా కనిపిస్తాయి. వీటిని చర్మం మృదువుగా ఉండటానికి లేదా మంట తగ్గించడానికి ఉపయోగిస్తారు. శాస్త్రీయంగా ధృవీకరించబడిన, రోగులకు సురక్షితమైన మందుల వాడకాన్ని ప్రోత్సహించడంలో భాగంగానే ప్రభుత్వం ఈ కఠిన నిర్ణయం తీసుకుందని అధికారులు తెలిపారు. గతంలో కూడా హేతుబద్ధత లేని ఇటువంటి అనేక మందుల కాంబినేషన్లపై ప్రభుత్వం ఇదే తరహాలో నిషేధం విధించిన సంఘటనలు ఉన్నాయి.

## బంగ్లాదేశ్‌లో హై అలర్ట్

- **అవామీ లీగ్ వ్యవస్థాపక దినోత్సవ నేపథ్యం**
- **అల్లర్లకు అవకాశమంటూ నిఘా సంస్థల హెచ్చరిక**

**ఢాకా ,జూన్ 21**



బంగ్లాదేశ్‌లో మళ్లీ అలజడులు మొదలయ్యే అవకాశం ఉన్నట్లు ఆ దేశ నిఘా సంస్థ హెచ్చరికలు జారీ చేసింది. మాజీ ప్రధాని షేక్ హసీనా నేతృత్వంలోని అవామీ లీగ్ పార్టీ వ్యవస్థాపక దినోత్సవం నేపథ్యంలో బంగ్లాదేశ్ ప్రభుత్వం హై అలర్ట్ జారీ చేసింది. పార్టీ మద్దతుదారులు నిరసనలు, ర్యాలీలు నిర్వహించి దేశంలో అల్లర్లు సృష్టించే అవకాశం ఉందని నిఘా సంస్థల హెచ్చరికల నేపథ్యంలో.. ప్రభుత్వం భద్రతను కట్టుదిట్టం చేసింది. అవామీ లీగ్ పార్టీ వ్యవస్థాపక దినోత్సవం జూన్ 23న జరగనుంది. 2024 ఆగస్టు 5న విద్యార్థుల ఆధ్వర్యంలో జరిగిన జూలై అప్‌రైజింగ్ ఉద్యమం తర్వాత షేక్ హసీనా ప్రభుత్వం కూలిపోయింది. ఆ వెంటనే తాత్కాలిక ప్రభుత్వ అధినేత మొహమ్మద్ యూనస్ నేతృత్వంలోని ప్రభుత్వం అవామీ లీగ్‌ను రద్దు చేసింది.

ఆ తర్వాత మళ్లీ అవామీ లీగ్ బంగ్లాదేశ్‌లో తన ఉనికిని చాటేందుకు పార్టీ వ్యవస్థాపక దినోత్సవాన్ని వాడుకునే అవకాశం ఉందని నిఘా సంస్థలు హెచ్చరించాయి. ఇదే విషయాన్ని బంగ్లాదేశ్ హోం మంత్రి సలావుద్దీన్ అహ్మద్ మీడియా సమావేశంలో వెల్లడించారు. జూన్ 23న అవామీ లీగ్ అశాంతి, అస్థిరత సృష్టించే ప్రయత్నాలు చేయవచ్చని నిఘా సంస్థలు హెచ్చరించాయని తెలిపారు. అవామీ లీగ్‌ను రాజకీయ పార్టీగా కాకుండా మాఫియా సంస్థగా పరిగణిస్తున్నట్లు బంగ్లాదేశ్ హోం మంత్రి కామెంట్స్ చేశారు. అవామీ పార్టీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా పోలీసులు, ఇతర భద్రతా సంస్థలు అప్రమత్తతో ఉండాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే ప్రయత్నాలను అడ్డుకుంటామని చెప్పారు.

అయితే, ఇప్పటివరకు అవామీ లీగ్ తన వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమాలపై ఎలాంటి అధికారిక ప్రకటన విడుదల చేయలేదు. పోలీసులు కూడా ఈ వ్యవస్థాపక దినోత్సవంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పార్టీ జెండాలు ఎగరవేయడం, బ్యానర్లతో ర్యాలీలు నిర్వహించే అవకాశం ఉందని చెబుతున్నారు. ముఖ్యంగా విద్యార్థుల ఆధ్వర్యంలోని నేషనల్ సిటిజన్ పార్టీ కార్యకర్తలతో ఘర్షణలకు దారి తీయొచ్చు అంటూ హెచ్చరికలు జారీ చేశారు.

### శాశ్వత ఒప్పందం జరగాలి..

## అణు చర్చలు సఫలమవ్వాలి...

- **అమెరికా-ఇరాన్ యుద్ధంపై ట్రంప్ కీలక వ్యాఖ్యలు**

**న్యూయార్క్, జూన్ 21:**



అమెరికా ఇరాన్ మధ్య శాంతి ఒప్పంద చర్చలు మొదలవుతున్న సమయంలో ట్రంప్ ఓ అల్టిమేటం జారీ చేశారు. వంద రోజులకు పైగా సాగిన యుద్ధంలో ఇరు దేశాలు నష్టపోయాయి. మొత్తానికి ఎట్టకేలకు శాంతి ఒప్పందం కుదరడంతో ప్రపంచ దేశాలు ఊపిరి పీల్చుకున్నాయి. ఆదివారం నుంచి స్విట్జర్లాండ్ వేదికగా అమెరికా ఇరాన్ మధ్య శాంతి ఒప్పంద చర్చలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

అమెరికా ఇరాన్ మధ్య 60 రోజుల తాత్కాలిక కాల్పుల ఒప్పందం జరిగింది.

ఈ గడువులోపు ఇరు దేశాల మధ్య శాశ్వత ఒప్పందం కుదరాలి. ముఖ్యంగా అణు చర్చలు సఫలమవ్వాలి. ఈ చర్చలు విఫలమైతే మళ్లీ కథ మొదటకే వస్తుంది. ఈ నేపథ్యంలో తాత్కాలిక కాల్పుల విరమణ సమయంలోనూ, ఆ గడువు ముగిసిన తర్వాత కూడా హార్మూజ్ జలసంధి నుంచి ప్రయాణించే నౌకలపై ఎలాంటి టోల్ వసూలు చేయబోమని డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. అయితే, ఇరాన్‌తో జరిగే అణు చర్చలు విఫలమైతే అమెరికానే స్వయంగా టోల్ విధిస్తుంది అంటూ హెచ్చరించారు.

"కాల్పుల విరమణ అమలులో ఉన్న 60 రోజుల పాటు హార్మూజ్ జలసంధిలో ఎలాంటి టోల్ ఉండదు. ఆ తర్వాత కూడా ఉండదు. అయితే చర్చలు విఫలమైతే అమెరికా టోల్ విధించొచ్చు" అని ట్రంప్ తన సోషల్‌మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో పోస్ట్ చేశారు. స్విట్జర్లాండ్ వేదికగా పాకిస్తాన్ మీడియేటింగ్‌లో అమెరికా ఇరాన్ మధ్య సాంకేతిక స్థాయి చర్చలు ఆదివారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ చర్చల్లో ఖతార్ ప్రతినిధులు కూడా పాల్గొననున్నారు. తాత్కాలిక ఒప్పందం 60 రోజుల్లో అణు ఒప్పందం కుదరాలి. అవసరమైతే ఈ గడువును పొడిగించే అవకాశం కూడా ఉంది.

అయితే ఇరాన్ మాత్రం హార్మూజ్ జలసంధిని పూర్తిగా మూసేసినట్లు ప్రకటించింది. అమెరికా తన హామీలను ఉల్లంఘించిందని దాంతో హార్మూజ్‌ను మూసివేసినట్లు ఇరాన్ సంయుక్త కమాండ్ ప్రకటించింది. యుద్ధాన్ని పూర్తిగా నిలిపివేయడంలో అమెరికా విఫలమైందని ఇరాన్ ఆరోపిస్తుండగా.. ఇరాన్ వ్యాఖ్యలను అమెరికా సెంట్రల్ కమాండ్ ఖండిస్తోంది.

**అమెరికా - ఇరాన్ మధ్య 60 రోజుల తాత్కాలిక కాల్పుల ఒప్పందం జరిగింది. ఈ గడువులోపు ఇరు దేశాల మధ్య శాశ్వత ఒప్పందం కుదరాలి. ముఖ్యంగా అణు చర్చలు సఫలమవ్వాలి. ఈ చర్చలు విఫలమైతే మళ్లీ కథ మొదటకే వస్తుంది. ఈ నేపథ్యంలో తాత్కాలిక కాల్పుల విరమణ సమయంలోనూ, ఆ గడువు ముగిసిన తర్వాత కూడా హార్మూజ్ జలసంధి నుంచి ప్రయాణించే నౌకలపై ఎలాంటి టోల్ వసూలు చేయబోమని డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. అయితే, ఇరాన్‌తో జరిగే అణు చర్చలు విఫలమైతే అమెరికానే స్వయంగా టోల్ విధిస్తుంది అంటూ హెచ్చరించారు.**

## టిక్కెట్ లేని ప్రయాణానికి రూ.500 జరిమానా

- **జులై ఒకటి నుంచి అమల్లోకి రైల్వేశాఖ నిర్ణయం**

**న్యూఢిల్లీ, జూన్ 21 (ఎ.ఎం.ఎస్)**

భారతీయ రైల్వే ప్రయాణాలకు సంబంధించిన కీలక నిర్ణయం తీసుకుంది. టిక్కెట్ లేకుండా రైలు ఎక్కితే విధించే జరిమానాను రూ.500కు పెంచింది. ప్రస్తుతం ఇది రూ.250గా ఉన్న విషయం తెలిసిందే. ఈ కొత్త నిబంధన జులై 1 నుంచి అమల్లోకి వస్తుందని తెలిపింది. అనధికారిక, టిక్కెట్ లేని ప్రయాణాలను నిరోధించడం, రైల్వే కార్యకలాపాలు సజావుగా సాగేలా చూడటమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. జన్ విశ్వాస్ చట్టం కింద ఈ నిర్ణయం అమల్లోకి రానున్నట్లు స్పష్టం చేసింది. ఈ మేరకు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా రైల్వే శాఖ వెల్లడించింది. జన్ విశ్వాస్, రైల్వే చట్టం 1989 సెక్షన్లు 137, 138 కింద టిక్కెట్ లేని ప్రయాణికులకు జరిమానాను రూ. 500కి పెంచినట్లు ప్రకటించింది. జరిమానాకు గురికాకుండా చెల్లుబాటు అయ్యే టిక్కెట్టుతో ప్రయాణించాలని సూచించింది. అలాకాకుంటే టికెట్ ధరతో పాటు అదనంగా రూ.500 జరిమానాగా చెల్లించాల్సి ఉంటుంది. అలాగే, వేరొకరి పేరుతో ఉన్న టిక్కెట్‌తో ప్రయాణానికి అనుమతి ఉండదని, అలా అయితే రూ.500 చెల్లించాల్సి ఉంటుందని తెలిపింది. ఒకవేళ జరిమానా చెల్లించకుంటే చట్టపరమైన చర్యలు ఎదుర్కొవాల్సి వస్తుందని హెచ్చరించింది. రైళ్లు, రైల్వే స్టేషన్లలో అనుమతి లేకుండా ప్రయాణికులు లేదా విక్రేతలు ఆహార పదార్థాలు, ఇతర వస్తువులు విక్రయించరాదు. దీనిని ఉల్లంఘిస్తే రూ.2 వేల జరిమానా చెల్లించాలి. రైలు బోగీలు, స్టేషన్‌లో భిక్షాటన కూడా నిషేధం. దీనిని ఉల్లంఘిస్తే రూ.2,000 జరిమానా. ఏడాదిలో నిబంధనలు పదేపదే ఉల్లంఘిస్తే ఏడాది వరకు జైలు శిక్ష ఎదుర్కొవాల్సి ఉంటుంది. రైల్వే స్టేషన్ లేదా రైల్లో తోటి ప్రయాణికులతో అసభ్యంగా ప్రవర్తించినా, దూషించినా రూ.1,000 వరకు జరిమానా విధిస్తారు. మద్యం సేవించి, గొడవ సృష్టిస్తున్న ప్రయాణికులను రైళ్లు లేదా స్టేషన్ల నుంచి బయటకు గెంటేస్తారు. అంతేకాదు చట్ట ప్రకారం వారు అదనపు శిక్షలను కూడా ఎదుర్కోవలసి రావచ్చు. అలాగే, మహిళలకు కేటాయించిన సీట్లు, బోగీల్లో పురుషులు ప్రవేశిస్తే రూ.2500 వరకు జరిమానా కట్టాల్సిందే. ఈ నియమాలను తప్పనిసరిగా పాటించాలని ప్రయాణికులకు రైల్వే శాఖ విజ్ఞప్తి చేసింది. కాగా, గత నెలలో సెంట్రల్ రైల్వే పరిధిలో 4.96 లక్షల టిక్కెట్టు లేని ప్రయాణికుల నుంచి రూ.40.85 కోట్లను జరిమానా కింద వసూలు చేశారు. టికెట్ లేకుండా ప్రయాణించే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతుండటంతో ఆదాయానికి భారీగా గండి పడుతోంది. ఈ నేపథ్యంలో టిక్కెట్ లేకుండా ప్రయాణించేవారికి విధించే జరిమానాను రైల్వే శాఖ భారీగా పెంచింది. నిషేధిత లేదా ప్రమాదకరమైన వస్తువులను తీసుకువెళ్తే కనీసం రూ. 10,000 జరిమానా విధించే అవకాశం ఉంది.



## కూలిన ఆలయ మండపం

- **ఏడుగురు మృతి- 25 మందికి గాయాలు**
- **మహారాష్ట్రలో దుర్ఘటన**

**ముంబయి, జూన్ 21 (ఎ.ఎం.ఎస్)**

మహారాష్ట్రలో శనివారం ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. పర్భని జిల్లాలోని మనవత్ తాలుకాలో యశ్వాడి గ్రామంలో హనుమాన్ ఆలయ మండపం పై కప్పు కూలిపోయిన ఘటనలో ఏడుగురు మరణించగా, మరో 25మంది గాయపడ్డారు. ప్రధాన ఆలయానికి ఎదురుగా గల ఈ మండపంలో కార్యక్రమాలు జరుగుతుండగా ఒక్కసారిగా పై కప్పు కొంత భాగం విరిగిపడడంతో ఏం జరుగుతోందో తెలియక భక్తులు భయంతో పరుగులు పెట్టారు.

పై కప్పు కూలిపోయిన ఘటనలో ఏడుగురు మరణించగా, మరో 25మంది గాయపడ్డారు. ప్రధాన ఆలయానికి ఎదురుగా గల ఈ మండపంలో కార్యక్రమాలు జరుగుతుండగా ఒక్కసారిగా పై కప్పు కొంత భాగం విరిగిపడడంతో ఏం జరుగుతోందో తెలియక భక్తులు భయంతో పరుగులు పెట్టారు. ఈ మండపం నిర్మాణంలో ఉందని, దాని పై కప్పు మధ్యాహ్న సమయంలో విరిగిపడిందని పోలీసులు తెలిపారు.మరణించగా, మరో 25మంది గాయపడ్డారు. ప్రధాన ఆలయానికి ఎదురుగా గల ఈ మండపంలో కార్యక్రమాలు జరుగుతుండగా ఒక్కసారిగా పై కప్పు కొంత భాగం విరిగిపడడంతో ఏం జరుగుతోందో తెలియక భక్తులు భయంతో పరుగులు పెట్టారు. కావడంతో ప్రార్ధనలు, సామూహిక భోజనాల కోసం ఆ సమయంలో పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయంలో వున్నారని చెప్పారు. ఇప్పటివరకు శిధిలాల కింద నుండి 32మందిని తొలగించారు. వారిలో ఏడుగురు చనిపోయారని జిల్లా కలెక్టర్ సంజయ్ చవాన్ తెలిపారు. పోలీసులు, విపత్తు నిర్వహణా బృందం సభ్యులు, పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది, స్థానికులు ఇలా అందరూ సహాయక చర్యల్లో పాల్గొన్నారని తెలిపారు. పైకప్పు కూలిపోవడానికి గల కారణాలపై దర్యాప్తు జరుగుతుందని చెప్పారు. పర్బనీ ఎంపి, ఎంఎల్‌ఎలు బాధిత కుటుంబాలకు సంతాపం తెలిపారు.

# అసలు విజేత చైనాయే

- **మధ్యప్రాచ్యంలో దౌత్య యత్నాలకు సహకారం**
- **బాధ్యతాయుతంగా వ్యవహరించిన డ్రాగన్ దేశం**

**బీజింగ్, జూన్ 21:**



ఇరాన్‌అమెరికా యుద్ధంలో విజేత ఎవరైనప్పటికీ అంతర్జాతీయంగా చైనా మాత్రం తన పలుకుబడిని పెంచుకుంది. ఫిబ్రవరి 28న ఇరాన్‌పై అమెరికాఇజ్రాయిల్ సేనలు దాడులు ప్రారంభించిన తర్వాత పలువురు విదేశీ నేతలకు చైనా ఆతిథ్యం ఇచ్చింది. అంతేకాక తనను తాను శాంతి ప్రతిపాదకురాలిగా ప్రకటించుకుంది. ఇరాన్ యుద్ధంపై చైనా స్పందించిన తీరుకు ఫిదా అయిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బీజింగ్‌పై పదే పదే ప్రశంసలు కురిపించారు. ప్రపంచంలో రెండో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన చైనా యుద్ధ కాలంలో తలెత్తిన చారిత్రక ఇంధన సంక్షోభాన్ని పొరుగు దేశాల కంటేసమర్ధవంతంగానే తట్టుకోగలిగింది. చైనా వద్ద ఉన్న అపారమైన వ్యూహాత్మక చమురు నిల్వలు, పర్యావరణ అనుకూల సాంకేతిక పరిజ్ఞానం, ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం వంటి అంశాలే దీనికి కారణం.

అమెరికాఇరాన్ మధ్య కుదిరిన ఒప్పందాన్ని చైనా విదేశాంగ శాఖ స్వాగతించింది. మధ్యప్రాచ్యంలో శాంతిని, ప్రశాంతతను పునరుద్ధరించడంలో క్రియాశీలక పాత్ర పోషించేందుకు సంసిద్ధంగా ఉన్నామని తెలిపింది. ఒప్పందంలో చైనా ప్రమేయం ఉన్నదా అని అడిగిన ప్రశ్నకు విదేశాంగ ప్రతినిధి లిన్ జియాన్ నిర్దిష్టమైన సమాధానం ఇవ్వలేదు. అయితే ఏప్రిల్‌లో దేశాధ్యక్షుడు జిన్‌పింగ్ నాలుగు సూత్రాల శాంతి ప్రతిపాదనను విడుదల చేశారని గుర్తు చేయడంతో పాటు యుద్ధాన్ని ముగించడానికి బీజింగ్ చేసిన నిరంతర ప్రయత్నాలను వివరించడానికి వెనుకాడలేదు. ఫ్రాన్స్‌లో ఇటీవల జరిగిన జీ7 సదస్సు సందర్భంగా జరిగిన పత్రికా సమావేశంలో ట్రంప్ మాట్లాడుతూ 'నేను చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌కు ధన్యవాదాలు చెప్పాలని అనుకుంటున్నాను. ఆయన తటస్థంగా...పూర్తి తటస్థంగా ఉన్నారు. నేను దీనిని అభినందిస్తున్నాను' అని చెప్పారు. ఇరాన్ ఓడరేవులపై అమెరికా విధించిన దిగ్బంధనాన్ని ఎదుర్కొనేందుకు చైనా తన నౌకాదళాన్ని ఉపయోగించలేదన్న విషయాన్ని ప్రస్తావించారు. 'వారు అలా చేయలేదు. అధ్యక్షుడు జిన్‌పింగ్ నాకు సాయపడ్డారు. సహాయ పడడానికి ప్రయత్నించారు. సమస్య పరిష్కారానికి ఆయన కూడా తోడ్పడ్డారని నేను భావిస్తున్నాను' అని తెలిపారు.

ఇరాన్‌అమెరికా మధ్య తలెత్తిన వివాద సమయంలో చైనా ఎంతో జాగరూకతతో దౌత్యపరమైన వైఖరిని అవలంబించింది. ఇరాన్‌పై అమెరికాఇజ్రాయిల్ దాడిని ఖండించింది. అమెరికా ఆంక్షలను బేఖాతరు చేసి ఇరాన్ నుంచి చమురును కొనుగోలు చేసింది. అదే సమయంలో ఇరు పక్షాలతో చర్చలకు తలుపులు తెరిచి ఉంచింది. ఓ వైపు వివాదం కొనసాగుతుండగానే మరోవైపు పలువురు ప్రపంచ నేతలు బీజింగ్‌ను సందర్శించారు. వీరిలో ట్రంప్, ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీతో పాటు ఇరాన్‌అమెరికా చర్చలకు మధ్యవర్తిత్వం వహించిన పాకిస్తాన్ నేతలు కూడా ఉన్నారు. చర్చల ప్రారంభ దశలో శాంతి ఒప్పందంలో హామీదారుగా చైనా మద్దతు పొందేందుకు ఇరాన్ ఆసక్తి చూపింది. కానీ అలాంటి అధికారిక, సంక్లిష్టమైన పాత్రను పోషించేందుకు టెహ్రాన్ పెద్దగా ఆసక్తి చూపలేదు. చైనా సీనియర్ దౌత్యవేత్త వాంగ్ యీ రెండు రోజుల క్రితం అరాగ్చీతో ఫోన్‌లో మాట్లాడారు. హార్మూజ్ జలసంధిలో నౌకాయానాన్ని సమర్ధవంతంగా నిర్వహించాలని సూచించారు.

తుది ఒప్పందంపై చైనా దౌత్య ప్రభావం ఏ మేరకు ఉంటుందనేది స్పష్టంగా తెలియడం లేదు. కానీ ఎక్కడైనా యుద్ధం జరుగుతున్నప్పుడు బాధ్యతాయుతమైన ప్రపంచ శక్తిగా, కీలక మధ్యవర్తిగా వ్యవహరిస్తున్నామని బీజింగ్ చాటిచెప్పింది. ఏదేమైనా ఒక్క విషయం మాత్రం సుస్పష్టం. ఇరాన్‌పై సాగించిన యుద్ధం అమెరికా బలహీనతలను బయటపెట్టింది. 1950వ దశకంలో సూయిజ్ కాలువపై బ్రిటన్ తన నియంత్రణను కోల్పోయిన విషయాన్ని రాజకీయ విశ్లేషకులు గుర్తు చేస్తూ ఇప్పుడు హార్మూజ్‌లో అమెరికాకు అదే చేదు అనుభవం ఎదురవుతుందా అని అనుమానాలు వ్యక్తం చేశారు. అమెరికా సైన్యం అఖండ శక్తివంతమైనదని ట్రంప్ చెప్పుకుంటున్నప్పటికీ ఇరాన్ యుద్ధంలో అది నిరూపితం కాలేదు. పైగా యుద్ధం విషయంలో కీలక మిత్ర దేశాల మద్దతును కూడా అమెరికా కోల్పోయింది. అమెరికా నేతృత్వంలోని ప్రపంచ కూటమి వ్యవస్థ బీటలు వారిన సంకేతాలు అంతకంతకూ పెరుగుతున్నాయి. మరోవైపు యుద్ధ సమయంలో చైనా వ్యూహాత్మక ఎత్తుగడలు పలువురి ప్రశంసలు పొందాయి. తన చిరకాల మిత్రదేశమైన ఇరాన్‌కు మాటసాయంతో మద్దతు ఇవ్వడంతో పాటు అమెరికాపై విమర్శలు చేయడంలో సంయమనం పాటించింది. ఇరాన్ దాడికి గురైన గల్ఫ్ దేశాలతో అనేక పర్యాయాలు ఫోన్ సంభాషణలు జరిపింది. అమెరికాతో చర్చలకు ఇరాన్‌ను ఒప్పించింది చైనాయేనన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## జర్మనీలో ఘోర ప్రమాదం ఢీకొన్న గూడ్స్ రైళ్లు

**మ్యూనిక్, జూన్ 21:**



జర్మనీలోని మ్యూనిక్‌లో ఘోర రైలు ప్రమాదం చోటుచేసుకుంది. సరుకు రవాణా కోసం మాత్రమే వినియోగించే రైల్వే వంతెనపై రెండు గూడ్స్ రైళ్లు ఢీకొని పట్టాలు తప్పాయి. ప్రమాదంలో ఒకరు మృతి చెందినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. ఢీకొన్న తర్వాత రైలు బోగీలు వంతెనపై నుంచి కిందపడి రోడ్డుపైకి దూసుకొచ్చాయి. ప్రమాదానికి గల కారణాలు, నష్టంపై పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## మళ్లీ హర్మ్యూజ్ మూసివేత

దుబాయ్ : అమెరికా, ఇరాన్ యుద్ధం తాత్కాలిక ముగింపు ఒప్పందానికి తీవ్ర విఘాతం కలిగింది. ఒప్పందంలోని నిబంధనలను, అమెరికా హెచ్చరికలను బేఖాతరు చేస్తూ లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులతో విరుచుకుపడుతోంది. శనివారం ఆ దేశం చేసిన దాడుల్లో 32 మంది మరణించారు. దీంతో తీవ్రంగా స్పందించిన ఇరాన్ సంయుక్త సైనిక కమాండ్.. హర్మ్యూజ్ జలసంధిని మళ్లీ మూసివేస్తున్నట్లు ప్రకటించింది. అమెరికా వైఖరి దురుద్దేశపూర్వకంగా ఉందని, హామీలను స్పష్టంగా ఉల్లంఘిస్తున్నట్లుగా కనిపిస్తోందని ఆరోపించింది. పరిస్థితి ఇలాగే కొనసాగితే తదుపరి చర్యలకు దిగుతామని స్పష్టం చేసింది. అమెరికా, ఇరాన్ ఒప్పందంతో ఇటీవలే తెరుచుకున్న హర్మ్యూజ్ మీదుగా ఇప్పుడిప్పుడే నౌకలు ప్రయాణిస్తున్నాయి. అంతలోనే మళ్లీ మూసివేత ప్రకటనతో ఆందోళన నెలకొంది. భారీగా ప్రాణ నష్టంలెబనాన్ దక్షిణ ప్రాంతంలో శనివారం జరిగిన దాడుల్లో 32 మంది మరణించారు. అందులో ఇద్దరు చిన్నారులున్నారు. యుద్ధ విరమణలో భాగంగా అన్ని వైపుల నుంచి సైనిక చర్యలను నిలిపి వేయాల్సి ఉంది. అందులో లెబనాన్ కూడా ఉంది. అయినా ఇజ్రాయెల్ దాడులు చేయడంతో ఒప్పందానికి ముప్పు వాటిల్లింది. నబతీయే, దాని సమీప గ్రామాలపై ఇజ్రాయెల్ దళాలు విరుచుకుపడ్డాయి. బారిష్ గ్రామంపై జరిగిన దాడిలో ఒకే కుటుంబంలోని నలుగురు చనిపోయారు. అందులో తల్లిదండ్రులు, వారి ఇద్దరు పిల్లలున్నారు. ఖన్నారిత్, సోమోర్, షెహౌర్‌లపై జరిగిన దాడుల్లో 9 మంది మరణించారు. కఫార్‌లో ఒక లెబనాన్ సైనికుడు మరోచోట ఇద్దరు చనిపోయారు.లెబనాన్‌లోని డజన్లకొద్దీ హెజ్‌బొల్లా స్థావరాలే లక్ష్యంగా దాడులు చేశామని, రాకెట్ లాంచింగ్ కేంద్రాలనూ ధ్వంసం చేశామని, హెజ్‌బొల్లా కమాండ్ కేంద్రాలపై బాంబులు

# వరంగల్ | ఖమ్మం | నల్లగొండ - ఉమ్మడి జిల్లాల వార్తలు

## యోగా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్

**మహబూబాబాద్ జిల్లా జూన్ 21, వుదయం జిల్లా ప్రతినిధి**



మహబూబాబాద్ లోని గిరిజన భవన్ యందు ఆయుష్ డిపార్ట్మెంట్ మహబూబాబాద్ శాఖ వారి ఆధ్వర్యంలో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్, ప్రజలందరికీ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ యోగ ద్వారా ప్రజలందరూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలియజేశారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, మున్సిపల్ చైర్పర్సన్ గుగులోతు జ్యోతి, జిల్లా అధికారులు,పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో కలిసి పట్టణంలోని గిరిజన భవన్లో ఆయుష్ డిపార్ట్మెంట్ నోడల్ అధికారి డాక్టర్ కిరణ్ కుమార్, సంబంధిత శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన యోగ వేడుకల్లో మహబూబాబాద్ శాసనసభ్యులు యోగ వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం "భారతదేశం ప్రపంచానికి అందించిన అద్భుతమైన కానుక యోగా. నిరంతర ఒత్తిడి, పరుగుల జీవితంలో శారీరక దృఢత్వానికి, మానసిక ప్రశాంతతకు యోగా ఒక దివ్యౌషధంలా పనిచేస్తుంది" అని పేర్కొన్నారు.వైద్యుడిగా నా పిలుపు తాను ఒక వైద్యుడిగా చెపుతున్నానని, ప్రస్తుత కాలంలో మారుతున్న జీవనశైలి కారణంగా వస్తున్న అనేక ఆరోగ్య సమస్యలకు యోగా ద్వారా అడ్డుకట్ట వేయవచ్చని ఆయన స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో కనీసం అరగంట సమయాన్ని యోగాసనాలు, ప్రాణాయామానికి కేటాయించాలని కోరారు. యువతపై ప్రత్యేక దృష్టి యువత శారీరక, మానసిక వికాసానికి యోగా ఎంతగానో తోడ్పడుతుందని, విద్యార్థులు ఏకాగ్రతను పెంచుకోవడానికి ఇది ఒక చక్కని మార్గమని ఆయన అభిప్రాయపడ్డారు. మహబూబాబాద్ నియోజకవర్గం, జిల్లాలోని ప్రజలందరూ యోగాను కేవలం ఒక్క రోజుకే పరిమితం చేయకుండా, నిత్య జీవితంలో ఒక భాగంగా మార్చుకుని సంపూర్ణ ఆరోగ్యంతో వర్ధిల్లాలని డాక్టర్ భూక్య మురళి నాయక్ ఆకాంక్షించారు.చక్కని ఏర్పాట్లతో యోగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆయుష్ శాఖ, నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు ఉమా మురళి నాయక్, స్థానిక ప్రజా ప్రతినిధులు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రథోడ్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి దేశీ రామ్ నాయక్, జిల్లా క్రీడల అధికారిని జ్యోతి, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్,జిల్లా అధికారులతో పాటు స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ దిలీప్, కళాశాలల విద్యార్థిని విద్యార్థులు పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు స్థానిక సేవా సంస్థలు, నోడల్ అధికారి డాక్టర్ పి కిరణ్ కుమార్, రవికుమార్, కన్వీనర్ శ్రవణ్ కుమార్, స్థానిక తహసిల్దార్ రాజేశ్వర్, మున్సిపల్ కమిషనర్ వినోద్ కుమార్,వైద్యులు వసుంధర దేవి, సూర్యం ,పూజిత, యోగశిక్షకులు స్పందన, కమల్ సుందర్, రామకృష్ణ, వడ్డెబోయిన శ్రీనివాస్,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## 431 మంది నీట్ పరీక్ష రాసిన విద్యార్థులు.. జిల్లా కలెక్టర్



**వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి జూన్ 21:**

వరంగల్ జిల్లాలోని సీకేఎం డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో నిర్వహించిన నీట్–2026 (జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష) ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా కలెక్టర్ డా. సత్య శారద ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షకు మొత్తం 480 మంది అభ్యర్థులు నమోదు చేసుకోగా, 431 మంది విద్యార్థులు హాజరయ్యారని, 49 మంది గైర్హాజరయ్యారని పేర్కొన్నారు. పరీక్ష నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేసి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రంలో అభ్యర్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంతో పాటు, నిబంధనలను కచ్చితంగా అమలు చేస్తూ పరీక్షను పారదర్శకంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయడంతో పరీక్ష విజయవంతంగా, ప్రశాంత వాతావరణంలో ముగిసిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు.

## ప్రపంచానికి భారత్ ఇచ్చిన అమూల్యమైన కానుక యోగా: జిల్లా కలెక్టర్

**జేఎన్ఎస్ స్టేడియంలో ఘనంగా 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం**

**ఆసనాలు వేసిన కలెక్టర్, అధికారులు, విద్యార్థులు**

**హనుమకొండ, జూన్ 21 (వుదయం జిల్లా ప్రతినిధి) :**




భారతదేశం ప్రపంచానికి అందించిన అత్యంత విలువైన ఆరోగ్య సంపద, ప్రాచీన వారసత్వం యోగా అని హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్‌పాయి అన్నారు. ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం హన్మకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం (జేఎన్ఎస్)లో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్, యోగ నిపుణుల సమక్షంలో ఆసనాలు, ప్రాణాయామం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రస్తుత యాంత్రిక జీవనశైలి వల్ల వచ్చే వెన్నునొప్పి, రక్తపోటు, మధుమేహం, మానసిక ఒత్తిడి వంటి సమస్యలను నివారించడంలో యోగా, ధ్యానం కీలక పాత్ర పోషిస్తాయన్నారు. యోగా సాధనకు ఖరీదైన జిమ్‌లు, పరికరాలు అవసరం లేదని, ఇంట్లోనే కొద్దిపాటి స్థలంలో ప్రతిరోజూ సాధన చేయవచ్చని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు అనులోమ-విలోమ, భ్రమరి వంటి ప్రాణాయామాలు చేయడం వల్ల ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరిగి చదువులో రాణిస్తారని సూచించారు. ప్రతి ఒక్కరూ యోగాను దినచర్యలో భాగం చేసుకొని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ దుర్గారామ్ కుమార్, డీవైఎస్ఓ ప్రశాంత్, డీపీఆర్ఓ ఆయూబ్ అలీ, బోద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, విష్ణువర్ధన్, సీనియర్ మెడికల్ అధికారి డాక్టర్ మహేందర్ కుమార్, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ భాను, ఆయుష్, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ సిబ్బంది, క్రీడాకారులు, విద్యార్థులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓటరు జాబితా రూపకల్పనలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలి: జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**ఘనంగా ప్రారంభమైన 'ఎస్ఐఆర్-2026' అవగాహన 2కే రన్**

**జూన్ 25 నుండి జూలై 24 వరకు బీఎల్ఓల ఇంటింటి సర్వే**

**అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపు**

**జనగామ, జూన్ 21 (వుదయం ప్రతినిధి) :**




ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కు ఒక వజ్రాయుధం లాంటిదని, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు సమగ్రమైన ఓటరు జాబితా రూపకల్పన ఎంతో అవసరమని జనగామ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సందీప్ కుమార్ ఝా అన్నారు. భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్–2026)పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఆదివారం జిల్లా ఎన్నికల యంత్రాంగం ఆధ్వర్యంలో నిర్వహించిన 2కే రన్‌ను జనగామ నెహ్రూ పార్క్ వద్ద కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈర్యాలీ నెహ్రూ పార్క్ నుండి కలెక్టరేట్ వరకు ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. తప్పులు లేని, పారదర్శకమైన ఓటరు జాబితా తయారీలో ప్రజల భాగస్వామ్యం కీలకమని పేర్కొన్నారు. కొత్త ఓటర్ల నమోదుతో పాటు, ఇప్పటికే ఓటు ఉన్నవారు voters.eci.gov.in వెబ్‌సైట్ ద్వారా తమ వివరాలను సరిచూసుకోవచ్చని సూచించారు. మార్పు లు, చేర్పుల కోసం బూత్ లెవెల్ అధికారులను (బీఎల్ఓ) సంప్రదించాలన్నారు.ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం జూన్ 25 నుంచి జూలై 24 వరకు బీఎల్ఓలు ఇంటింటికీ వచ్చి వివరాలను సేకరిస్తారని కలెక్టర్ తెలిపారు. మరణించిన వారి పేర్లు, శాశ్వతంగా వలస వెళ్లిన వారి వివరాలు, ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఉన్న (డూప్లికేట్) ఓట్లను గుర్తించి తొలగించేందుకు ఈ ప్రక్రియ ఉపయోగపడుతుందని చెప్పారు. అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా జాబితా నుండి తొలగిపోకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీపీ రాజమహేంద్ర నాయక్, తహశీల్దార్ మహిపాల్ రెడ్డి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ఎం. శ్రీధర్, రెవెన్యూ, పోలీస్, మెడికల్ అధికారులు, విద్యార్థులు, యువత, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం: పాల్గొన్న మంత్రి సీతక్క, కలెక్టర్

**ములుగు, జూన్ 21 (వుదయం ప్రతినిధి):**




ఆరోగ్యాన్ని మించిన ఆస్తి లేదని, ప్రతి ఒక్కరూ యోగాను దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క పిలుపునిచ్చారు. ఆదివారం ములుగు పట్టణంలోని జెడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాల ఆవరణంలో ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు."ఆరోగ్యవంతమైన వృద్ధాప్యం కోసం యోగ" అనే థీమ్‌తో జరిగిన ఈ వేడుకల్లో మంత్రి సీతక్క, కలెక్టర్ హేమంత్ సహదేవరావు, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ స్వయంగా పాల్గొని యోగాసనాలు వేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ... యోగ అనేది కేవలం వ్యాయామం మాత్రమే కాదని, మానసిక ప్రశాంతతను ఇచ్చే జీవన విధానమని అన్నారు. ప్రస్తుత ఆధునిక కాలంలో సాంకేతికత పెరిగి శారీరక శ్రమ తగ్గడం వల్లే అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మన పూర్వీకులు శారీరక శ్రమతో ఆరోగ్యంగా ఉండేవారని, నేటి తరం కూడా ప్రతిరోజూ కొంత సమయాన్నియోగ, నడక వంటి వ్యాయామాలకు కేటాయించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ, బిజీ జీవితంలోనూ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి యోగా ఎంతగానో దోహదపడుతుందని, ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగాను అలవర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్‌వో వికాస్ మీనా, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్, డీఈఓ సిద్ధార్థ్ రెడ్డి, నోడల్ అధికారి డాక్టర్ సంధ్య, డీఎస్పీ రవీందర్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, యోగా సాధకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గొప్ప విజయాలకు సూత్రాలు పాటించాలి: మాజీ జేడీ లక్ష్మీనారాయణ




**కోదాడ, జూన్ 21(వుదయం)**

విద్యార్థులు గొప్ప విజయాలు సాధించాలంటే లక్ష్యాలు నిర్దేశించుకుని క్రమశిక్షణతో ముందుకు సాగాలని సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వీవీ లక్ష్మీనారాయణ అన్నారు. కోదాడ పబ్లిక్ క్లబ్‌లో కత్రం చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కత్రం యంగ్ ఇండియా మెరిట్ స్కాలర్‌షిప్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా పదో తరగతిలో ప్రతిభ కనబరిచిన 39 మంది విద్యార్థులకు రూ.4.20 లక్షల స్కాలర్‌షిప్‌లు అందజేశారు. విద్యార్థులు ఐఐటీ, నిట్, నీట్‌లో సీట్లు సాధించేందుకు ఫౌండేషన్ సహకరిస్తుందని వ్యవస్థాపకులు కత్రం శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. కోదాడ నియోజకవర్గం నుంచి 1000 మంది ఇంజనీర్లు, 1000 మంది డాక్టర్లను తయారు చేయడమే లక్ష్యమన్నారు.

## యోగ భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్య కానుక - ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగే మార్గం

**ఐటీడీఏ ఆధ్వర్యంలో వేలాది మందికి యోగా అవగాహన**

**భద్రాచలం, 21 జూన్ 26 వుదయం ప్రతినిధి**



భారతదేశ ఋషులు, మునులు వేల సంవత్సరాల క్రితం ప్రపంచానికి అందించిన అద్భుతమైన జీవన విధానం యోగ అని, ఇది కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాకుండా సంపూర్ణ ఆరోగ్యానికి, మానసిక ప్రశాంతతకు, ఆధ్యాత్మిక వికాసానికి దారి చూపే మహోన్నత సాధనమని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది యోగను ఆచరిస్తూ ఆరోగ్య ప్రయోజనాలు పొందుతున్నారని, యోగ ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని ఆయన అన్నారు.12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం ఉదయం భద్రాచలం ఐటీడీఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియం ఆవరణలో అట్టహాసంగా యోగా కార్యక్రమం నిర్వహించారు. యోగా గురువు గుమలాపురం సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఐటీడీఏ అధికారులు, గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, వార్డెన్లు, వైద్యఆరోగ్య శాఖ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలలో యోగకు అత్యంత విశిష్టమైన స్థానం ఉందన్నారు. మన పూర్వీకులు ఆరోగ్యకరమైన జీవన విధానానికి యోగను ప్రధాన సాధనంగా ఉపయోగించేవారని, నేటి ఆధునిక యుగంలో కూడా యోగ ప్రాముఖ్యత ఏమాత్రం తగ్గలేదని చెప్పారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న జీవనశైలి వ్యాధులు, మానసిక ఒత్తిళ్లు, ఆందోళనలను అధిగమించడానికి యోగ అత్యంత ప్రభావవంతమైన మార్గమని తెలిపారు. ప్రతిరోజూ యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యానం చేయడం ద్వారా శరీరానికి అవసరమైన శక్తి లభించడంతో పాటు మనసు ప్రశాంతంగా ఉంటుందని ఆయన వివరించారు. యోగ సాధన వల్ల రక్తప్రసరణ వ్యవస్థ మెరుగుపడి శరీరంలోని ప్రతి అవయవం సమర్థవంతంగా పనిచేస్తుందని, గుండె ఆరోగ్యం మెరుగుపడుతుందని,శ్వాసకోశ సంబంధిత సమస్యలు తగ్గుతాయని చెప్పారు. అంతేకాకుండా జీర్ణవ్యవస్థ బలోపేతమై రోగనిరోధక శక్తి పెరిగి అనేక వ్యాధులను నివారించవచ్చని వివరించారు. నేటి కాలంలో చిన్న వయసులోనే పిల్లలు, యువత అనేక రకాల ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేసిన ఆయన, దీనికి ప్రధాన కారణం మారుతున్న జీవనశైలి, శారీరక శ్రమ లేకపోవడం, సాంకేతిక పరికరాల అధిక వినియోగమని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల నుండి బయటపడటానికి ప్రతి ఒక్కరూ యోగను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు.ప్రత్యేకంగా గిరిజన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ యోగ విద్యార్థులలో ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. విద్యార్థులు ప్రతిరోజూ యోగ సాధన చేస్తే చదువులో మెరుగైన ఫలితాలు సాధించడంతో పాటు జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చన్నారు. ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, వార్డెన్లు విద్యార్థులకు యోగపై అవగాహన కల్పించి ప్రతిరోజూ సాధన చేయించేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు.ఈ సందర్భంగా యోగా గురువు గుమలాపురం సత్యనారాయణ మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉన్న వ్యక్తి మాత్రమే జీవితంలో గొప్ప విజయాలు సాధించగలడని అన్నారు. యోగ అనేది మన శరీరం, మనస్సు, ఆత్మను ఒకే తాటిపై నడిపించే అద్భుతమైన సాధనమని వివరించారు. ప్రపంచ దేశాలు నేడు యోగ గొప్పతనాన్ని గుర్తించి విస్తృతంగా ఆచరిస్తున్నాయని, భారతదేశం పట్ల గర్వపడే అంశాలలో యోగ ఒకటని పేర్కొన్నారు. యోగ ద్వారా మనసులోని ప్రతికూల ఆలోచనలు తొలగిపోయి సానుకూల దృక్పథం పెరుగుతుందని చెప్పారు. నిరాశ, ఆందోళన, భయం, ఒత్తిడి వంటి మానసిక సమస్యలను అధిగమించడంలో యోగఎంతో ప్రభావవంతంగా పనిచేస్తుందని వివరించారు. ముఖ్యంగా విద్యార్థులు ప్రతిరోజూ యోగ, ధ్యానం చేయడం ద్వారా మేధాశక్తిని పెంపొందించుకోవచ్చని, పాఠ్యాంశాలను సులభంగా అర్థం చేసుకొని ఉన్నత ఫలితాలు సాధించవచ్చని అన్నారు. అనంతరం ఆయన వివిధ రకాల యోగాసనాలు, ప్రాణాయామ విధానాలను ప్రదర్శించి పాల్గొన్న వారందరితో సాధన చేయించారు. తాడాసనం, వజ్రాసనం, భుజంగాసనం, త్రికోణాసనం, పద్మాసనం, సూర్య నమస్కారాలు, అనులోమ విలోమ, కపాలభాతి వంటి పలు యోగాసనాలను వివరించి వాటి ఆరోగ్య ప్రయోజనాలను తెలియజేశారు. అధికారులు, విద్యార్థులు, సిబ్బంది ఉత్సాహంగా యోగాసనాలు చేస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ట్రైబల్ మ్యూజియం ఆవరణలో నిర్వహించిన ఈకార్యక్రమం ఆరోగ్య చైతన్యానికి ప్రతీకగా నిలిచింది. యోగ సాధన చేస్తున్న విద్యార్థులు, అధికారులు ఒకే వేదికపై పాల్గొనడం అందరినీ ఆకట్టుకుంది. కార్యక్రమ ప్రాంగణం మొత్తం ఆరోగ్య సందేశాలతో, యోగ ప్రాధాన్యతను తెలియజేసే నినాదాలతో సందడిగా మారింది.

## జయశంకర్ కలలు కన్న బంగారు తెలంగాణే లక్ష్యం మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి ఉద్ఘాటన

**సూర్యాపేట జూన్: 21 వుదయం ప్రతినిధి**



తెలంగాణ సిద్ధాంతకర్త, ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా సూర్యాపేటలోని క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి గారు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జగదీశ్ రెడ్డి గారు మాట్లాడుతూ, "ఆచార్య జయశంకర్ గారు తెలంగాణ జాతి గుండె చప్పుడు. ఆరు దశాబ్దాల పాటు ప్రత్యేక రాష్ట్ర సాధనే ధ్యేయంగా జీవించిన మహనీయుడు. నీళ్లు, నిధులు, నియామకాలపై తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని గణాంకాలతో సహా ప్రపంచానికి చాటి చెప్పిన మేధావి. ఆయన చూపిన బాటలోనే నేటి తెలంగాణ సాకారమైంది" అని కొనియాడారు. విద్యార్థి దశ నుంచే తెలంగాణ ఉద్యమ బీజాలు నాటిన జయశంకర్ సార్, ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌గా వేలాది మంది విద్యార్థుల్లో తెలంగాణ స్ఫూర్తిని రగిలించారు. ఆయన రచనలు, ఉపన్యాసాలు ప్రతి తెలంగాణ బిడ్డకు మార్గదర్శకం. బంగారు తెలంగాణ నిర్మాణమే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి" అని అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వై. వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, మాజీ గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, మాజీ ఎంపిపి నెమ్మాది బిక్షం, మాజీ జడ్పీటీసీ జీడి బిక్షం, పార్టీ పట్టణ అధ్యక్షులు సవరాల సత్యనారాయణ, నాయకులు ఆకుల లవకుశ, చింతలపాటి భరత్ మహాజన్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## శ్రీకృష్ణనగర్ బిల్డర్స్ డెవలపర్స్ గొప్ప ప్రారంభం



**నల్గొండ టౌన్ వుదయం వార్త ప్రతినిధి జూన్ 21**

నల్గొండ జిల్లా నార్కట్పల్లి మండలం ఎల్లారెడ్డిగూడెం లోని శ్రీకృష్ణ నగర్ వెంచర్ గొప్ప ప్రారంభించడం జరిగింది హైవే రోడ్డుకు పక్కన దగ్గర్లో మహాత్మా గాంధీ యూనివర్సిటీ చెరువు గట్టు పుణ్యక్షేత్రం 10 కిలోమీటర్లు నల్గొండ పట్టణం ఆనుకొని ఉన్న శ్రీ కృష్ణా నగర్ ఎల్లారెడ్డిగూడెం లో నేడు ప్రారంభించడం జరిగింది ఇందులో ఉన్న ప్రత్యేకత డిసిసిపి హెచ్ టు మొత్తం వెంచర్ లో విశాలమైన సిసి రోడ్లు అండర్ డ్రైనేజీ అండర్ గ్రౌండ్ వాటర్ పైప్ లైన్ చిల్డ్రన్స్ పార్క్ సాగర్ వాటర్ ఓవర్ ట్యాంక్ 24 గంటల సిసి టీవీ పర్యవేక్షణ ప్రకృతి అందాలతో ఆనందమైన వాతావరణంలో ఈ వెంచర్ నేడు ప్రారంభించడం జరిగింది 175 గజాల ప్లాటు 1100 ఎస్ఎఫ్టితో డబల్ బెడ్ రూమ్ కేవలం 36 లక్షలకు మాత్రమే 25 గజాల ప్లాటు 1300 ఎస్ ఎఫ్ టి రెండు డబల్ బెడ్ రూమ్స్ కేవలం 42 లక్షల మాత్రమే అందుబాటులో ఉన్నాయని వెంచర్ యజమాని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారుఎల్లారెడ్డిగూడెం సర్పంచ్సర్పంచ్ ఎలందుల లింగస్వామి ల్యాండ్ ఓనర్స్ జల్ల గణేష్ కొంగరి సత్యనారాయణ సుదర్శన్ పాండరి మేనేజింగ్ డైరెక్టర్ బాలాజీ నాయక్ అనంతరెడ్డి గద్దర్ నరసన్న సాగర్ల సైదులు కొండూరు శంకర్ జనార్దన్ రెడ్డి మందిర వెంకట రెడ్డి శంకర్ తిమ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శిథిలావస్థలో గౌతమ్‌పూర్ వ్యాయామశాల.. పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలి

**ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్‌కు వినతిపత్రం అందజేసిన సింగరేణి ఉద్యోగులు, యువకులు**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 21 (వుదయం ప్రతినిధి)**



సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని గౌతమ్‌పూర్ కాలనీలో ఉన్న వ్యాయామశాల శిథిలావస్థకు చేరుకోవడంతో దానిని తక్షణమే పునరుద్ధరించాలని కోరుతూ సింగరేణి ఉద్యోగులు, యువకులు, వ్యాయామశాల సభ్యులు ఆదివారం ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.వినతి పత్రంలో వారు పేర్కొన్న వివరాల ప్రకారం, దాదాపు 25 ఏళ్ల క్రితం ప్రారంభమైన వ్యాయామశాల భవనం ప్రస్తుతం శిథిలావస్థలో ఉందని, పైకప్పు పెచ్చులు ఊడి పడుతున్న కారణంగా వ్యాయామం చేసే సభ్యులకు ప్రమాదం పొంచి ఉందని తెలిపారు. అలాగే వ్యాయామశాలలో ఉన్న పరికరాలు కూడా చాలా పాతబడిపోయి, వర్షాల కారణంగా తుప్పు పట్టి వినియోగానికి అనుకూలంగా లేవని, వాటి స్థానంలో కొత్త పరికరాలను ఏర్పాటు చేయాలని కోరారు.

## జై శ్రీరామ నామస్మరణతో గోదావరి నదీహారతి వైభవం

**భద్రాచలం, 21 జూన్ 2026 వుదయం ప్రతినిధి**



భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామి దివ్య క్షేత్రం భద్రాచలంలో ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న గోదావరి నదీహారతి కార్యక్రమం ఈ ఆదివారం కూడా అత్యంత భక్తిశ్రద్ధలతో, వేదమంత్రాల నినాదాల మధ్య, భక్తుల జయజయధ్వానాలతో అంగరంగ వైభవంగా జరిగింది. గోదావరి తీరాన వెలసిన ఈ ఆధ్యాత్మిక వేడుకలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గోదావరి మాతకు ప్రత్యేక హారతులు సమర్పించి పుణ్యఫలాలను పొందారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న రామ వజ్జల రవికుమార్ మాట్లాడుతూ, భద్రాచలం కేవలం ఒక పుణ్యక్షేత్రం మాత్రమే కాకుండా శ్రీరామచంద్రుని దివ్యచరణస్పర్శతో పవిత్రతను సంతరించుకున్న ఆధ్యాత్మిక కేంద్రంగా ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిందన్నారు. అలాంటి పవిత్రక్షేత్రంలో ప్రవహిస్తున్న గోదావరి నదికి నిర్వహించే నదీహారతి కార్యక్రమం భక్తులకు అపూర్వమైన ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తోందని పేర్కొన్నారు.పరాభవ నామ సంవత్సరం జ్యేష్ఠమాస శుద్ధ సప్తమి ఆదివారం రోజున నిర్వహించిన ఈ నదీహారతికి ప్రత్యేక ప్రాధాన్యత ఉందన్నారు. సూర్యభగవానునికి ప్రీతికరమైన ఈ తిథిలో సూర్యవంశానికి చెందిన శ్రీరామచంద్రుని స్మరిస్తూ గోదావరి మాతకు హారతులు సమర్పించడం అత్యంత మంగళకరమని వివరించారు. ఈ పుణ్య సమయంలో నిర్వహించిన పూజా కార్యక్రమాలు ప్రజలకు శాంతి, సౌభాగ్యం, ఆయురారోగ్యాలు ప్రసాదిస్తాయని ఆకాంక్షించారు.సాయంత్రం 6.30 గంటలకు "జై శ్రీరామ" నామస్మరణతో ప్రారంభమైన కార్యక్రమంలో భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం ఆధ్వర్యంలో వేదఘోషల మధ్య గోదావరి నదీహారతి ఘనంగా నిర్వహించబడింది. దేశ విదేశాల నుండి వచ్చే భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆధ్యాత్మిక పరవశాన్ని అనుభవిస్తున్నారని రవికుమార్ తెలిపారు. భక్తులు నదీ తీరంలో దీపాలు వెలిగించి, శ్రీరామ నామాన్ని జపిస్తూ భక్తిరసంలో మునిగిపోయారని పేర్కొన్నారు.కార్యక్రమం ప్రారంభానికి ముందు పురోహితులు గోదావరి మహిమను, నదీహారతి విశిష్టతను భక్తులకు వివరించారు. అనంతరం గణపతి పూజ నిర్వహించి, "జై శ్రీరామ్" ఆకారంలో ప్రత్యేక అలంకరణ మధ్య 108 ప్రమిదలతో దీపోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులే స్వయంగా ప్రమిదలు వెలిగించి ఈ మహోత్సవంలో భాగస్వాములు కావడం విశేషంగా నిలిచింది.

# కరీంనగర్ | అదిలాబాద్ | నిజామాబాద్ - ఉమ్మడి జిల్లాల వార్తలు

## కాంగ్రెస్ రైతు వ్యతిరేక విధానాలతో వ్యవసాయం సంక్షోభంలోకి: మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్




**మంథని, జూన్ 21 (వుదయం ప్రతినిధి):**
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, రైతు వ్యతిరేక విధానాలతో వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టిందని మంథని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి పుట్ట మధుకర్ ఆరోపించారు. ఆదివారం మంథనిలోని తన నివాసం రాజగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎన్నికల సమయంలో రైతులకు పంట భీమా కల్పిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత ప్రభుత్వం అమలు చేసిన రైతు భీమా పథకాన్ని నిలిపివేసిందని ఆయన విమర్శించారు. దీంతో వేలాది మంది రైతు కుటుంబాలు ఆర్థిక భద్రత కోల్పోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు.సన్న రకాల వరి ధాన్యాల విషయంలో కూడా ప్రభుత్వం మాట తప్పిందని పుట్ట మధుకర్ పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో అన్ని సన్న రకాల వరికి బోనస్ ఇస్తామని హామీ ఇచ్చి, అనంతరం అసెంబ్లీలో 33 రకాల సన్న వరికి క్వింటాలుకు రూ.500 బోనస్ ప్రకటించిన ప్రభుత్వం, ప్రస్తుతం కేవలం ఏడు రకాలకే పరిమితం చేయడం రైతులను మోసం చేయడమేనని విమర్శించారు.రైతులు తమ భూమి స్వభావం, నీటి లభ్యత, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా పంటలను సాగు చేస్తారని, అలాంటి పరిస్థితుల్లో కొన్ని రకాలకే ప్రోత్సాహకాలు పరిమితం చేయడం సమంజసం కాదన్నారు. రైతులు పండించిన ప్రతి సన్న రకం ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాల్సిన బాధ్యత ఉందని స్పష్టం చేశారు.దిగుబడి ఎక్కువగా వచ్చే సన్న రకాల వరికి బోనస్ చెల్లించాల్సి వస్తుందనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఏడు రకాలకే పరిమితం చేసిందని ఆరోపించారు. అసెంబ్లీలో ప్రకటించిన విధంగానే 33 రకాల సన్న వరి ధాన్యాలకు బోనస్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.వడ్లు, శనగలు తదితర పంటల కొనుగోళ్లలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, రైతు భరోసా, రైతు సంక్షేమ పథకాల అమలులో కూడా విఫలమైందని ఆయన అన్నారు. రైతుల సమస్యల పరిష్కారం కంటే సభలు, ప్రచార కార్యక్రమాలపైనే ప్రభుత్వం ఎక్కువ దృష్టి సారిస్తోందని విమర్శించారు.గ్రామీణ ప్రాంతాల్లో రైతులు ప్రభుత్వ విధానాలపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన ప్రతి సన్న రకం ధాన్యాన్ని కొనుగోలు చేయడంతో పాటు, ప్రకటించిన 33 రకాల వరికి క్వింటాలుకు రూ.500 బోనస్ చెల్లించాలని, రైతు భీమా వంటి సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలని పుట్ట మధుకర్ కోరారు. రైతుల ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరిస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.బిఆర్ఎస్ఆర్ పార్టీ సీనియర్ నాయకులు తగరం శంకర్ లాల్, పార్టీ మండల అధ్యక్షుడు శంకర్ గౌడ్, మాజీ సర్పంచ్ కనవేన శ్రీనివాస్,వేముల లచ్చన్న, మాజీ ఎంపిటిసి ప్రసాదరావు, మాజీ వైస్ ఎంపీపీ వేల్పుల గట్టయ్య, యాకూబ్, పుప్పాల తిరుపతి, అసిఫ్, ధర్మేందర్, ఖలీల్ ఖాన్, జంజర్ల శేఖర్ కనవేణ శ్రీనివాస్ పెగడ శ్రీనివాస్ ఇర్ఫాన్ మాదాసు అనిల్ పోలు కరగరాజు తదితరులు పాల్గొన్నారు

## అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన జిల్లా యంత్రాంగం

### యోగాను నిత్యజీవితంలో భాగం చేసుకోవాలి..అదనపు కలెక్టర్ గడ్డం నగేష్




**రాజన్న సిరిసిల్ల, జూన్ 21 {వుదయం ప్రతినిధి} :**
ఆరోగ్యవంతమైన జీవనానికి యోగా ఉత్తమ మార్గమని, ప్రతి ఒక్కరూ యోగాను తమ నిత్యజీవితంలో భాగంగా చేసుకోవాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ 12వ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని గీతానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో తెలంగాణ ప్రభుత్వం ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో (ఆరోగ్యకర వృద్ధాప్యం కోసం యోగా)" అనే అంశంతో ఆదివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ యోగా దినోత్సవ వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యోగా సాధన శారీరక, మానసిక, భావోద్వేగ ఆరోగ్యాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఆధునిక జీవనశైలిలో పెరుగుతున్న ఒత్తిడిని అధిగమించేందుకు యోగా ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రతి వయస్సు వారూ యోగాను అలవాటు చేసుకుని ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అవలంబించాలని సూచించారు.అనంతరం యోగా శిక్షకులు పాల్గొన్న వారికి సూర్యనమస్కారాలు, ప్రాణాయామం, శ్వాస వ్యాయామాలు, విశ్రాంతి యోగాసనాలు ప్రదర్శించి అభ్యసింపజేశారు. విద్యార్థులు, యువత, అధికారులు ఉత్సాహంగా పాల్గొని యోగా సాధన చేశారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీఓ శ్రీధర్ బాబు, డిప్యూటీ డీఎంహెచ్‌వో ఏంజెలా ఆల్ఫ్రెడ్, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రాందాస్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద, ఆయుష్ శాఖ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, యువత తదితరులు పాల్గొన్నారు.

## యోగాతోనే మానసిక, శారీరక ఆరోగ్యం..

**జీవితంలో యోగా భాగం కావాలి..**

**మందులు వద్దు ఆసనాలు ముద్దు..**

**ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు**



**పెద్దపల్లి జూన్ 21 (వుదయం ప్రతినిధి)**
తెలంగాణ ప్రభుత్వ ఆయుష్ (AYUSH) విభాగం మరియు జిల్లా యంత్రాంగం సంయుక్త ఆధ్వర్యంలో "యోగ ఫర్ హెల్తీ ఏజింగ్ " (Yoga for Healthy Ageing) అనే ఇతివృత్తంతో పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆదివారం రోజున నిర్వహించిన యోగా శిబిరంలో పాల్గొని అధికారులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులతో కలిసి యోగా ఆసనాలు వేసి అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన గౌరవ ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు గారు..ముందుగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణ రావు గారికి మొక్క అందజేసి అధికారులు స్వాగతం పలికారు. అనంతరం అధికారులు మరియు ప్రజా ప్రతినిధులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి యోగా కార్యక్రమాన్ని విజయరమణ రావు ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ...భారతదేశం అనేది యోగా కు పుట్టినిల్లు అని ప్రపంచ దేశాల్లో యోగా చేయడం మన దేశానికి గర్వకారణమని ప్రాచీన కాలం నుండి అలవాటుగా యోగా ద్వారా ఒత్తిడి లేని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవచ్చునని యోగా చేయడం ద్వారా అనారోగ్య సమస్యల నుండి విముక్తి పొందవచ్చునని అన్నారు. యోగ వ్యాయామమే కాకుండా అదొక జీవన విధానానికి మానసిక స్థిరత్వానికి దోహదపడుతుందని అలాగే సమాజంలో అశాంతి అస్థిరత పెరుగుతుందని దీనికి విరుగుడుగా యోగ తోనే శాంతి సిద్ధిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్, జిల్లా వైద్యాధికారి, డీసీపీ, పోలీస్ అధికారులు మరియు ఆయుష్ డిపార్ట్మెంట్ అధికారులు, మున్సిపల్ కమిషనర్ మరియు యోగా పండితులు, పలు శాఖల అధికారులు మరియు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు మరియు యోగా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మలిదశ సిద్ధాంతకర్తకు ఘన నివాళులు..



**మంచిర్యాల/రామకృష్ణాపూర్/ జూన్ 21 (వుదయం ప్రతినిధి)**
స్వరాష్ట్ర సాధనకు జయశంకర్ సార్ అలుపెరుగని పోరాటం చేశారని తెలంగాణ మలిదశ సిద్ధాంతకర్తగా ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ సేవలు మరువలేనివని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కంభగొని సుదర్శన్ గౌడ్ అన్నారు. ఆదివారం జయశంకర్ 15 వ వర్ధంతి సందర్భంగా రామకృష్ణాపూర్ పట్టణంలోని జయశంకర్ చౌరస్తాలో గల ఆయన విగ్రహానికి బిఆర్ఎస్ కౌన్సిలర్లు, నాయకులు, మాజీ కౌన్సిలర్లు,టీబీజీకేఎస్, బిఆర్ఎస్వి నాయకులతో కలిసి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సమైక్య రాష్ట్రంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని తన రచనలతో ఎండగట్టి తెలంగాణ భావజాల వ్యాప్తి కోసం దశాబ్దాల తరబడి జయశంకర్ కృషి చేశాడని కొనియాడారు. స్వరాష్ట్ర సాధన కోసం అలుపెరగని పోరాటం చేశాడని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జాడి శ్రీనివాస్ మాజీ కౌన్సిలర్లు పోగుల మల్లయ్య, రెవెల్లి ఓదెలు,, బోయినపల్లి అనిల్ రావ్, జీలుకర మహేష్,పారిపల్లి తిరుపతి ,సీనియర్ నాయకులు కొండ కుమార్, పారిపల్లి తిరుపతి,కౌన్సిలర్లు వీనంక శ్రీనివాస్,బొమ్మ భూమా గౌడ్, జంజిపల్లి శషి కుమార్, రాజ శేకర్ యువ నాయకులు పిల్లి సతీష్ యాదవ్,రామిడి లక్ష్మి కాంత్,గొనె రాజేందర్, దబ్బేటి సంతోష్, నస్పూరి శివ,కార్యకర్తలు చిప్పరి సుధాకర్, లద్దురి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురి కోర్టులో అంతర్జాతీయ యోగా దినోత్సవం

### ప్రతి ఒక్కరూ యోగాను జీవన శైలిగా మార్చుకోవాలి న్యాయ మూర్తి జానకి



**ధర్మపురి, జూన్ 21 (వుదయం ప్రతినిధి):**
అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం ధర్మపురి కోర్టు ఆవరణలో యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక న్యాయమూర్తి జానకి జ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రస్తుత ఉరుకుల పరు గుల జీవితంలో శారీరక,మానసిక ఆరోగ్యానికి యోగా ఎంతగానో దోహదప డుతుందని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితం లో యోగాను ఒక భాగంగా చేసు కోవాలని ఆమె సూచించారు.నిత్యం యోగాభ్యాసం చేయడం వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత లభిస్తాయని స్పష్టం చేశారు. అనంత రం న్యాయమూర్తి న్యాయ వాదులు, కోర్టు సిబ్బందితో కలిసి పలు ఆసనాలు వేశారు. ఈ కార్య క్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బందేల రమేష్, ఉపాధ్యక్షుడు మామిడాల శ్రీకాంత్ కుమార్, ప్రధాన కార్యదర్శి రామ డుగు రాజేష్, అసిస్టెంట్ గవర్న మెంట్ ప్లీడర్ ఇమ్మడి శ్రీనివాస్, సీనియర్ న్యాయవా దులు గడ్డం సత్యనారాయణరెడ్డి, రౌతు రాజేష్, జాజాల.రమేష్, కస్తూరి.శరత్, కలమడుగు హరిప్రసాద్, న్యాయ వాదు లు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరోగ్యకరమైన జీవనానికి యోగానే మార్గం: ఎమ్మెల్యే పాయల్ శంకర్




**ఆదిలాబాద్ (వుదయం ప్రతినిధి)**
యోగ సాధనతో మానసిక ఒత్తిడిని తట్టుకునే శక్తి పెరుగుతుందని, ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం రెవెన్యూ గార్డెన్‌లో ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ ఏడాది యోగా దినోత్సవం థీమ్‌గా "ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగా"ను ప్రకటించారు. "సామరస్యం, శాంతి కోసంయోగా" అనే సందేశంతో సామూహిక యోగా ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఎంపీ జీ. నగేష్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ, భారతదేశంలో పుట్టి ప్రపంచానికి ఆరోగ్య సందేశాన్ని అందిస్తున్న యోగాను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడంలో ప్రధాని నరేంద్ర మోదీ కీలక పాత్ర పోషించారని అన్నారు. ఐక్యరాజ్యసమితి గుర్తింపుతో నేడు 180కి పైగా దేశాల్లో యోగా దినోత్సవం నిర్వహించడం దేశానికి గర్వకారణమని పేర్కొన్నారు.నేటి సమాజంలో విద్యార్థుల నుంచి ఉద్యోగులు, వ్యాపారవేత్తల వరకు ప్రతి ఒక్కరూ మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, పరీక్షల్లో తక్కువ మార్కులు, వ్యాపార నష్టాలు, కుటుంబ సమస్యల కారణంగా కొందరు ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. యోగ సాధన ద్వారా మానసిక ప్రశాంతతతో పాటు ఒత్తిడిని ఎదుర్కొనే శక్తి పెరుగుతుందని తెలిపారు. మొబైల్ ఫోన్లలో యాప్‌లు డౌన్‌లోడ్ చేసుకున్నట్లే యోగాను మన మనసులో డౌన్‌లోడ్ చేసుకుని ప్రతిరోజూ సాధన చేయాలని సూచించారు.- ప్రపంచానికి భారతదేశం అందించిన గొప్ప కానుక యోగా: ఎంపీ జీ. నగేష్ఎంపీ జీ. నగేష్ మాట్లాడుతూ భారతదేశంలో పుట్టిన యోగా నేడు ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందికి ఆరోగ్యం, ఆత్మవిశ్వాసాన్ని అందిస్తోందని ఆదిలాబాద్ ఎంపీ పేర్కొన్నారు. భారతీయ సంస్కృతిలో యోగాకు వేల ఏళ్ల చరిత్ర ఉందని తెలిపారు. శారీరక, మానసిక, ఆధ్యాత్మిక వికాసానికి యోగా ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలు కూడా యోగాను అనుసరించడం భారతదేశానికి గర్వకారణమని అన్నారు. ఐక్యరాజ్యసమితి యోగాను గుర్తించడం దాని విశిష్టతకు నిదర్శనమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, యోగా సాధకులు, విద్యార్థులు, యువతతో పాటు వివిధ వర్గాలకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని యోగా ప్రదర్శనలు చేశారు.

## పనసపండ్ల మాటున రూ. 1.93 కోట్ల అక్రమ గంజాయి రవాణా భగ్నం

**పక్కా ప్లాన్‌తో అంతర్రాష్ట్ర ముఠా గుట్టురట్టు చేసిన**

**కామారెడ్డి పోలీసులు**

**387.128 కిలోల భారీ గంజాయి సీజ్**

**ముగ్గురు నిందితులు అరెస్ట్ & రిమాండ్‌కు తరలింపు**

**జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర**



**కామారెడ్డి, జూన్ 21 (వుదయం ప్రతినిధి):**
సమాజ రక్షణే ధ్యేయంగా, ప్రజలు ముఖ్యంగా యువత భవిష్యత్తే శ్వాసగా కామారెడ్డి పోలీసులు అహర్నిశలు శ్రమిస్తున్నారు. జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలనకు ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు 'ఆపరేషన్ కవచ్' పేరుతో జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీలు, నాకాబందీలు, ప్రత్యేక నిఘా చర్యలు నిరంతరం కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో స్మగ్లర్లు ఎంత తెలివిగా ప్లాన్ మార్చి అక్రమ రవాణాకు పాల్పడినప్పటికీ.. పోలీసుల చాకచక్యం, కర్తవ్య దీక్ష ముందు వారి ఆటలు సాగవు అని ఈ సంఘటన నిదర్శనం. పోలీసుల పక్కా వ్యూహంతో సుమారు రెండు కోట్ల రూపాయాల విలువైన భారీ గంజాయి స్వాధీనమవ్వడమే కాకుండా, ముగ్గురు అంతర్రాష్ట్ర నిందితులు అరెస్ట్ చేశారు.కేసు వివరాల్లోకి వెళ్తే...... తేది 20-06-2026 న ఒడిశా రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల నుండి మహారాష్ట్ర రాష్ట్రంలోని నాసిక్ ప్రాంతానికి భారీ మొత్తంలో గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్నట్లు దేవునిపల్లి పోలీసులకు నమ్మదగిన సమాచారం అందింది. సమాచారం అందుకున్న వెంటనే జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర దిశానిర్దేశంలో పక్కా ప్లాన్‌తో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. కామారెడ్డి డిఎస్పీ మధుసూధన్ పర్యవేక్షణలో కామారెడ్డి రూరల్ సిఐ శ్రీధర్, దేవునిపల్లి ఎస్సై రంజిత్, బీబీపేట్ ఎస్ఐ కె. విజయ్, పిట్లం ఎస్ఐ బి. అంజనేయులు, మాచారెడ్డి ఎస్ఐ అనిల్, సదాశివనగర్ ఎస్ఐ పుష్పరాజ్, సిబ్బందితో కూడిన ఐదు ప్రత్యేక బృందాలు అప్రమత్తమై జిల్లా రహదారులను వాహనాల తనిఖీతో ప్రతీ వాహనంను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఇలా ఉండగా జాతీయ రహదారి- 44 పై క్యాసంపల్లి గ్రామ శివారులోని రాయల్ ధాబా సమీపంలో చేస్తున్న తనిఖీలలో సాయంత్రం 6 గం.ల సమయంలో అశోక్ లేలాండ్ బడా దోస్త్ వాహనం అనుమానస్పదముగా కనిపించింది. వెంటనే అప్రమత్తమై విచారించగా వాహనంలో ఉన్నవారి మాటలకు చేస్తున్న పనసపండ్ల వ్యాపారానికి, వాహనంలో ఎలాంటి అమరిక లేకుండా చిందరవందరగా పడవేసి ఉన్న పనస పండ్ల వరుస క్రమానికి పొంతన లేకపోవడముతో వాహనంను క్షుణ్ణంగా తనిఖీ చేయగా ఈ భారీ గంజాయి అక్రమ రవాణా బయటపడింది. ఒడిశా రాష్ట్రం నుండి మహారాష్ట్రలోని నాసిక్ కి వాహనం పైభాగంలో పనసపండ్లు ఉంచి ఎవరికి అనుమానం రాకుండా వాటి కింద సంచుల్లో భారీ మొత్తంలో నిషేధిత గంజాయిని అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించారు. వాహనంలో ఉన్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించగా వారు ఒడిశా రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల నుండి గంజాయిని సేకరించి మహారాష్ట్ర రాష్ట్రంలోని నాసిక్ ప్రాంతానికి అక్రమంగా తరలిస్తున్నట్లు అంగీకరించారు. అధిక లాభాలు పొందాలనే ఉద్దేశంతో గంజాయి అక్రమ రవాణాకు పాల్పడినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. పోలీసులు వాహనాన్ని తనిఖీ చేయగా మొత్తం 387.128 కిలోల గంజాయి లభ్యమైంది. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ. 1,93,56,400/-గా ఉంటుంది.అరెస్టు చేసి నిందితులు షేక్ కరిముల్లా నిజామాబాద్ జిల్లా, గైని సుభాష్ నిజామాబాద్ జిల్లా, షేక్ రహీమ్, నిజామాబాద్ జిల్లా వాసులుగా గుర్తించారు. వారి వద్ద నుండి 387.128 కిలోల గంజాయి, అశోక్ లేలాండ్ బడా దోస్త్ వాహనం, రెండు ఫోన్లు, నగదు రూ.500/-, పనసపండ్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో పరారీలో ఉన్న నిందితుల కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు కొనసాగుతోంది.

గంజాయి సరఫరా గొలుసు, ఆర్థిక లావాదేవీలు, ఈ అక్రమ రవాణా ముఠాలో పాల్గొన్న ఇతర వ్యక్తుల పాత్రపై పూర్తి స్థాయిలో దర్యాప్తు కొనసాగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర మాట్లాడుతూ, "మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగం యువత బంగారు భవిష్యత్తును నాశనం చేస్తుంది.

## దామెర జయలక్ష్మి ట్రస్ట్ ఆధ్వర్యం లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



**ధర్మపురి, జూన్ 21(వుదయం ప్రతినిధి):**
ఆరోగ్యమే మహాభాగ్యమనే సందేశంతో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఆదివారం అత్యంత వైభవంగా జరిగాయి.12వ అంత ర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని దామెర జయ లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ట్రస్ట్ చైర్మన్ దామెర రామ సుధాకర్ రావు పర్యవేక్షణలో జరిగిన ఈ వేడుకల్లో విద్యార్థులు, యువత, మహిళలతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా యోగాసనాలు వేశారు.ఈ సంద ర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రస్తుత యాంత్రిక జీవనంలో యోగా ఒక దివ్యౌషధమని కొని యాడారు. నిత్యం యోగా సాధన చేయడం ద్వారా శారీరక దృఢ త్వంతో పాటు మానసిక ప్రశాం తత చేకూరుతుందని, ఒత్తిడి లేని ఆరోగ్యవంతమైన జీవన విధానా న్ని అలవర్చుకోవచ్చని సూచించారు. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను భాగం చేసు కోవాలని పిలుపునిచ్చారు.కార్య క్రమాన్ని జయప్రదం చేసినందుకు గాను విద్యార్థులకు,ప్రజా ప్రతి ని ధులకు, స్థానిక ప్రజలకు ట్రస్ట్ నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు.

## రామకృష్ణాపూర్ లయన్స్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక..



**మంచిర్యాల/రామకృష్ణాపూర్/ జూన్ 21(వుదయం ప్రతినిధి)**
రామకృష్ణాపూర్ లయన్స్ క్లబ్ నూతన కమిటీని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రొసీడింగ్ ఆఫీసర్ రెక్కల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా నూలుగొండ సత్యం, కార్యదర్శి ఆశనవేణి సత్యనారాయణ, కోశాధికారి పిల్లి సతీష్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేస్తున్న సేవలను అభినందించారు. ముఖ్యంగా కరోనా సమయంలో క్లబ్ సభ్యులు ఐక్యంగా ఉండి కరోనా బారిన పడిన బాధితులకు విశిష్ట సేవలు అందించడం సంతోషదాయాకమన్నారు. నిరాధారణ పేద ప్రజలకు లయన్స్ క్లబ్ ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్సీ గుర్రాల చక్రధర్, జెడ్సీ జాడీ తిరుపతి, ప్రోగ్రాం చైర్మెన్ అరికోల్ల సంపత్, కో చైర్మన్ సుదర్శన్ గౌడ్, సభ్యులు తిరుపతి, శ్రీనివాస్, కృష్ణ, సమ్మయ్య, వెంకన్న, రాజేష్, వనం సత్యం, పొలం సత్యం, దేవందర్ రెడ్డి, ప్రకాష్, గణపతి పాల్గొన్నారు.

## నీట్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



**నిజామాబాద్, జూన్ 21 :**
కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ నిజామాబాద్ జిల్లాలో ఆదివారం నీట్ పరీక్షను సాఫీగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మికంగా తనిఖీ చేసి, నీట్ ఎగ్జామ్ నిర్వహణ తీరుతెన్నులను నిశితంగా పరిశీలించారు. అభ్యర్థుల హాజరు గురించి ఆరా తీశారు. సీ.సీ. కెమెరాలు పని చేస్తున్నాయా అన్నది గమనించిన కలెక్టర్, వాటి ఫుటేజీల ఆధారంగా నిర్ణీత సమయంలోనే ప్రశ్నా పత్రాలను తెరిచారా? లేదా? అన్నది నిర్ధారణ చేసుకున్నారు. బయో-మెట్రిక్ హాజరు సేకరణలో ఏమైనా ఇబ్బందులు తలెత్తాయా అని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. కాపీయింగ్, పేపర్ లీక్ కు అవకాశం లేకుండా పరీక్షా కేంద్రంలోని ఆయా గదుల వద్ద ఏర్పాటు చేసిన జామర్ లను, తాగునీటి వసతి, ప్రథమ చికిత్స వసతులతో కూడిన ఏ.ఎన్.ఎం బృందాలు అందుబాటులో ఉన్నారా లేదా అని గమనించారు. అభ్యర్థుల అడ్మిట్ కార్డు, ఆధార్ వంటి గుర్తింపు కార్డులతో సరిచూసుకున్న మీదటే, మెయిన్ ఎంట్రెన్స్ వద్ద ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేసి లోనికి అనుమతించడం జరిగిందని పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఎగ్జామ్ హాల్లోకి సెల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్, ఇతర ఎలక్ట్రానిక్ ఉపకరణాలకు అనుమతి లేనందున అభ్యర్థులను మెటల్ డిటెక్టర్లతో క్షుణ్ణంగా తనిఖీ చేశామన్నారు. కలెక్టర్ ఆయా పరీక్షా కేంద్రాల్లోని గదులను సందర్శిస్తూ, అభ్యర్థులకు అందుబాటులో ఉంచిన సదుపాయాలను గమనించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఎన్.టీ.ఏ నిర్దేశించిన నిబంధనలను తు.చ తప్పకుండా అమలు చేస్తూ, ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్ష జరిగేలా పర్యవేక్షణ చేయాలన్నారు. పరీక్ష సమయం ముగిసేంత వరకు ఎవరు కూడా బయటకు వెళ్లకుండా చూడాలని, ఆన్సర్ షీట్స్, ఎగ్జామ్ మెటీరియల్ స్ట్రాంగ్ రూమ్ కు చేరుకునే వరకు కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు. కాగా, జిల్లాలో నీట్ పరీక్షకు 86.55 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారని కలెక్టర్ తెలిపారు. మొత్తం 3459 మంది అభ్యర్థులకు గాను 2994 మంది పరీక్ష రాయగా, 465 మంది గైర్హాజరయ్యారని వివరించారు. జిల్లా యంత్రాంగం ముందస్తుగానే విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసిన నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో, సజావుగా నీట్ పరీక్షలు జరిగాయి. కట్టుదిట్టమైన పోలీసు భద్రత నడుమ ఆయా రూట్ల వారీగా ప్రశ్న పత్రాలు, ఇతరసామాగ్రిని పరీక్షా కేంద్రాలకు తరలించారు. అన్ని కేంద్రాల వద్ద 164 (బీ.ఎన్.ఎస్) నిషేధాజ్ఞలు అమలు చేస్తూ, జిరాక్స్ అందజేశారు.

## ఓటు హక్కుపై చైతన్యానికి 2కే రన్: కలెక్టర్



**ఆదిలాబాద్, జూన్ 21:**
స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపకల్పన లక్ష్యంగా చేపడుతున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు సోమవారం ఉదయం 6 గంటలకు ఆదిలాబాద్‌లో 2కే రన్ నిర్వహించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. స్వీప్ (SVEEP) కార్యక్రమం ఆధ్వర్యంలో నిర్వహించే ఈ 2కే రన్ స్థానిక ఇందిరా ప్రియదర్శిని స్టేడియం నుంచి ప్రారంభమై కలెక్టరేట్ చౌక్, ఎన్టీఆర్ చౌక్ మీదుగా తిరిగి స్టేడియానికి చేరుకుంటుందని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రాధాన్యతను తెలియజేయడం, ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలు, యువత, విద్యార్థులు, ప్రభుత్వ ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## కరీంనగర్ వన్ టౌన్ పరిధిలో పేకాట స్థావరంపై దాడి



**కరీంనగర్, జూన్ 21 (వుదయం ప్రతినిధి) :**
కరీంనగర్ నగరంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల కాపువాడలోని ఒక ప్రైవేట్ ఇంట్లో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న పేకాట (త్రీ కార్డ్స్) స్థావరంపై పోలీసులు మెరుపు దాడి నిర్వహించారు. ఈ దాడిలో బెట్టింగ్ రాయుళ్ల ఆట కట్టించి, భారీగా నగదు, వాహనాలను స్వాధీనం చేసుకున్నారు నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు కాపువాడలోని సదరు ప్రైవేట్ నివాసంపై దాడి చేశారు. డబ్బులు పణంగా పెట్టి జూదం ఆడుతున్న 12 మంది వ్యక్తులను అక్కడికక్కడే అదుపులోకి తీసుకున్నారు.జూదరుల నుండి రూ. 37,670/- నగదును స్వాధీనం చేసుకున్నారు.వారి వద్ద ఉన్న 12 మొబైల్ ఫోన్లను సీజ్ చేశారు.ఒక రెనాల్ట్ కారు, 3 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.అరెస్టయిన నిందితులతో పాటు స్వాధీనం చేసుకున్న నగదు, మొబైల్ ఫోన్లు మరియు వాహనాలను తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం కరీంనగర్ 1 టౌన్ పోలీస్ స్టేషన్‌కు అప్పగించడం జరిగింది. నగరంలో ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

# అభివృద్ధి ఏది? మంత్రి ప్రాతినిధ్య నియోజకవర్గంలో నరకప్రాయమైన రహదారులు!



**- వట్టిపల్లి మండలంలో దశాబ్దాలుగా మట్టి రోడ్లకే పరిమితమైన గ్రామ రవాణా**
**- నేటికీ బురద గుంతల్లోనే ప్రయాణం పాలకులు మారుతున్నా తీరని కష్టాలు**

**వట్టిపల్లి: జూన్ 21**
**(వుదయం ప్రతినిధి)**

(ప్రత్యేక కథనం):తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 15 ఏళ్లు కావస్తున్నా, కోరుకున్న అభివృద్ధి మాత్రం ఇప్పటికీ అందని ద్రాక్షగానే ఉంది. ముఖ్యంగా రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోని వట్టిపల్లి మండలంలో రహదారుల దుస్థితి చూస్తుంటే, అసలు అభివృద్ధి అంటే ఏమిటో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఎన్నికల సమయంలో కురిపించిన హామీలు, మంత్రుల ప్రకటనలు కేవలం కాగితాలకే పరిమితమవుతున్నాయని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. పాలకుల మార్పు.. కానీ అదే దుస్థితి గత బీఆర్ఎస్ (టిఆర్ఎస్) ప్రభుత్వ హయాంలో రహదారుల పరిస్థితిపై ప్రజలు తీవ్ర విమర్శలు చేశారు. అభివృద్ధిని విస్మరించారని గత పాలకులను ఎండగట్టిన జనం, ఇప్పుడు అదే పరిస్థితి కొనసాగుతుండటంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆనాడు కష్టాలు తీరతాయని ఆశించిన ప్రజలకు, నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ అదే మట్టి రోడ్లు, అదే గుంతల ప్రయాణం దర్శనమిస్తుండటం గమనార్హం.సన్నగిల్లుతున్న నమ్మకం.. మారుతున్న ప్రజల వాణికాంగ్రెస్ ప్రభుత్వంపై పెట్టుకున్న ఆశలు, నమ్మకం క్రమంగా సన్నగిల్లుతున్నాయని స్థానికులు బాహాటంగానే విమర్శిస్తున్నారు. నిరాశలో ప్రజలు: "గత ప్రభుత్వాన్ని తిట్టిపోసి అధికారంలోకి వచ్చిన వారు, కనీసం మా గ్రామాలకు వెళ్లే మార్గాలను కూడా బాగు చేయకపోవడం దారుణం" అని వట్టిపల్లి మండల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.హామీలకే పరిమితం: అభివృద్ధి చేస్తామని ఊదరగొట్టిన నాయకులు, క్షేత్రస్థాయిలో సమస్యలను విస్మరించడంపై ప్రజల్లో తీవ్ర అసహనం నెలకొంది. మార్పు కోసం ఓటు వేస్తే, దశాబ్ద కాలం నాటి అదే దుస్థితిని చూడాల్సి వస్తోందని వారు వాపోతున్నారు. అగమగోచరంగా గ్రామ రవాణావట్టిపల్లి మండలం పరిధిలోని నిర్జప్ల, గౌతపూర్ తదితర గ్రామాలకు వెళ్లాలంటే ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సి వస్తోంది. వర్షాకాలం వస్తే ఈ మట్టి రోడ్లు బురదమయంగా మారి, వాహనదారులు, విద్యార్థులు, రోగుల పరిస్థితి వర్ణనాతీతం. ఏళ్ల తరబడిగా మట్టి రోడ్ల మీదనే రాకపోకలు సాగిస్తున్నా, పాలకులకు మాత్రం స్పందన కరువైంది. తక్షణమే స్పందించాలిమంత్రి దామోదర్ రాజనర్సింహ తమ నియోజకవర్గంలోని వట్టిపల్లి మండలంపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. నీర్జప్లా, గౌతపూర్ వెళ్లే మార్గాలను వెంటనే తారు రోడ్లుగా మార్చాలని కోరుతున్నారు. ప్రభుత్వం స్పందించి, తక్షణమే నిధులు విడుదల చేయాలని, లేనిపక్షంలో ప్రభుత్వంపై నమ్మకం పూర్తిగా సన్నగిల్లుతుందని ప్రజలు హెచ్చరిస్తున్నారు.

ఇప్పటికైనా ప్రభుత్వం నిద్రలేస్తుందా? లేక రాజకీయ మార్పులు కేవలం అధికారాలకే పరిమితమా? అనేది వేచి చూడాలి.

# రైతుకు 'చేతిబాకీ'.. ప్రభుత్వానికేమో 'పబ్లిసిటీ' పిచ్చి!

**- ఎన్నికల బాండ్ పేపర్లు ఏమయ్యాయి? నిలదీసిన**
**- హనుమంతు నాయుడు వర్గం మీటర్లొస్తే సహించేది లేదు..**
**-అన్నదాత ఆగ్రహిస్తే ఆసనం కదులుతుంది!**
**-వ్యవసాయ పనిముట్ల లబ్ధిపై శ్వేతపత్రం పెట్టాలని డిమాండ్**

**గద్వాల జూన్ 21**
**(వుదయం బ్యూరో)**



ఎన్నికల వేళ ఆకాశమే హద్దుగా హామీల వర్షం కురిపించి, బాండ్ పేపర్లపై సంతకాలు చేసి అధికార పీఠాన్ని దక్కించుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. తీరా గద్దెనెక్కిన తర్వాత అన్నదాతలను నట్టేట ముంచిందని బీఆర్ఎస్ నాయకులు తీవ్రస్థాయిలో విమర్శించారు. గద్వాల నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్చార్జ్ బాసు హనుమంతు నాయుడు ఆదేశాల మేరకు ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు ప్రభుత్వ వైఫల్యాలపై ధ్వజమెత్తారు. అడుగడుగునా వంచనే..!రైతు సంక్షేమమే పరమావధిగా పనిచేస్తామన్న పాలకుల మాటలు , నీటిమూటలుగానే మిగిలిపోయాయని

బీఆర్ఎస్ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం నిరంతరాయంగా అందించిన పెట్టుబడి సాయాన్ని (రైతుబంధు) నిలిపివేసి, పంటలకు బోనస్ ఇవ్వకుండా కాలయాపన చేస్తూ రైతాంగాన్ని అప్పుల ఊబిలోకి నెడుతున్నారని మండిపడ్డారు. ఎరువుల కొరత, అస్తవ్యస్తమైన సాగునీటి సరఫరా, అప్రకటిత విద్యుత్ కోతలతో వ్యవసాయ రంగం కుదేలవుతోందని ఆరోపించారు.మీటర్లు పెడితే సహించం.. లబ్ధిపై శ్వేతపత్రం ఇవ్వాలి!"వ్యవసాయ మోటార్లకు మీటర్లు అమర్చేందుకు తెరవెనుక జరుగుతున్న ప్రయత్నాలు ముమ్మాటికీ రైతు వ్యతిరేక చర్యే. దీనిని రైతాంగం ఎప్పటికీ అంగీకరించదు. అలాగే, ట్రాక్టర్లు, వ్యవసాయ పనిముట్లు భారీగా ఇచ్చామని చెప్పుకుంటున్న ప్రభుత్వం.. ఏ పథకం కింద ఎంతమందికి లబ్ధి చేకూరిందో స్పష్టమైన వివరాలతో శ్వేతపత్రం విడుదల మండల నాయకత్వం ప్రచారాలకే పరిమితం..ప్రభుత్వాలు మనుగడ సాగించాల్సింది ప్రజాసంబంధాల (PR) ప్రచారాలతో కాదని, ప్రజా సంక్షేమ కార్యక్రమాల క్షేత్రస్థాయి అమలుతోనే ప్రజల విశ్వాసాన్ని చూరగొనగలరని నాయకులు హితవు పలికారు. రైతుల కష్టాలతో రాజకీయం చేస్తున్న పాలకులకు రాబోయే రోజుల్లో అన్నదాతలే సరైన రీతిలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు. రైతుల ఆత్మగౌరవాన్ని కాపాడుతూ, వారి సంక్షేమానికి నిరంతరం కట్టుబడి పనిచేసే ఏకైక శక్తి బీఆర్ఎస్ మాత్రమేనని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు అల్లపాడు ప్రతాప్, వెంకటేష్ నాయుడు, రాజారెడ్డి, లక్ష్మారెడ్డి, జాంపల్లి భరత్ సింహారెడ్డి, నరేష్, మాజీ ఎంపీటీసీ ఆంజనేయులు, అబ్రహం, దేవదాస్‌తో పాటు పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నార్లాపూర్‌కు ₹40 లక్షల నిధులు



**మెదక్ జిల్లా వుదయం**

నిజాంపేట మండలం మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు నార్లాపూర్ గ్రామానికి చెందిన వార్డు సభ్యులు బోయిని ప్రణయ్ కుమార్, నీలం సంజీవులు, వేముల మల్లేశం, పాపి పురుషోత్తం మర్యాదపూర్వకంగా కలిసి గ్రామ అభివృద్ధికి సంబంధించిన పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు.ఈ సందర్భంగా బోయిని ప్రణయ్ కుమార్ (వార్డు సభ్యులు & బీజేపీ యువ మోర్చా నిజాంపేట్ మండల ఇన్‌చార్జ్) ఆధ్వర్యంలో గ్రామ ప్రజల తరపున వినతిపత్రాన్ని సమర్పించారు.నార్లాపూర్ గ్రామంలో అత్యవసరంగా అవసరమైన సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం మరియు ఓపెన్ జిమ్ ఏర్పాటు కోసం మొత్తం ₹40 లక్షల నిధులను మంజూరు చేయాలని ఎంపీని కోరారు.వినతిపత్రాన్ని స్వీకరించిన ఎంపీ మాధవనేని రఘునందన్ రావు గ్రామ అభివృద్ధి పట్ల సానుకూలంగా స్పందిస్తూ, నార్లాపూర్ గ్రామానికి అవసరమైన సీసీ రోడ్లు, డ్రైనేజీలు మరియు ఓపెన్ జిమ్ ఏర్పాటుకు సుమారు ₹40 లక్షల నిధులను అతి త్వరలో మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

# వీరసేవ సమాజ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం

**- ముఖ్య అతిథిగా పాల్గొన్న తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి**

**తాండూర్**
**వుదయం ప్రతినిధి జూన్21:-**



స్థానిక వీరసేవ సమాజ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం వీరసేవ కళ్యాణమండపంలో ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తాండూరు నియోజకవర్గ శాసనసభ్యులు బుయ్యాని మనోహర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యుల చేత ఆయన ప్రమాణ స్వీకారం చేయించారు.సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ... సమాజ అభివృద్ధిలో వీరసేవ సమాజం పోషిస్తున్న పాత్ర అభినందనీయమన్నారు. కుల, మతాలకతీతంగా సమాజంలోని పేద, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి నూతన కార్యవర్గం కట్టుబడి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. సంఘం చేపట్టే సేవా కార్యక్రమాలకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. నాయకత్వం అంటే కేవలం పదవి కాదు, అదొక బాధ్యత. నూతన కార్యవర్గం ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, సమాజ సేవలో ముందుండాలిఅన్నారునూతనంగా బాధ్యతలు స్వీకరించిన వీరసేవ సమాజ అధ్యక్ష, తంబాకు చంద్రశేఖర్ కార్యదర్శు వాలి శాంత్ కుమార్ మాట్లాడుతూతమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, ఎమ్మెల్యే గారి మార్గదర్శకత్వంలో సమాజ సేవకు నిరంతరం శ్రమిస్తామని పేర్కొన్నారు. తమ పిలుపును అందుకొని కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి సంఘం తరపున శాలువా కప్పి, మెమెంటోతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో తాండూర్ మున్సిపల్ చైర్మన్ పట్లోళ్ల నీరజా బాల్రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల నరసింహులు శ్రీశైలం రెడ్డి కౌన్సిలర్లు రూప రుద్ర పాటిల్ సుప్రీత కరుణాకర్, అంతారం కిరణ్ వాలి వినోద్ కుమార్ అన్నారం దినేష్ కుమార్ జల్లు రోహిణి, కల్వ రంజలి, గౌరవ అతిథులు మఠం నీలకంఠయ్య స్వామి మడపతి చంద్రశేఖర్ స్వామి కిరణ్ కుమార్ స్వామి చంద్రకాంత్ స్వామి శివశంకర్ స్వామి బసన్న స్వామి ఆర్ బసవరాజ్, జొన్నల బసవరాజ్ గాజుల సిద్దేశ్వర్ కిరణ్ కుమార్ కాంగ్రెస్ బిజెపి టిఆర్ఎస్ పార్టీల నాయకులు వీరసేవ సమాజం ప్రముఖులు, ఉపాధ్యక్షులు శెట్టి భాస్కర్ సాయక్క కార్యదర్శి ఆడికి శశాంక్, కోశాధికారి కందనెల్లి ప్రకాష్ కార్యవర్గ సభ్యులు ఘనపూర్ శంకర్ వాలి శాంత కుమార్ లింగదల్లి రవికుమార్, మాత్రిక చంద్రకాంత్ అంబులం సంపత్ కుమార్ గద్ది కిరణ్ కుమార్ సడిగి భద్రప్ప, ఆర్ బసవరాజ్ బొబ్బిలి గౌరీ శంకర్

వివిధ సంఘాల నాయకులు, యువత మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# యోగ జీవితంలో భాగం కావాలి

**- మోదీ చొరవతో ప్రపంచ యోగా దినోత్సవం**

**నారాయణపేట జూన్ 21**
**(వుదయం ప్రతినిధి)**




ప్రతి ఒక్కరి జీవితంలో యోగా భాగం కావాలని యోగాతో మంచి ఆరోగ్యం సమకూరుతుందని ప్రధాన వక్తలు స్పష్టం చేశారు.అలాగే ప్రధాని నరేంద్రమోడీ చొరవతోనే ప్రపంచ యోగా దినోత్సవం ప్రతి దేశంలో జరుపుకుంటున్నారని అన్నారు.అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆదివారం నారాయణపేట లోని పతంజలి యోగా కేంద్రంలో జిల్లా యోగా అధ్యక్షుడు సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథు లుగా , బీజేపీ రాష్ట్ర నాయకులు నాగురావు నామాజీ , కుంగ్ ఫు అధ్యక్షుడు రఘువీర్ యాదవ్,జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్ , మున్సిపల్ చైర్మన్ కొండ శ్వేత , వైస్ చైర్మన్ మంజుల యోగా గురువులు ప్రజాప్రతి నిధులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో యోగా సాధన చేశారు .ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రపంచానికి భారతదేశం అందించిన అత్యంత గొప్ప ఆధ్యాత్మిక, సాంస్కృతిక, శాస్త్రీయ జీవన విధానం యోగా అని అన్నారు. వేల సంవత్సరాల క్రితమే భారతీయ ఋషులు మానవ సంక్షేమం కోసం అందించిన ఈ మహోన్నత సాధన నేడు ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మందికి ఆరోగ్యం, మానసిక ప్రశాంతత,ఆత్మవిశ్వాసాన్ని అంది స్తోందని పేర్కొన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చొరవతో 2014లో ఐక్యరాజ్యసమితి జూన్ 21ను అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించడం భారతదేశ ఆధ్యాత్మిక వైభవానికి ప్రపంచ గుర్తింపు లభించిన చారిత్రాత్మక ఘట్టమని అన్నారు. 2015 నుంచి ప్రపంచవ్యాప్తంగా యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తుండటం భారతదేశాన్ని విశ్వగురు స్థానానికి మరింత చేరువ చేస్తోందని తెలిపారు.యోగ అనేది కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదని,శరీరం-మనస్సు-ఆత్మలను సమన్వయం చేసే సంపూర్ణ జీవన విధానమని పేర్కొన్నారు. ఆధునిక జీవ నశైలిలో పెరుగుతున్న ఒత్తిడి, ఆందోళన, నిరాశ, కోపం, ద్వేషం వంటి ప్రతి కూల భావాలను తొలగించి ఆత్మశాంతి, మానసిక ప్రశాంతత, సానుకూల ఆలోచనల ను పెంపొందించడంలో యోగా కీలక పాత్ర పోషిస్తుం దని తెలిపారు.మధుమేహం, రక్తపోటు, గుండె సంబంధిత వ్యాధులు, ఊబకాయం వంటి జీవనశైలి వ్యాధులను నియంత్రించడంలో యోగా అత్యంత ప్రభావవంతమైన సాధనంగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందుతోందని అన్నారు. యోగా ద్వారా వ్యక్తిగత ఆరోగ్యం మాత్రమే కాకుండా కుటుంబ, సామాజి క,జాతీయ స్థాయిలో సాను కూల మార్పులు సాధ్యమ వుతాయని పేర్కొన్నారు. భారతీయ సంస్కృతి ప్రపం చానికి అందించిన వసుధైవ కుటుంబకం అనే భావన నేడు మరింత ప్రాసంగికంగా మారిందన్నారు. ప్రపంచమం తా ఒక కుటుంబమనే ఆలో చనతోనే శాంతి, సామర స్యం, మానవతా విలువలు వికసిస్తాయని, యోగా ఆ భావనను ఆచరణలో చూపించే మహత్తర సాధనమని వివరించారు.యుద్ధాలు, హింస, మానసిక అశాంతి పెరుగుతున్న ప్రస్తు త పరిస్థితుల్లో ప్రపంచానికి యోగా అత్యవసరమైందని, భారత దేశం అందించిన ఈ అమూల్యమైన సంపదను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. ప్రతి వ్యక్తి ప్రతిరోజూ కొంత సమయం యోగాకు కేటాయిస్తే ఆరోగ్య వంతమైన కుటుంబం, ఆరోగ్య వంతమైన సమాజం, ఆరోగ్యవంతమైన భారత్ నిర్మాణం సాధ్యమవు తుందని తెలిపారు.ఈ

కార్యక్రమంలో పాల్గొన్న పలువురు యోగా సాధకులు యోగ సాధన ద్వారా తమ ఆరోగ్యంలో వచ్చిన మార్పు లు, పొందిన ప్రయోజనాల ను స్వయంగా వివరించారు. ముఖ్యంగా 65 సంవత్సరాల వయస్సు గల పదవీ విరమ ణ పొందిన ఉపాధ్యాయుడు ప్రదర్శించిన యోగాసనాలు సభికులను విశేషంగా ఆకట్టు కుని అందరి ప్రశంసలు అందుకున్నాయి.అనంతరం యోగా గురువులు కుంగ్ ఫ్యూ విద్యార్థుల చేత వివిధ యోగాసనాలను ప్రదర్శిస్తూ, పాల్గొన్న వారితో యోగాభ్యాసం చేయించారు. యోగా సేవలను గుర్తిస్తూ గురువులను ఘనంగా సన్మానించారు. నిత్యం పతంజలి యోగా కేంద్రంలో యోగాభ్యాసం చేస్తున్న సాధ కులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

# విద్యార్థులకు విద్యతోపాటు క్రమశిక్షణ ఎంతో అవసరం....



**సర్పంచ్ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు కల్లూరి హనుమంతరావు....**

**వుదయం శివ్వంపేట, జూన్ 21...**

. విద్యార్థులకు విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ ఎంతో అవసరమని ఏదుల్లాపూర్ సర్పంచ్, సర్పంచ్ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు కల్లూరి హనుమంతరావు అన్నారు. ఆదివారం శివ్వంపేట మండలం ఏదుల్లాపూర్ గ్రామ పాఠశాలలో విద్యార్థులకు అక్షరభ్యాసం చేయించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పాఠశాల విద్య మంచి పునాదిలాంటిదని, బాగా చదివి భవిష్యత్తులో ఉన్నతస్థాయికి చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం, ఉపాధ్యాయులు, చిన్నారులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి:

**- జయశంకర్ సార్ స్ఫూర్తిని కొనసాగిస్తాం:**
**- తాండూరు శాసనసభ్యులు భుయాని మనోహర్ రెడ్డి**

**తాండూరు**
**వుదయం ప్రతినిధి జూన్21:-**



తెలంగాణ అస్తిత్వానికి, ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన తెలంగాణ సిద్ధాంతకర్త, ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి వేడుకలు ఆదివారం తాండూరు పట్టణంలోని ఇందిరా చౌక్ లోనీ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన్న తాండూరు ఎమ్మెల్యే బుయాని మనోహర్ రెడ్డితెలంగాణ రాష్ట్ర సాధనే ఊపిరిగా ప్రొఫెసర్ జయశంకర్ తన జీవితాన్ని గడిపారని కొనియాడారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని ఆరు దశాబ్దాల పాటు సజీవంగా ఉంచిన ఘనత ఆయనదేనని, ఆ మహనీయుడి త్యాగాన్ని తెలంగాణ సమాజం ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని పేర్కొన్నారు. జయశంకర్ సార్ ఉద్యమ స్ఫూర్తితోనే ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పట్లోళ్ల నీరజా బాల్రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల నర్సింలు, తాండూరు పట్టణ అధ్యక్షులు నాగరాజ్, కౌన్సిలర్లు వెంకటేష్, కర్ణం పురుషోత్తం రావు, అబ్దుల్ రావు అబ్దుల్ రజాక్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# నీట్ పునఃపరీక్ష సజావు

**- నాలుగు కేంద్రాల్లో ప్రశాంతంగా నిర్వహణ**
**- 987 మందికి గాను 877 మంది హాజరు.. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు**

**గద్వాల జూన్ 21 (వుదయం బ్యూరో)**



జోగులాంబ గద్వాల జిల్లాలో ఆదివారం నిర్వహించిన నీట్ పునఃపరీక్ష ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలతో పాటు బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన మొత్తం నాలుగు పరీక్షా కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు పరీక్షను సజావుగా నిర్వహించారు. జిల్లాలో మొత్తం 987 మంది అభ్యర్థులకు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా, 877 మంది పరీక్ష రాశారు. మరో 110 మంది గైర్హాజరైనట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు.అభ్యర్థులను ఉదయం 11 గంటల నుంచే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించగా, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5.15 గంటల వరకు పరీక్ష నిర్వహించారు. పోలీస్, రెవెన్యూ, విద్యాశాఖల సమన్వయంతో ప్రతి కేంద్రం వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి, పరీక్ష ప్రశాంతంగా జరిగేలా అన్ని చర్యలు చేపట్టారు. అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, విద్యుత్, వైద్య సేవలు తదితర మౌలిక సదుపాయాలను అందుబాటులో ఉంచినట్లు కలెక్టర్ తెలిపారు. నీట్ సిటీ కోఆర్డినేటర్ దేవేందర్ రెడ్డి, ముఖ్య పర్యవేక్షకులు, పరిశీలకులు, రెవెన్యూ, పోలీస్, మున్సిపల్ శాఖల అధికారులు పరీక్ష నిర్వహణలో పాల్గొన్నారు.

# విశ్వకర్మల నూతన కమిటి ఎన్నిక

**గద్వాల జూన్ 21**
**(వుదయం ప్రతినిధి)**



జోగులాంబ గద్వాల జిల్లా అడక్ కమిటి సభ్యులు నాగరాజు ఆధ్వర్యంలో విశ్వబ్రాహ్మణ కమ్యూనిటీ హాల్, గద్వాల నందు విశ్వకర్మల అభివృద్ధి కోసం గద్వాల పట్టణానికి సంబందించిన వివిధ కాలనీల కన్వీనర్లు, కోకన్వీనర్లు కలిసి గద్వాల పట్టణానికి నూతన విశ్వకర్మ సంఘాన్ని ఎన్నుకోవడం జరిగింది.పట్టణ అధ్యక్షునిగా వడ్లవీధి నరసింహాచారి(గాంధీ), ప్రధాన కార్యదర్శిగా భీంనగర్ రాంప్రసాద్, కోశాధికారిగా భీంనగర్ సూర్య నారాయణ, ఉపాధ్యక్షులుగా భీంనగర్ బసవరాజ్, సంయుక్త కార్యదర్శిగా బీరెల్లి రోడ్డు విశ్వంభర్, గౌరవ అధ్యక్షులుగా వడ్లవీది సత్యకుమార్, గౌరవ సలహాదారుగా పిల్లిగుండ్ల కాలని ఈశ్వరాచారి, మీడియా ఇంచార్జిగా 2వ రైల్వేగేట్ రామక్రిష్ణ, కార్యవర్గ సభ్యులుగా వడ్లవీది గురుస్వామి, భీంనగర్ బలరాం, వినాయకనగర్ ప్రదీప్, వడ్లవీది నర్సింహా చారి, బీరేల్లిరోడ్డు రాజేష్ ను ఎన్నుకోవడం జరిగింది. విశ్వకర్మల అభివృద్ధికోసం అందరం కలిసికట్టుగా పాటుపడదామని, విశ్వకర్మ ల హక్కులకోసం సంఘటితం కావాలసిన సమయం ఆసన్నమైందని నూతనంగా ఎన్నికైన ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విశ్వకర్మ కుటుంబ సభ్యులు సూర్యప్రకాశ్, వీరయ్య, సర్వేష్, వీరన్న, వీరేష్, రాఘవేంద్ర, ప్రభాకర్, నరేందర్, కుమార్, ఉరుకుంద్, రమణ, పూజారి వినోద్, బ్రహ్మయ్య, మదన్మోహన్, రాజాచారి, నారాయణ, ప్రసాద్, మోనయ్య, మొదలగు వారు హాజరై నూతన కమిటిని సన్మానించడం జరిగింది.

# సిద్దిపేటలో అట్టహాసంగా 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం

**- ముఖ్య అతిథిగా హాజరైన మెదక్ ఎంపీ రఘునందన్ రావు,**
**- జిల్లా కలెక్టర్ కె. హైమావతి**
**క్రికెట్ గ్రౌండ్‌లో వెయ్యి మందికి**
**-పైగా హాజరై యోగాసనాలు వేసిన విద్యార్థులు, ప్రజలు**
**- ప్రధాని మోదీ ప్రసంగం లైవ్ స్క్రీనింగ్ ప్రదర్శన**

**సిద్దిపేట, జూన్ 21**
**(వుదయం బ్యూరో)**



ఆయుష్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో, జిల్లా కలెక్టర్ కె. హైమావతి నేతృత్వంలో ఆదివారం ఉదయం సిద్దిపేట క్రికెట్ గ్రౌండ్‌లో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కలకత్తాలో నిర్వహించిన అంతర్జాతీయ యోగా వేడుకల్లో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాల్గొని దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించిన సందేశాన్ని ఈ సందర్భంగా ప్రత్యేక స్క్రీన్‌లపై లైవ్‌గా ప్రదర్శించారు. అనంతరం యోగా గురువులు సుమారు గంటపాటు హాజరైన వెయ్యి మందికి పైగా ప్రజలు, విద్యార్థులతో వివిధ యోగాసనాలు వేయించారు.ఈ సందర్భంగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ.. నిత్య యవ్వనంగా, ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ నిత్యం యోగా చేయాలని పిలుపునిచ్చారు. పని ఒత్తిడి ఎంత ఉన్నా, ఉదయం 5 గంటలకే నిద్ర లేచి యోగాను అలవాటు చేసుకోవాలని సూచించారు. ప్రఖ్యాత తత్వవేత్త అరిస్టాటిల్ చెప్పిన "స్ట్రాంగ్ మైండ్ ఇన్ స్ట్రాంగ్ బాడీ" (దృఢమైన శరీరంలోనే దృఢమైన మనస్సు ఉంటుంది) అనే మాటను ఆయన గుర్తు చేశారు. నిరంతరం సెల్‌ఫోన్లు చూడటం, శారీరక శ్రమ లేకపోవడం వల్ల చిన్నపిల్లల్లో ఒబేసిటీ (స్థూలకాయం) పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. పిల్లలను ఫోన్లకు దూరంగా ఉంచి యోగా వైపు మళ్లించాలని కోరారు. 75 ఏళ్ల వయసులోనూ ప్రధాని నరేంద్ర మోదీ అంత దృఢంగా ఉన్నారంటే దానికి నిత్యం యోగా చేయడం, సాత్విక ఆహారం తీసుకోవడమే కారణమని కొనియాడారు. జిల్లా కలెక్టర్ కె. హైమావతి మాట్లాడుతూ మన పూర్వీకులు, ఋషులు భారత దేశానికి అందించిన అత్యంత ప్రాచీన ఆరోగ్య వరం యోగా అని అన్నారు.నేను ప్రతిరోజూ ఒక గంట పాటు తప్పకుండా యోగా చేస్తాను. మీరంతా కూడా యోగాను దినచర్యగా మార్చుకోవాలి. ఏదో రొటీన్‌గా కాకుండా, ఇష్టపడి యోగా అభ్యసించాలి. యోగాతో పాటు సాత్వికాహారం తీసుకుంటే శరీరం, మనస్సు, ఆత్మ ఉత్తేజితమవుతాయి అన్నారు.ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా యోగాకు విపరీతమైన ఆదరణ లభిస్తోందని, యోగా పుట్టినిల్లయిన మన దేశంలో ప్రజలందరికీ దీనిపై అవగాహన కల్పించేందుకే జిల్లాలో ఇంత భారీ ఎత్తున ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని ఆమె తెలిపారు. ఈ గ్రాండ్ సక్సెస్ వేడుకలో యోగా డే నోడల్ అధికారి (ఆయుష్) డాక్టర్ ఉమాదేవి, సిద్దిపేట ఆర్డీఓ సదానందం, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, ఎన్‌సీసీ క్యాడెట్లు, పాఠశాలల విద్యార్థులు మరియు పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని యోగాసనాలు వేశారు.

# గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఆవుల రాజిరెడ్డి.....



**వుదయం న్యూస్**
**శివంపేట జూన్ 21.....**

మెదక్ జిల్లా శివంపేట మండల పరిధిలోని పలు గోమారం. చిన్న గొట్టిముక్కుల. రత్నాపూర్. గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి విచ్చేసి . ఆయన చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేశారు. అనంతరం ఆయన లబ్ధిదారులతో మాట్లాడి వారి కుటుంబ పరిస్థితులను తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామాల అభివృద్ధి. ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి. మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాధవరెడ్డి. మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫుల్ మామిడి నవీన్ గుప్తా. సుధీర్ రెడ్డి. సర్పంచ్. గౌరవ సభ్యులు. వివిధ గ్రామాల నుంచి విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్. లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ దవాఖానా పేదోడి దేవాలయం: ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

**తాండూరు**
**వుదయం ప్రతినిధి జూన్21:-**



తాండూరుప్రభుత్వ ఆసుపత్రులు పేద ప్రజల పాలిటి దేవాలయాలు" అని తాండూరు నియోజకవర్గ శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. తాండూరు పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రితో పాటు మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని ఆయన ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేసి, పరిశీలించారు .ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వివిధ వార్డులను సందర్శించి, రోగులకు అందుతున్న వైద్య సేవలను, వసతులను ఆయన అడిగి తెలుసుకున్నారు.పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయికి ధీటుగా నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆసుపత్రి వైద్యులను, సిబ్బందిని ఆదేశించారు. మాతా శిశు కేంద్రంలో గర్భిణులు, బాలింతలకు అందుతున్న పౌష్టికాహారం , మందుల లభ్యత, పారిశుద్ధ్య నిర్వహణను నిశితంగా పరిశీలించారు.

సమయపాలన తప్పనిసరి విధుల్లో నిర్లక్ష్యం వహించకుండా, వైద్యులు, సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ రోగులకు అండగా నిలవాలని స్పష్టం చేశారు.ప్రభుత్వ ఆసుపత్రుల బలోపేతానికి, రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్, వినోద్ కుమార్ తాండూరు మున్సిపల్ చైర్మన్ నీరజ బాల్రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు స్థానిక ప్రజాప్రతినిధులు మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# యోగా దినోత్సవంలో ఎమ్మెల్యే మనోహర్

**తాండూరు**
**వుదయం ప్రతినిధి జూన్21:-**

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని విలియం మూన్ మైదానంలో. ఆదివారం యోగా దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. పతంజలి యోగా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సామూహిక యోగా సాధన కార్యక్రమంలో స్థానిక తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పట్టణ ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఉత్సాహంగా యోగాసనాలు వేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... మానసిక ప్రశాంతతకు, శారీరక దృఢత్వానికి యోగా ఒక అద్భుతమైన మార్గమని కొనియాడారు. నేటి ఉరుకుల పరుగుల జీవితంలో ప్రతి ఒక్కరూ ఒత్తిడిని జయించి ఆరోగ్యంగా ఉండటానికి నిత్యం యోగాను తమ జీవనశైలిలో భాగం చేసుకోవాలని పిలు

రోజు చేసే ప్రక్రియ కాదు, అది నిరంతర ఆరోగ్య సాధన. తాండూరు నియోజకవర్గ ప్రజలందరూ ఆరోగ్యకరమైన జీవనాన్ని సాగించాలని ఆకాంక్షిస్తున్నాను అన్నారుఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ నీరజా బాల్ రెడ్డి, పతంజలి యోగా సమితి ప్రతినిధులు ప్రవీణ్ కుమార్, లక్ష్మణ్, వివిధ విభాగాల అధికారులు, పట్టణ ప్రముఖులు, మహిళలు మరియు పెద్ద సంఖ్యలో యోగా ప్రేమికులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ‘యోగా’లో ఈ పొరపాట్లు చేస్తున్నారా?

మానసిక ఒత్తిడి, టెన్షన్ల నుంచి విముక్తి లభిస్తే బాగుండు.. అనిపిస్తోందా? అలసిన శరీరాన్ని పునరుత్తేజితం చేసుకోవాలనుకుంటున్నారా? వీటిని ఏకకాలంలో పొందాలంటే యోగా చేయాల్సిందే అంటున్నారు నిపుణులు. అయితే యోగాసనాల వల్ల పూర్తి ఫలితం పొందాలంటే.. చేసే క్రమంలో

ముందుగా వార్మప్ చేస్తాం. యోగాసనాలు చేసే క్రమంలోనూ ఇది తప్పనిసరి అంటున్నారు నిపుణులు. కానీ కొందరు మాత్రం ఈ విషయాన్ని నిర్లక్ష్యం చేస్తూ నేరుగా యోగాసనాల్లోకి దిగిపోతారు. దీంతో ఆసనాలు వేయడానికి శరీరం అంతగా సహకరించదు. ఫలితంగా యోగా చేయడం కష్టతరమై



ఎలాంటి పొరపాట్లు దొర్లకుండా జాగ్రత్తపడడమూ ముఖ్యమే అంటున్నారు. కానీ కొంతమంది మాత్రం అవగాహన లోపంతోనో లేదంటే నిర్లక్ష్యంతోనో యోగా చేసేటప్పుడు కొన్ని చిన్న చిన్న పొరపాట్లు చేస్తుంటారు. తద్వారా యోగా చేసిన ఫలితం దక్కకుండా పోతుంది. మరి యోగా చేసే క్రమంలో ఎలాంటి పొరపాట్లు చేయకూడదో ‘అంతర్జాతీయ యోగా దినోత్సవం’ సందర్భంగా తెలుసుకుందాం రండి.. ఎలాంటి అవగాహన, శిక్షణ లేకుండా కొంతమంది ఇంట్లోనే



స్వయంగా ఆసనాలు వేస్తుంటారు. కానీ ఇలా చేయడం మంచి పద్ధతి కాదు.. ఎందుకంటే ఆసనాలను వేయాల్సిన రీతిలో వేయకపోతే కండరాలు, నాడులపై ఒత్తిడి పడి ఆయా భాగాల్లో నొప్పి వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి నిపుణుల ఆధ్వర్యంలో క్షుణ్ణంగా నేర్చుకున్న తర్వాతే యోగాసనాలు సాధన చేయడం మంచిది. వ్యాయామాలు చేసే క్రమంలో

నెమ్మదిగా దానిపై ఆసక్తి తగ్గే అవకాశం కూడా ఉంటుంది. కాబట్టి యోగా చేయడానికి అరగంట ముందు నుంచే దానికోసం తగిన వార్మప్ చేయడం తప్పనిసరి. ఫలితంగా యోగాసనాలకు శరీరం ఫ్లెక్సిబుల్‌గా తయారు కావడంతో పాటు.. దానిపై శ్రద్ధ పెరిగి మరింత మెరుగైన ఫలితం పొందచ్చు. యోగాసనాలు చేసేటప్పుడు ఎంత నెమ్మదిగా, ఆసక్తితో చేస్తే అంత చక్కటి ఫలితం దక్కుతుంది. అలాకాకుండా సమయం మించిపోతోందనో లేదంటే తక్కువ సమయంలోనే అన్ని ఆసనాలు కవర్ చేసేయాలనో.. ఆదరాబాదరాగా ఆసనాల్ని పూర్తి చేయడం వల్ల మీరు ఇన్ని రోజులు పడిన శ్రమంతా వృథా అయిపోతుంది. పైగా ఇలా చేయడం వల్ల గాయాలయ్యే ప్రమాదం ఎక్కువ. కాబట్టి ఆసనాలు వేసే క్రమంలో ఎంత నెమ్మదిగా, ఆస్వాదిస్తూ చేస్తే అంత మంచిది అంటున్నారు నిపుణులు. అలాగే ఒక ఆసనం పూర్తయిన తర్వాత వెంటనే మరో ఆసనం ప్రయత్నించకుండా శరీరంలోని కండరాలకు, మనసుకు కాస్త విశ్రాంతినివ్వడం ఉత్తమం. ఫలితంగా ఆ తర్వాత చేసే ఆసనం మరింత పర్‌ఫెక్ట్‌గా వస్తుంది.. యోగా మీద శ్రద్ధ, ఆసక్తి కూడా రెట్టింపవుతాయి అంటున్నారు. ప్రారంభ దశలోనే కఠినతరమైన ఆసనాలు ప్రయత్నిస్తుంటారు కొందరు. దీనివల్ల ఒక్కోసారి అతి కష్టంగా అనిపించి అసలు యోగా అంటేనే విముఖత ఏర్పడే అవకాశం ఉంటుంది. అందుకే యోగాసనాలు వేయడం ప్రారంభించినప్పటి నుంచి కనీసం 45 రోజుల వరకు సులభతరమైన ఆసనాలు వేయడమే మంచిదని సూచిస్తున్నారు నిపుణులు. వ్యాయామానికి ఎలాగైతే సౌకర్యంగా ఉండే దుస్తులు ధరిస్తారో.. యోగాకు కూడా సౌకర్యంగా, వాతావరణానికి తగ్గట్లుగా ఉండే దుస్తుల్ని ధరించడం మంచిది. అయితే ఈ క్రమంలో దుస్తులు మరీ బిగుతుగా, మరీ వదులుగా ఉండకుండా జాగ్రత్తపడాలి. గుండె సంబంధిత సమస్యలు, ఇతర ఆరోగ్య సమస్యలున్న వారు నిపుణుల పర్యవేక్షణలో వారు సూచించిన సులభతరమైన ఆసనాల్ని మాత్రమే సాధన చేయడం మంచిది.



# చక్కని ఆరోగ్యం

## నీరు తక్కువగా తాగితే కిడ్నీపై ఒత్తిడి..



శరీరానికి సరిపడా నీరు తాగడం ఆరోగ్యానికి చాలా అవసరం. ఎందుకంటే నీరు శరీరంలోని అన్ని అవయవాల పనితీరును సక్రమంగా నిర్వహించడంలో సహాయపడుతుంది. అంతేకాకుండా జీర్ణక్రియ మెరుగుపడటం, శరీర ఉష్ణోగ్రత నియంత్రణ, వ్యర్థ పదార్థాలను బయటకు పంపడం, మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడడంలో నీరు ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. తగినంత నీరు తాగకపోతే మూత్రపిండాల పనితీరు ప్రభావితం అవుతుంది. అలాగే అనేక ఆరోగ్య సమస్యలు రావచ్చని నిపుణులు చెబుతున్నారు. ఆరోగ్య నిపుణులు తెలిపిన సమాచారం ప్రకారం.. నీరు తక్కువగా తాగితే మూత్రంలో

బ్యాక్టీరియా పేరుకుపోయే అవకాశం ఉంటుంది. ఇది మూత్ర నాళాల ఇన్ఫెక్షన్ (UTI) వచ్చే ప్రమాదాన్ని పెంచుతుంది. మూత్ర మార్గం ద్వారా హానికరమైన బ్యాక్టీరియాను బయటకు పంపేందుకు నీరు చాలా అవసరం. నీరు తక్కువగా తాగడం వల్ల మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడే అవకాశం కూడా పెరుగుతుంది. శరీరం డీహైడ్రేషన్‌కు గురైతే జీర్ణరసాల ఉత్పత్తి తగ్గుతుంది. దీని వల్ల గ్యాస్ట్రిటిస్, అల్సర్ వంటి సమస్యలు రావచ్చు. అలాగే మలబద్ధకం సమస్య కూడా తలెత్తవచ్చు. అంతేకాకుండా చర్మ సమస్యలు కూడా రావచ్చు. తామర, సోరియాసిస్ వంటి సమస్యలతో పాటు చర్మం పొడిబారడం, దురద వంటి సమస్యలు కనిపిస్తాయి. నీటి కొరత మెదడు పనితీరుపై కూడా ప్రభావం చూపుతుంది. మెదడుకు రక్తప్రసరణ, ఆక్సిజన్ సరఫరా తగ్గడంతో తలనొప్పి రావచ్చు. అలాగే నోటిలో బ్యాక్టీరియా పెరిగి నోటి దుర్వాసన సమస్య కూడా ఎక్కువవుతుంది.

## 30 సెకన్ల రివర్స్ వాక్.. ఫిట్‌నెస్‌కు కొత్త ఫార్ములా!



సాధారణంగా మనం ముందుకు నడుస్తాం. అయితే ముందుకు నడిచే బదులు, జాగ్రత్తగా వెనుక దిశగా అడుగులు వేస్తూ నడవడాన్ని ‘రెట్రో వాకింగ్’ అంటారు. మొదట్లో ఇది కాస్త విచిత్రంగా లేదా అసౌకర్యంగా అనిపించినా, క్రమంగా అలవాటు చేసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా రోజూ ఉదయం కేవలం 30 సెకన్ల పాటు వెనక్కి నడవడం ద్వారా శరీరం, మెదడు రెండూ చురుకుగా మారుతాయని నిపుణులు సూచిస్తున్నారు. వెనక్కి నడిచేటప్పుడు శరీరం సమతుల్యతను కాపాడుకోవడానికి ఎక్కువగా శ్రమిస్తుంది. దీంతో శరీర నియంత్రణ మెరుగుపడటంతో పాటు, వయసు పెరిగే కొద్దీ తూలిపడే ప్రమాదం కూడా తగ్గుతుంది. రెట్రో వాకింగ్‌లో తొడల ముందు భాగం (క్వాడ్రిసెప్స్), వెనుక భాగం (హ్యామ్‌స్ట్రింగ్స్), పిక్కలు, కోర్ కండరాలు ఎక్కువగా పనిచేస్తాయి. దీంతో కాళ్ల బలం పెరుగుతుంది. ఫిజియోథెరపీ చికిత్సల్లో మోకాళ్ల నొప్పి ఉన్నవారికి వెనక్కి నడవాలని సూచిస్తుంటారు. ఎందుకంటే ఇది మోకాళ్లపై పడే ఒత్తిడిని తగ్గించి, కదలికలను మెరుగుపరుస్తుంది. వెనక్కి నడవడానికి సాధారణ నడక కంటే ఎక్కువ శ్రమ అవసరం. దీంతో గుండె స్పందన వేగం పెరిగి, తక్కువ సమయంలోనే ఎక్కువ కేలరీలు ఖర్చవుతాయి. దీంతో బరువు నియంత్రణతో పాటు శారీరక దృఢత్వం మెరుగుపడటానికి కూడా ఇది దోహదపడుతుంది. వెనక్కి నడవడం మెదడుకు ఒక ప్రత్యేక వ్యాయామంలా పనిచేస్తుంది. సమతుల్యత, దిశలను గుర్తించేందుకు మెదడు ఎక్కువగా పనిచేయాల్సి రావడంతో ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, ప్రతిస్పందన సామర్థ్యం మెరుగుపడతాయి. ఎక్కువసేపు కూర్చోవడం, మొబైల్ లేదా కంప్యూటర్ వినియోగం వల్ల శరీర భంగిమ దెబ్బతింటుంది. వెనక్కి నడవడం వల్ల వెన్నెముకకు మద్దతు ఇచ్చే కండరాలు బలపడి, నిటారుగా నిలబడేందుకు సహాయపడుతుంది. ఉదయాన్నే కొద్దిసేపు వెనక్కి నడవడం వల్ల శరీరంలోని కండరాలు ఉత్తేజితమై రక్తప్రసరణ మెరుగుపడుతుంది. దీంతో రోజంతా ఉత్సాహంగా ఉండేందుకు సహాయపడుతుంది. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, రెట్రో వాకింగ్ ప్రయోజనాలను పొందడానికి ఎక్కువసేపు చేయాల్సిన అవసరం లేదు. ప్రారంభంలో కేవలం 30 సెకన్ల పాటు సురక్షితమైన ప్రదేశంలో వెనక్కి నడవడం ద్వారా కూడా మంచి ఫలితాలు కనిపించవచ్చు. తర్వాత క్రమంగా సమయాన్ని పెంచుకోవచ్చు.

## చెమట ఎక్కువ పడుతుందా?

మెనోపాజ్ దశలో ఉన్న చాలామంది మహిళలకు ఉన్నట్లుండి చెమటలు పట్టడం సహజమే. దీనికి ప్రధాన కారణం శరీరంలో ఈస్ట్రోజన్ స్థాయిలు గణనీయంగా పడిపోవడమే. ఈ హార్మోన్ మార్పులు మెదడులోని శరీర ఉష్ణోగ్రతను నియంత్రించే ‘హైపోథాలమస్’ వ్యవస్థను ప్రభావితం



చేస్తాయి, దీనివల్ల శరీరం వేడెక్కినట్లు అనిపించి, చల్లబరచడానికి చెమటలు పడతాయి. ఈ పరిస్థితి మీకూ ఎదురైతే. జీవనశైలిలో కొన్ని మార్పులు చేసుకోవడం తప్పనిసరి. తగినన్ని నీళ్లు, సమతులాహారం తీసుకోండి. వేడి పానీయాలు, కారం, కెఫీన్ వంటివాటికి దూరంగా ఉండండి. అప్పుడే మీ శరీరం హైడ్రేటెడ్‌గా ఉంటుంది. అలానే

యోగా, ధ్యానం వంటివి చేయడం అలవాటుగా చేసుకోవాలి. అప్పుడే అవి ఒత్తిడిని తగ్గించి, హార్మోన్ల సమతుల్యతకు తోడ్పడతాయి. అయినప్పటికీ సమస్య తీవ్రంగా ఉందనిపిస్తే... వైద్యులను సంప్రదించడం తప్పనిసరి. వారు మీ పరిస్థితి ఆధారంగా హార్మోన్ రిప్లేస్‌మెంట్ థెరపీనో లేక మరో చికిత్సనో సూచిస్తారు.

## చేతులు పొడిబారకుండా..!

రోజూ ఇంట్లో చేసే వివిధ పనుల కారణంగా చేతులు నీళ్లలో నాని మరింత పొడిగా తయారవుతాయి. ఫలితంగా దురద, మంట పుట్టడం, అలర్జీలు.. వంటి సమస్యలొచ్చే అవకాశం ఉంటుంది. మరి, వీటి నుంచి బయటపడాలంటే ఇంట్లో లభించే కొన్ని పదార్థాలతో స్క్రబ్స్ తయారు

ముక్కను ఓట్‌మీల్ పొడిలో అద్దాలి. దాంతో చేతిపై, మణికట్టుపై పదిహేను నిమిషాల పాటు మర్దన చేయాలి. ఆపై మరో టొమాటో ముక్కను ఇంతకుముందులాగే ఓట్‌మీల్ పొడిలో ముంచి మరో చేతిపై రుద్దుకోవాలి. తర్వాత చల్లటి నీటితో కడిగేసుకుంటే సరి. రెండు టేబుల్‌స్పూన్ల చక్కెరలో ఐదారు చుక్కల విటమిన్ ‘ఇ’ నూనె వేసి బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని చేతులు, మణికట్టుపై అప్లై చేసి రెండు నిమిషాల పాటు మృదువుగా రుద్దుకోవాలి. ఆ తర్వాత గోరువెచ్చటి నీటితో కడిగేసుకోవాలి. విటమిన్ ‘ఇ’ డ్యామేజ్



చేసుకొని వాడితే ఫలితం ఉంటుందంటున్నారు సౌందర్య నిపుణులు. టేబుల్‌స్పూన్ ఓట్‌మీల్ పొడి, అర టేబుల్‌స్పూన్ కొబ్బరి నూనె.. ఈ రెండింటినీ బాగా కలుపుకొని చేతులు, మణికట్టుపై మాస్క్‌లా అప్లై చేసుకోవాలి. పావుగంట పాటు అలాగే ఉంచుకొని ఆపై గోరువెచ్చటి నీటితో కడిగేసుకుంటే సరిపోతుంది. ఓట్‌మీల్ చర్మానికి తేమనందించి కోమలంగా మార్చుతుందంటున్నారు. ఓట్ మీల్ పొడిని ఇలా కూడా ఉపయోగించుకోవచ్చు. ఒక టొమాటోను రెండు ముక్కలుగా చేసి.. ఒక

అయిన చర్మాన్ని రిపేర్ చేసి తిరిగి ప్రకాశవంతంగా మార్చుతుందట. టేబుల్‌స్పూన్ కొబ్బరి నూనె, టేబుల్‌స్పూన్ తేనె, పావు కప్పు చక్కెర, పావు కప్పు ఉప్పు, కొన్ని చుక్కల నిమ్మరసం.. వీటన్నింటినీ ఒక గిన్నెలో తీసుకొని బాగా కలుపుకోవాలి. ఇలా తయారైన స్క్రబ్‌ని గాలి చొరబడని జార్‌లో నిల్వ చేసుకోవచ్చు. రోజూ కొద్దిగా ఈ స్క్రబ్ మిశ్రమాన్ని తీసుకొని చేతులకు, మణికట్టుపై నిమిషం పాటు రుద్దుకొని, గోరువెచ్చటి నీటితో శుభ్రం చేసుకుంటే చక్కటి ఫలితం ఉంటుందంటున్నారు నిపుణులు. ఇంట్లో లభించే పండ్లతోనే అప్పటికప్పుడు స్క్రబ్స్ తయారుచేసుకొని ఉపయోగించచ్చు. ఉదాహరణకు ఇంట్లో బాగా పండిన అరటి పండ్ల ముక్కలు లేదంటే పండ్ల తొక్కల్ని కూడా ఉపయోగించచ్చు. వీటిని చక్కెరలో అద్ది.. దాంతో చేతుల్ని స్క్రబ్ చేసుకోవచ్చు.

## హాయిగా నిద్ర పట్టాలంటే..!

రాత్రి ఎంత త్వరగా పడుకున్నామన్నది కాదు... ఎంత ప్రశాంతంగా నిద్రపోయామన్నదే ముఖ్యం కదా! మనకు మంచి నిద్ర పట్టడంలో పరుపు, దిండ్లతోపాటు మనం కప్పుకొనే దుప్పటి కూడా కీలకపాత్ర పోషిస్తుందంటున్నారు వస్త్ర నిపుణులు. సాధారణంగా మనం కప్పుకొనే బ్లాంకెట్స్ ఎంత బరువుగా ఉంటే అంత వెచ్చదనాన్ని ఇస్తాయని అనుకుంటాం. కానీ, అసలైన సౌకర్యం దాని టాగ్ (థర్మల్ ఓవరాల్ గ్రేడ్) పైనే ఆధారపడి ఉంటుందట. ఇది ఎంత ఎక్కువ ఉంటే అంత వెచ్చదనాన్ని ఇస్తుందట. అందుకే మన శరీరతత్వాన్ని బట్టే బ్లాంకెట్‌ని ఎంచుకోమంటున్నారు నిపుణులు. ఎక్కువ చెమటలు పడతాయనుకుంటే ఉన్ని లేదా కాటన్ వాటిని ఎంచుకోవాలట. ఇవి శరీర ఉష్ణోగ్రతల్ని బ్యాలెన్స్ చేస్తూ వేసవిలో



చల్లగా... శీతకాలంలో వెచ్చగా ఉంచుతాయి. ఒకవేళ ఇంట్లో పిల్లలకూ, పెద్దవాళ్లకూ అలర్జీ సమస్యలుంటే... మైక్రోఫైబర్‌తో చేసిన బ్లాంకెట్స్‌నే వాడమని చెబుతున్నారు. వీటిని వాషింగ్ మెషీన్‌లోనూ తేలిగ్గా ఉతుక్కోవచ్చు. మిగిలిన వాటితో పోలిస్తే బ్యాక్టీరియా చేరే అవకాశం కూడా తక్కువేనట.

## రోజుకో పూట చపాతీ!



బరువు తగ్గాలనుకునే వారు ప్రతి విషయంలోనూ ప్రత్యామ్నాయాల్ని వెతుక్కుంటుంటారు. రాత్రుళ్లు అన్నం మానేసి చపాతీ తీసుకోవడం కూడా ఇలాంటిదే! అయితే రాత్రి భోజనంలో చపాతీని భాగం చేసుకోవడం వల్ల బరువు తగ్గడంతో పాటు మరెన్నో ఆరోగ్య ప్రయోజనాల్ని సొంతం చేసుకోవచ్చని చెబుతున్నారు నిపుణులు. మరి, చపాతీలో దాగున్న ఆ ఆరోగ్య రహస్యాలేంటో తెలుసుకుందాం రండి..

చపాతీని పోషకాల సమ్మేళనంగా పేర్కొంటున్నారు నిపుణులు. ఇందులో ‘బి’, ‘ఇ’ విటమిన్లతో పాటు కాపర్, జింక్, అయొడిన్, మాంగనీస్, సిలికాన్, పొటాషియం, క్యాల్షియం.. వంటి ఖనిజాలు లభిస్తాయి. అంటే.. ఇవన్నీ రోజువారీ శరీరానికి



కావాల్సిన పోషకాలను కొద్ది మొత్తాల్లో భర్తీ చేస్తాయన్నమాట! చపాతీలో ఉండే సంక్లిష్ట కార్బోహైడ్రేట్లు శరీరానికి శక్తిని అందిస్తాయి. తద్వారా రోజంతా ఉత్సాహంగా ఉండచ్చు. చపాతీల్లో ఉండే జింక్, ఇతర ఖనిజాలు చర్మ ఆరోగ్యాన్ని పెంపొందించడంలో సహకరిస్తాయంటున్నారు నిపుణులు. ఇందులో ఉండే పీచు జీర్ణవ్యవస్థకూ మంచిదే! అజీర్తి, గ్యాస్, మలబద్ధకం.. వంటి జీర్ణ సంబంధిత సమస్యలున్న వారు నిపుణుల సలహా మేరకు చపాతీని ఆహారంలో భాగం చేసుకోవడం ఉత్తమం.

గుండె ఆరోగ్యానికీ చపాతీ మేలు చేస్తుందట! ఇందుకు దీనిలో అతి తక్కువ కొవ్వులుండడమే కారణమంటున్నారు నిపుణులు. చపాతీ ఆరోగ్యానికి మంచిదే కదా అని ఎక్కువ నూనె, నెయ్యితో చేసుకోవడం వల్ల శరీరంలో అనవసర కొవ్వులు చేరతాయంటున్నారు నిపుణులు. అందుకే వీలైనంత తక్కువ నెయ్యి/నూనెను వాడడం మంచిదంటున్నారు. అసలు ఈ రెండూ ఉపయోగించకుండా పుల్కా చేసుకొని తింటే మరీ మంచిదట! బయట దొరికే గోధుమపిండిలో మైదా కలిసే అవకాశం ఉంటుంది. కాబట్టి ముడిగోధుమలు తీసుకొని స్వయంగా పట్టించుకొని ఆ పిండితో చపాతీ చేసుకుంటే మంచిది. చపాతీకి జతగా రోజూ పప్పు, బంగాళాదుంప కర్రీ అని కాకుండా అన్ని రకాల కాయగూరలతో చేసిన కూరలు తీసుకోవడం వల్ల పోషకాలన్నీ శరీరానికి అందుతాయంటున్నారు నిపుణులు. బీన్స్, క్యారట్ ముక్కలు, పాలకూర.. వంటి వాటిని ఉడికించి.. గోధుమ పిండి కలిపేటప్పుడు అందులో వేసి చపాతీ చేసుకుంటే అటు రుచికి రుచి.. ఇటు ఆరోగ్యానికి ఆరోగ్యం సొంతం చేసుకోవచ్చట. గోధుమపిండికి రాగి పిండి, సోయాబీన్ పిండి, చిరుధాన్యాలతో తయారుచేసిన పిండి.. వంటివి కూడా కలుపుకొని చపాతీ తయారుచేసుకోవచ్చు. లేదంటే బయట దొరికే మల్టీగ్రెయిన్ పిండిని కూడా వాడుకోవచ్చు. అయితే అందులో మైదా 0%గా ఉండాలన్న విషయం గుర్తుపెట్టుకోవాలి. ఈ విషయం లేబుల్ చూస్తే అర్థమవుతుందని చెబుతున్నారు నిపుణులు.

## భారత విపణిలోకి నొవార్టిస్ ప్లూవిక్టో




ప్రొస్టేట్ క్యాన్సర్ చికిత్స కోసం వినియోగించే రెడియోలిగాండ్ థెరపీ ప్లూవిక్టోను నొవార్టిస్ భారత మార్కెట్లోకి విడుదల చేసింది. దేశవ్యాప్తంగా ఏటా 2.5 లక్షల మంది ప్రొస్టేట్ క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయని ఈ సందర్భంగా సంస్థ పేర్కొంది. ఆరోగ్యకరమైన కణాలకు హాని కలగకుండా, కచ్చితత్వంతో నేరుగా క్యాన్సర్ కణాలనే లక్ష్యంగా చేసుకొని ఈ ఔషధం పనిచేస్తుందని పేర్కొంది. తమకు భారత్ అత్యంత ప్రాధాన్య మార్కెట్ అని నొవార్టిస్ ఆసియా పసిఫిక్ రీజియన్ హెడ్ జుడిత్ లవ్ తెలిపారు.




# ఎన్ఎస్ఈ ఐపీఓ.. ఇవీ తెలుసుకోవాల్సిందే..

నియంత్రణ మార్పులు, సాంకేతిక వైఫల్యాలు, సైబర్ దాడులు, ఏఐ సంబంధిత నష్టాలు, వీటికి తోడు డెరివేటివ్స్ ట్రేడింగ్ ఆదాయాలపై గణనీయంగా ఆధారపడటం వంటివి తమ ఆర్థిక పని తీరు, వ్యాపార కార్యకలాపాలను ప్రభావితం చేయొచ్చని నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) హెచ్చరించింది. ఇటీవల దాఖలు చేసిన ఐపీఓ ముసాయిదా పత్రాల్లో (డీఆర్‌హెచ్‌పీ) పలు విషయాలను ప్రస్తావించింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో తమ నిర్వహణ ఆదాయంలో లావాదేవీల రుసుముల వాటా 78.65 శాతంగా ఉందని పేర్కొంది. ఇందులో కేవలం ఆప్షన్స్ ట్రేడింగ్ నుంచే మొత్తం నిర్వహణ ఆదాయంలో 60.22 శాతం లభించిందని తెలిపింది. ఈక్విటీ డెరివేటివ్స్ ఫ్రేమ్‌వర్క్‌ను బలోపేతం చేయడానికి మార్కెట్ల నియంత్రణాధికార సంస్థ సెబీ ఇటీవల ప్రవేశపెట్టిన నియంత్రణ చర్యలు.. క్యాష్, డెరివేటివ్స్ విభాగాల్లో ట్రేడింగ్ కార్యకలాపాలు మందగించడానికి ఇప్పటికే దారి తీశాయని, ఫలితంగా 2025-26లో ట్రేడింగ్ రాబడి తగ్గిందని ఎక్స్ఛేంజ్ పేర్కొంది. నిబంధనలను మరింత కఠినతరం చేయడం, లావాదేవీల పన్నులు పెంచడం, మదుపర్ల ప్రాధాన్యతల్లో మార్పులు, ప్రత్యామ్నాయ అసెట్ క్లాసెస్ వైపు వారు మళ్లడం వంటివి ట్రేడింగ్ పరిణామాలు, లాభదాయకతపై ప్రతికూల ప్రభావం చూపవచ్చని ఎన్ఎస్ఈ హెచ్చరించింది. సెబీ నిరంతర పర్యవేక్షణ, తనిఖీలు, అమలు చర్యలకు లోబడి ఉండటం వంటి విస్తృతమైన నియంత్రణపరమైన రిస్క్‌లను కూడా ఎక్స్ఛేంజ్ ఎత్తి చూపింది. కార్యకలాపాలు, పాలన, సాంకేతికత, నిబంధనల పాటింపునకు సంబంధించిన విషయాలపై సెబీ నుంచి తమకు




షోకాజ్ నోటీసులు, హెచ్చరిక లేఖలు, లోపాల లేఖలు, సలహా కమ్యూనికేషన్లు అందినట్లు ఎన్ఎస్ఈ వెల్లడించింది. ట్రేడింగ్ యాక్సెస్ పాయింట్ (టీఏపీ) ఆర్కిటెక్చర్, నెట్‌వర్క్ కనెక్టివిటీకి సంబంధించిన విచారణల విషయంలో 2024 అక్టోబరులో రూ.643 కోట్లకు పైగా చెల్లించడంతో పాటు ఇటీవల తాము గణనీయమైన పరిష్కార ఖర్చులను భరించామని స్టాక్ ఎక్స్ఛేంజ్ తెలిపింది. నియంత్రణ తనిఖీ ఫలితాలకు సంబంధించి ఒక పరిష్కార ఉత్తర్వు కింద 2025 జులైలో రూ.40.35 కోట్లు కూడా చెల్లించినట్లు పేర్కొంది. కో-లొకేషన్, డార్క్ ఫైబర్ వ్యవహారాలకు సంబంధించిన వాటితో పాటు న్యాయపరమైన, నియంత్రణపరమైన ప్రక్రియలు ఇంకా పరిష్కారం కాలేదని, వీటివల్ల తమ ప్రతిష్ఠ, ఆర్థిక పరంగా ప్రభావాలు పడే అవకాశం ఉందని ఎన్ఎస్ఈ పేర్కొంది. ట్రేడింగ్ పూర్తిగా ఎలక్ట్రానిక్ పద్ధతిలో జరుగుతున్నందున.. టెక్నాలజీ వైఫల్యాలు, సైబర్ సెక్యూరిటీ సంఘటలను కీలక కార్యాచరణపరమైన నష్టాలుగా ఎక్స్ఛేంజ్ గుర్తించింది. 2021 ఫిబ్రవరిలో జరిగిన ఒక సంఘటనను ఎక్స్ఛేంజ్ ఈ సందర్భంగా ప్రస్తావించింది. ఆ సంఘటనలో కీలకమైన నష్ట భయ నిర్వహణ, క్లియరింగ్, సెటిల్‌మెంట్, సర్వైలెన్స్ సిస్టమ్‌లపై సాంకేతిక సమస్యల ప్రభావం పడటంతో, అన్ని విభాగాల్లో 5 గంటలకు పైగా ట్రేడింగ్ నిలిచిపోయింది.

## బ్యాంక్ ఖాతాలు, యూపీఐ లావాదేవీలపై ప్రభావం ఉండదు

డిజిటల్ వాలెట్లు ఎలా పని చేస్తాయనే దానిపై కొంత మంది వినియోగదార్లకు పంపిన నోటిఫికేషన్లు గందరగోళానికి దారి తీయడంతో, ఫోన్‌పే వివరణ ఇచ్చింది. ఇన్‌యాక్టివ్‌గా ఉన్న ఫోన్‌పే వాలెట్లపై విధించే నిష్క్రియా రుసుములు వినియోగదార్ల అనుసంధానిత బ్యాంకు ఖాతాలు లేదా యూపీఐ లావాదేవీలపై ఎలాంటి ప్రభావం చూపవని పేర్కొంది. ప్రీపెయిడ్ చెల్లింపు సాధనమైన (పీపీఐ) ఫోన్‌పే వాలెట్‌కు మాత్రమే ఇవి వర్తిస్తాయని తెలిపింది. ఫోన్‌పే ఖాతా, యూపీఐ ఖాతా, ఫోన్‌పే వాలెట్ అన్నీ ఒకటేనని వినియోగదార్లలో ఉన్న సాధారణ అపోహ వల్లే ఈ గందరగోళం ఏర్పడిందని తెలిపింది. వాస్తవానికి ఇవి స్వతంత్రంగా పని చేస్తాయని, వేర్వేరు నిబంధనలకు లోబడి ఉంటాయని వెల్లడించింది. వినియోగదార్ల వాలెట్ బ్యాలెన్స్ సరిపోనప్పుడు, వారి బ్యాంక్ ఖాతాల నుంచి నిష్క్రియా రుసుములను వసూలు చేయొచ్చా అనేది యూజర్లలో ఒక ప్రధాన ఆందోళనగా ఉందని పేర్కొంది. లింక్ చేసిన బ్యాంక్ ఖాతాల నుంచి లేదా యూపీఐ ద్వారా ఎలాంటి మొత్తాలూ మినహాయించమని, అలాగే వాలెట్ బ్యాలెన్స్ నెగెటివ్‌గా మారదని ఫోన్‌పే తెలిపింది.




## నవీ ముంబయి నుంచి అబుధాబికి ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ తొలి విమానం




కొత్తగా నిర్మించిన నవీ ముంబయి విమానాశ్రయం నుంచి అబుధాబికి ఎయిరిండియా గ్రూప్‌నకు చెందిన ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ జులై 15న అంతర్జాతీయ విమాన సర్వీసును ప్రారంభించనుంది. ఈ తొలి విమానానికి బుకింగ్‌లను త్వరలో ప్రారంభించే అవకాశం ఉంది. నవీ ముంబయి అంతర్జాతీయ విమానాశ్రయం లిమిటెడ్ (ఎన్ఎంఐఏఎల్) సీఈఓ బి.వి.జె.కె.శర్మ మీడియాతో మాట్లాడుతూ, జులై 15 నుంచి ప్రయాణికుల, సరకు రవాణా సేవల కోసం విమానాశ్రయం అంతర్జాతీయ కార్యకలాపాలను ప్రారంభించాలని చూస్తున్నట్లు తెలిపారు. అదానీ గ్రూప్ యాజమాన్యంలోని నవీ ముంబయి విమానాశ్రయంలో, మహారాష్ట్ర ప్రభుత్వ పట్టణ ప్రణాళిక, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ అయిన సిడ్కో కూడా 26 శాతం వాటాను కలిగి ఉంది. గత ఏడాది అక్టోబరులో ప్రధాని నరేంద్ర మోదీ దీన్ని లాంఛనంగా ప్రారంభించారు. 2025 డిసెంబరు 25న దేశీయ వాణిజ్య కార్యకలాపాలను ఇక్కడ ప్రారంభించారు.

## ఏఐని మరింత వాడేస్తాం..క్వెస్‌కార్ప్ నివేదిక

పాలనా వ్యవహారాలు, కార్యకలాపాల్లో కృత్రిమ మేధ (ఏఐ) వినియోగాన్ని పెంచాలని భారత కంపెనీలు కోరుకుంటున్నాయని ఓ నివేదిక తెలిపింది. ఏఐ నిపుణుల నియామక ధోరణి ప్రయోగ దశ నుంచి అమలు దిశగా మళ్లుతోందనే విషయాన్ని ఇది తెలియజేస్తోందని పేర్కొంది. కంపెనీలు తమ ప్రధాన వ్యాపార కార్యకలాపాల్లో ఏఐ సొల్యూషన్లను అమలు చేయగలిగే, నిర్వహించగలిగే, అనుసంధానించగలిగే నిపుణులను ఎక్కువగా కోరుకుంటున్నాయని పేర్కొంది. 3.5 లక్షల ఉద్యోగ ప్రకటనల ఆధారంగా క్వెస్‌కార్ప్ ఈ నివేదికను రూపొందించింది. దీని ప్రకారం.. భారత్‌లో సుమారు 9,20,000 మంది ఏఐ వృత్తి నిపుణులు ఉన్నారు. వీరిలో 2,57,000 మంది కీలక ఏఐ బాధ్యతల్లో ఉండగా; 6,63,000 మంది ఏఐ ఎంబెడెడ్ రోల్స్‌ను నిర్వహిస్తున్నారు. ఉద్యోగ స్వరూపంలో వ్యత్యాసాలు ఉన్నట్లు కూడా నివేదిక గుర్తించింది. పునర్వినియోగ ఇంటర్నల్ ఏఐ ప్లాట్‌ఫామ్‌లు, ఎంటర్‌ప్రైజ్ ఇంటిగ్రేషన్, గవర్నెన్స్ కోసం గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌లు (జీసీసీలు) నియామకాలు చేపడుతుండగా... క్లయింట్ ప్రోగ్రామ్‌ల్లో ఏఐని వాడేందుకు ఐటీ సేవల సంస్థలు నియామకాలు చేపడుతున్నాయి. ఫైనాన్స్, రిస్క్, ఆపరేషన్స్, కస్టమర్ ఎక్స్‌పీరియన్స్, ఉద్యోగుల సిస్టమ్‌లకు ఏఐని అనుసంధానించేందుకు సంస్థలు ఎంపిక ఆధారంగా నియామకాలు చేపడుతున్నాయని నివేదిక తెలిపింది. 3.5 లక్షల యాక్టివ్ ఉద్యోగ ప్రకటనల్లో సుమారు 66-68% మేర గిరాకీ కోర్ ఏఐ రోల్స్‌కు ఉండగా.. 32-34% వరకు డిమాండు ఏఐ-ఎంబెడెడ్ రోల్స్‌కు ఉందని వెల్లడించింది. అయితే ఈ గిరాకీ నిష్పత్తి సప్లయ్ బేస్‌కు విరుద్ధంగా ఉందని, మొత్తం 9,20,00 మంది ఉద్యోగులలో 72-74 శాతం మంది ఏఐ ఎంబెడెడ్ రోల్స్‌లో ఉండగా.. కేవలం 26-28 శాతం మంది మాత్రమే కోర్ ఏఐ రోల్స్‌లో పనిచేస్తున్నారని నివేదిక తెలిపింది. ఏఐ వృద్ధికి మూడు విభిన్న చోదకాలు..: 'ఏఐ వృద్ధికి మూడు విభిన్న చోదక శక్తులు అవతరించినట్లు మా అధ్యయనంలో తేలింది. జీసీసీలు పునర్వినియోగ ఏఐ ప్లాట్‌ఫామ్‌లు, గవర్నెన్స్ సామర్థ్యాలను నిర్మిస్తున్నాయి. ఐటీ సర్వీసెస్ పెద్దయెత్తున ఏఐ విస్తరణను పారిశ్రామికీకరిస్తున్నాయి. ఇక సంస్థలు ఏఐని నేరుగా వ్యాపార కార్యకలాపాల్లో, నిర్ణయ ప్రక్రియల కోసం వాడుతున్నాయి. ఇవన్నీ కలిసి ప్రయోగాల కంటే అమలు సామర్థ్యానికే ఎక్కువ ప్రాధాన్యం ఉన్న ఒక కొత్త నైపుణ్య వ్యవస్థను సృష్టిస్తున్నాయ'ని క్వెస్‌కార్ప్ ఐటీ స్టాఫింగ్ సీఈఓ కపిల్ జోషి అన్నారు. ప్రస్తుతం భారత్‌లోని ఏఐ సిబ్బందిలో 70 శాతం మందికి పైగా సంప్రదాయ ఏఐ నిపుణుల పరిధి వర్తించని రోల్స్‌లో ఉన్నారని తెలిపారు. అదే సమయంలో మొత్తం ఏఐ గిరాకీలో దాదాపు మూడింట ఒక వంతు ఆపరేషన్స్, కస్టమర్ సర్వీస్, మార్కెటింగ్ ఫైనాన్స్, గవర్నెన్స్, వర్క్‌ఫోర్స్ మేనేజ్‌మెంట్ లాంటి వ్యాపార విభాగాల నుంచి వస్తోందని ఆయన అన్నారు.







## లంకకు చుక్కలు చూపిన భారత బ్యాటర్లు



క్రికెట్ సంచలనం వైభవ్ సూర్యవంశీ విధ్వంసకర ఇన్నింగ్స్‌తో భారత్ భారీ స్కోర్ సాధించింది. భారత్-ఎ, శ్రీలంక-ఎ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో 9 వికెట్లు కోల్పోయి 377 పరుగులు చేసింది. సూర్యవంశీ కేవలం 29 బంతుల్లో 94 పరుగులు చేశాడు. ప్రియాంశ్‌తో కలిసి తొలి వికెట్‌కు కేవలం 53 బంతుల్లో 132 పరుగులు జోడించాడు. ఓపెనర్ ప్రియాంశ్ (39) ఔటైన తర్వాత తిలక్ వర్మ-రుతురాజ్ జోడీ నిలకడగా మరో 84 పరుగుల భాగస్వామ్యాన్ని నిర్మించింది. రుతురాజ్ (40), కెప్టెన్ తిలక్ వర్మ (67), కుమార్ కుశాగ్ర (36) భారత ఇన్నింగ్స్‌ను నడిపించారు. చివర్లో విప్రాజ్ నిమ్ 20 బంతుల్లో 27, అనుకూల్ రాయ్ 15 బంతుల్లో 39 పరుగులు చేయడంతో భారత్ స్కోర్ 377కు చేరింది. తొమ్మిదో వికెట్‌కు అనుకూల్ రాయ్-యశ్‌ఠాకూర్ 16 బంతుల్లో 43 పరుగులు జోడించడం విశేషం. శ్రీలంక జట్టులో మధులన్, ఫెర్నాండో, వనుజ సహన్ రెండేసి వికెట్లు పడగొట్టారు. ఇక షిరాజ్, సహన్ అరాచ్చిగే, సముదాయ ఒక్కో వికెట్ చొప్పున సాధించారు.

## రోహిత్ వైఫల్యం చాలా మంది కోరుకుంటున్నారు: కైఫ్




వన్డే ప్రపంచకప్ సమీపిస్తున్న కొద్దీ రోహిత్ భవితవ్యంపై చర్చ తీవ్రమతోంది. ఈ క్రమంలో హిట్‌మ్యాన్‌కు మద్దతుగా మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ గళం విప్పాడు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఓ ఆసక్తికర పోస్టు చేశాడు. రోహిత్ వైఫల్యాన్ని చాలా మంది ఎందుకు కోరుకుంటున్నారంటూ నిలదీశాడు. "రోహిత్ శర్మ విఫలం కావాలని చాలా మంది ఎందుకు కోరుకుంటున్నారో నాకు అర్థం కావడంలేదు. కానీ, ఈ సవాల్‌ను హిట్‌మ్యాన్ ధైర్యంగా స్వీకరించిన తీరు అభినందనీయం. అతడు ఛాంపియన్స్ ట్రోఫీలో టీమ్ ఇండియాను ముందుండి నడిపించాడు. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ సిరీస్‌ల్లో మంచి స్కోర్లు చేశాడు. ఈ సిరీస్‌లో చివరి మ్యాచ్‌లో 79 రన్స్ సాధించాడు. అతడు చాలా తక్కువగా స్వల్పస్కోర్లకు అవుటయ్యాడు. కేవలం వాటి ఆధారంగా అతడి ఆటను నిర్ణయించలేము. ఓ క్రికెట్ ఫ్యాన్‌గా 2027 ప్రపంచకప్ వరకు ఈ ఫామ్‌ను కొనసాగించాలని కోరుకుంటున్నాను. భారత్‌కు రోహిత్-విరాట్ అనుభం చాలా అవసరం" అని కైఫ్ రాసుకొచ్చాడు. అఫ్గాన్‌తో మ్యాచ్ ముగిసిన తర్వాత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ రోహిత్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఇంగ్లాండ్ సిరీస్‌కు కోహ్లి అందుబాటులో ఉంటే.. గిల్ ఓపెనింగ్ వెళితే అతడితో పాటు రోహిత్ లేదా జైస్వాల్‌లో ఎవరు ఉంటారన్న ప్రశ్న ఎదురైంది. దీనికి గిల్ స్పందిస్తూ.."ఇది చాలా మంచి చిక్కే. అందరూ ఫిట్‌నెస్‌తో ఉండి జట్టుకు అందుబాటులో ఉంటే.. అత్యుత్తమ 11 మంది తుది జట్టులో ఉంటారు. స్క్వాడ్‌ను రానున్న రోజుల్లో ప్రకటించనున్నారు. ఇక జైస్వాల్ అంది వచ్చిన అవకాశాలను బాగా వాడుకొంటున్నాడు. అతడో అద్భుత ఆటగాడు. ఈ సిరీస్‌లో కోహ్లి లేకపోవడంతో అతడికి అవకాశం వచ్చింది. కొన్ని మ్యాచుల్లో ఆడి రాణించాడు. అతడు ఇదే ఆటతీరును కొనసాగిస్తాడని ఆశిస్తున్నా" అని పేర్కొన్నారు.

## ఇంగ్లాండ్ పర్యటనకు భారత్ వన్డే జట్టు ఇదే..




ఇంగ్లాండ్ (IND vs ENG) పర్యటనకు సంబంధించి టీమ్ ఇండియా అప్‌డేటడ్ వన్డే జట్టును బీసీసీఐ (BCCI) ప్రకటించింది. అలాగే ఐర్లాండ్‌తో జరగబోయే రెండు టీ20ల సిరీస్‌కు కూడా అప్‌డేటడ్ జట్టు వివరాలు వెల్లడించింది.

ఇంగ్లాండ్ పర్యటనకు భారత జట్టు: శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్, ఇషాన్ కిషన్, వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్, నితీశ్ కుమార్ రెడ్డి, కుల్‌దీప్ యాదవ్, జస్‌ప్రీత్ బుమ్రా, ప్రసిద్ధ్ కృష్ణ, హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్, గుర్నూర్ బ్రార్. విరాట్ కోహ్లి ఎంపిక అతడి ఫిట్‌నెస్‌పై ఆధారపడి ఉంటుందని బీసీసీఐ తెలిపింది. ఐపీఎల్ ఫైనల్ సందర్భంగా విరాట్ కాలు విషయంలో అసౌకర్యానికి గురై.. వికెట్ల మధ్య పరుగు తీయడానికి ఇబ్బందిపడ్డాడు. ప్రస్తుతం విరాట్ రిహాబిలిటేషన్ కొనసాగుతోందని, త్వరలో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌లో రిపోర్ట్ చేస్తాడని సమాచారం. టూర్‌కి క్లియరెన్స్ జారీ చేసే అవకాశం ఉంది.

ఐర్లాండ్ పర్యటనకు టీమ్ ఇండియా : శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్) సంజూ శాంసన్ (WK), ఇషాన్ కిషన్ (WK), తిలక్ వర్మ (వైస్ కెప్టెన్), శివమ్ దూబే, అభిషేక్ శర్మ, నితీశ్ కుమార్ రెడ్డి, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, రవి బిష్ణోయ్, హర్షిత్ రాణా, అర్షదీప్ సింగ్, ప్రిన్స్ యాదవ్, వైభవ్ సూర్యవంశీ, ప్రసిద్ధ్ కృష్ణ ఐపీఎల్ టోర్నీ ఆడుతూ గాయపడ్డ మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ఇప్పుడు ఐర్లాండ్ టూర్‌కు పూర్తిగా దూరమయ్యాడు. ప్రస్తుతం అతను కోలుకుంటున్నాడని బీసీసీఐ తెలిపింది.

## ఆరు వికెట్లు కోల్పోయిన శ్రీలంక ఎ



ఇండియా ఎ తో జరుగుతున్న ముక్కోణపు సిరీస్ ఫైనల్‌లో శ్రీలంక ఎ ఆరు వికెట్లు కోల్పోయింది. తొలి ముగ్గురు బ్యాటర్లు అవిష్క ఫెర్నాండో (3), నిరోషన్ డిక్వెల్లా (25), నువనిదు ఫెర్నాండో (21)ని యశ్ ఠాకూర్ ఔట్ చేశాడు. నాలుగో స్థానంలో వచ్చిన సదీర సమరవిక్రమ (52; 44 బంతుల్లో) అర్ధ శతకం చేసి వెనుదిరిగాడు. ఇతడిని అశోక్ శర్మ వెనక్కి పంపాడు. విప్రాజ్ నిగమ్ బౌలింగ్‌లో రవిందు ఫెర్నాండో (19).. తిలక్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. సహన్ అరచ్చిగే (34)ని తిలక్ వర్మ వెనక్కి పంపాడు. 26 ఓవర్లకు శ్రీలంక స్కోరు 184/6. వనుజ సహన్ (16), విజయకాంత్ వియాస్కాంత్ (2) క్రీజులో ఉన్నారు. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ ఎ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 377 పరుగులు చేసింది.

## చిన్నోడిని కవ్వించిన లంక..

శ్రీలంక-ఎ జట్టుతో జరుగుతున్న ఫైనల్ మ్యాచ్‌లో భారత్-ఎ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ (Vibhav suryavanshi) విధ్వంసం సృష్టించాడు. బంతి అందుకోవడానికి బౌలర్లు భయపడే రీతిలో ఆడాడు. కేవలం 11 బంతుల్లో అర్ధశతకం పూర్తి చేసి లిస్ట్-ఎ క్రికెట్‌లో ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీ రికార్డు సాధించాడు. అతడు బ్యాటింగ్ చేస్తున్న సమయంలో బంతి అత్యధిక సమయం బౌండరీ బయటే ఉందంటే అతిశయోక్తి కాదు. షిరాజ్ వేసిన మూడో ఓవర్లో 3 సిక్స్‌లు, 2 ఫోర్లుతో ఏకంగా 26 పరుగులు పిండాడు. కేవలం 29 బంతుల్లో 324 స్ట్రైక్ రేట్‌తో 94 పరుగులు సాధించాడు. అయితే, సహన్ బౌలింగ్‌లో 8.5వ బంతికి వియస్కాంత్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్‌కు చేరాడు. శతకం ముందు ఔటయ్యాడని ఫ్యాన్స్ బాధపడ్డా.. శ్రీలంకను ఆదిలోనే బలమైన దెబ్బకొట్టాడు. అతడి (Vibhav suryavanshi) ఇన్నింగ్స్‌లో 10 ఫోర్లు, 8 సిక్సర్లు ఉన్నాయంటే విధ్వంసాన్ని అర్థం చేసుకోవచ్చు. మరోవైపు ప్రియాంశ్ 39 పరుగులు చేసి దుల్జ్ బౌలింగ్‌లో వియస్కాంత్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరుకొన్నాడు. ప్రస్తుతం క్రీజులో తిలక్, రుతురాజ్ ఉన్నారు. భారత్-ఎ 10 ఓవర్లు ముగిసే సరికి రెండు వికెట్ల నష్టానికి 140 పరుగులు చేసింది.






## మంచి సినిమాకు ఎప్పుడూ స్పేస్ ఉంటుంది: డైరెక్టర్ చిదంబరం

**వుదయం సినిమా** గ్రాండియర్ ఫిలిం మేకింగ్ కు మారుపేరైన కేవీఎన్ ప్రొడక్షన్స్, తెస్పియన్ ఫిలింస్ సంయుక్తంగా నిర్మించిన మూవీ "బాలన్ ది బాయ్". ఈ చిత్రానికి "ఆవేశం" ఫేమ్ డైరెక్టర్ జితూ మాధవన్ అందించిన స్క్రిప్ట్ తో "మంజుమ్మెల్ బాయ్స్" చిత్ర దర్శకుడు చిదంబరం దర్శకత్వం వహించారు. వెంకట్ కె నారాయణ, శైలజా దేశాయి ఫెన్ నిర్మాతలుగా వ్యవహరించారు. ఇటీవలే ఈ సినిమా హిం దీ తో పాటు మలయాళం, తెలుగు, కన్నడ, తమిళంలో ప్రేక్షకుల ముందుకు వచ్చి ఘన విజయాన్ని సొంతం చేసుకుంది. "బాలన్ ది బాయ్" సినిమాను రెండు తెలుగు రాష్ట్రాల్లో అన్నపూర్ణ స్టూడియోస్ సంస్థ డిస్ట్రిబ్యూట్ చేసింది. ఈ సినిమా విజయవంతంగా ప్రదర్శితమవుతున్న నేపథ్యంలో చిత్ర బృందం హైదరాబాద్ లో సక్సెస్ మీట్ నిర్వహించారు.



# 26న రీ రిలీజ్ కు సిద్ధమైన "ఒక్కడు"



**వుదయం:** సుమంత్ ఆర్ట్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై ఎమ్మెస్ రాజు గారు నిర్మాతగా ప్రముఖ దర్శకుడు గుణశేఖర్ దర్శకత్వంలో 2003లో మహేష్ బాబు హీరోగా ప్రేక్షకులకు ముందుకు వచ్చిన చిత్రం ఒక్కడు. సుమారు 23 సంవత్సరాల తర్వాత ఆంధ్ర, తెలంగాణతో పాటు భారతదేశవ్యాప్తంగా 4Kలో తెలుగులో విడుదలవుతుంది. మహేష్ బాబు కమర్షియల్ యాస్పెక్ట్స్ లో కర్నూలు కొండారెడ్డి బురుజు అంటే ఒక్కడు సినిమా అన్నట్లు ఒక మార్క్ సృష్టించి ఇండస్ట్రీ అంతా షేక్ చేసే విధంగా అద్భుతమైన విజయం సాధించిన ఈ చిత్రం రాధా మాధవి ఫిలిం డిస్ట్రిబ్యూటర్స్ సమర్పణలో రామ కృష్ణ గారిచే జూన్ 26వ రీ రిలీజ్ కానుంది. గుణ శేఖర్ కెరియర్ లో అలాగే మహేష్ బాబు కెరియర్ లో ఒక మైల్ స్టోన్ గా నిలిచిన ఈ చిత్రం ప్రేక్షకులందరికీ మరోసారి అలరించేందుకు రానుంది. భూమిక చావ్లా హీరోయిన్గా నటించిన చిత్రంలో ప్రకాష్ రాజ్ విలన్ పాత్రలో నటించారు. ముఖేష్ రిషి, తెలంగాణ శకుంతల, అజయ్, గీత, ధర్మవరపు సుబ్రహ్మణ్యం, రాజన్, అచ్యుత్ తదితరులు కీలకపాత్రను పోషించారు. ఈ సందర్భంగా దర్శకుడు గుణశేఖర్ మాట్లాడుతూ... "ఒక్కడు, ప్రతి సంవత్సరం మరింత క్రేజ్ పెంచుకుంటూ ఇప్పటికే ఎన్నోసార్లు రీ రిలీజ్ అయినప్పటికీ మరోసారి రీ రిలీజ్ కు సిద్ధమైంది. ఈ నెల 26వ తేదీన సినిమాను 4Kలో విడుదల కానుంది. అందరిలాగా నేను కూడా ఈ సినిమాను చూసేందుకు చాలా ఎక్సైటింగ్ గా ఉన్నాను. ప్రేక్షకులంతా ఈ సినిమాను మరోసారి 4Kలో చూసి అభినందించాలని కోరుకుంటున్నాను" అన్నారు.

## ఊహించని ట్విస్ట్

## 'ఓజీ 2' కోసం పవన్ కళ్యాణ్ స్పీడు!



**వుదయం సినిమా :** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ ప్రస్తుతం ప్రజా కార్యక్రమాల్లో ఫుల్ బిజీగా గడుపుతున్నారు. ఒకపక్క మంత్రిగా, మరోపక్క జనసేన పార్టీ అధినేతగా ఆయన షెడ్యూల్స్ ఎంతో బిజీగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో, పవన్ కల్యాణ్ నుంచి త్వరలో కొత్త సినిమా రావడం దాదాపు అసాధ్యమని ఆయన అభిమానులతో పాటు సినీ వర్గాలు భావించాయి. కానీ, అందరి అంచనాలను తలకిందులు చేస్తూ ప్రస్తుతం సరికొత్త పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. పవన్ కల్యాణ్ కథానాయకుడిగా, టాలెంటెడ్ డైరెక్టర్ సుజీత్ దర్శకత్వంలో వచ్చిన గ్యాంగ్‌స్టర్ డ్రామా 'ఓజీ' (They Call Him OG) గతంలో బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రానికి సీక్వెల్ లేదా ప్రీక్వెల్‌గా 'ఓజీ 2' ఉంటుందని మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు.

**త్వరగానే మొదలైన 'ఓజీ 2' చర్చలు!**

దర్శకుడు సుజీత్ విదేశాల నుంచి తిరిగి వచ్చిన తర్వాతే 'ఓజీ 2' చర్చలు మొదలవుతాయని, ఇందుకు చాలా సమయం పడుతుందని ఇటీవల పవన్ కల్యాణ్ క్రియేటివ్ వర్క్స్ సంస్థ పేర్కొంది. అయితే, పట్టుమని పది రోజులు కూడా గడవక ముందే 'ఓజీ 2' పనులు ఊపందుకున్నాయి. పవన్ కల్యాణ్, దర్శకుడు సుజీత్ కలిసి కథా చర్చల్లో పాల్గొన్న తాజా ఫోటోలను 'పవన్ కల్యాణ్ క్రియేటివ్ వర్క్స్' సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. ప్రస్తుతం ఈ ఫోటోలు నెట్టింట వైరల్‌గా మారడమే కాకుండా, ఫ్యాన్స్‌ను విపరీతంగా ఆశ్చర్యపరుస్తున్నాయి. రాజకీయాలతో ఎంత బిజీగా ఉన్నప్పటికీ, 'ఓజీ 2' ప్రాజెక్టును పట్టాలెక్కించడానికి పవన్ కల్యాణ్ ఎంతటి ఆసక్తితో ఉన్నారో ఈ పరిణామం స్పష్టం చేస్తోంది. అంతా అనుకూలిస్తే ఈ ఏడాదిలోనే 'ఓజీ 2' షూటింగ్ ప్రారంభమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ ప్రతిష్టాత్మక చిత్రానికి ఎస్.ఎస్. తమన్ సంగీతం అందించనున్నారు.

# #VenkyAnil5 #NkrAR2 రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం



**వుదయం:** విక్టరీ వెంకటేష్, నందమూరి కళ్యాణ్ రామ్, బ్లాక్‌బస్టర్ దర్శకుడు అనిల్ రావిపూడి కలయికలో మోస్ట్ ఎవైటెడ్ ఎంటర్టైనర్ (#VenkyAnil5 #NkrAR2) రూపొందుతోంది. 'షైన్ స్క్రీన్స్' బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని సురేష్ ప్రొడక్షన్స్, శ్రీమతి అర్చన, జీ స్టూడియోస్ సమర్పిస్తున్నాయి. వెంకటేష్ , కళ్యాణ్ రామ్ సరసన కీర్తి సురేష్, కృతి శెట్టి కథానాయికలుగా నటిస్తున్నారు.ఇటీవలే ఘనంగా జరిగిన పూజా కార్యక్రమంతో ఈ ప్రాజెక్ట్ లాంఛనంగా ప్రారంభమైంది. తాజాగా, హైదరాబాద్‌లో రేపటి నుంచే సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుందని చిత్ర బృందం ప్రకటించింది. ఈ విషయాన్ని ఒక ఫన్ వీడియో ద్వారా వెల్లడించారు.సినీ పరిశ్రమలో ప్రమోషన్ల విషయంలో కొత్త ట్రెండ్‌ను సెట్ చేస్తున్న దర్శకుడు అనిల్ రావిపూడి, మరోసారి తన క్రియేటివిటీని చాటుకున్నారు. ప్రతి అప్డేట్‌ను సరదాగా, ప్రేక్షకులను ఆకట్టుకునే విధంగా అందిస్తూ ప్రత్యేక గుర్తింపు పొందిన ఆయన, ఈసారి కూడా అలాంటి కాన్సెప్ట్‌తోనే ముందుకొచ్చారు.వీడియోలో అనిల్ రావిపూడి తన టీమ్‌తో మాట్లాడుతూ, అభిమానులు తన ప్రమోషన్లను ఎంతగా ఇష్టపడతారో సరదాగా గుర్తుచేసుకున్నారు. అంతేకాదు, ప్రమోషన్లలో తాను మాస్టర్ అని ప్రశంసిస్తూ అభిమానులు తనకు ఖడ్గం, వీరతిలకం బహూకరించారంటూ ఫన్నీగా చెబుతారు.అయితే ఆ తర్వాత కథలో ఊహించని ట్విస్ట్ వస్తుంది.

# సుకుమార్ - బన్నీ వాస్ నిర్మాణంలో ప్రియదర్శి కొత్త సినిమా!



**వుదయం సినిమా:** ప్రముఖ యంగ్ ప్రొడ్యూసర్ బన్నీ వాస్, జీనియస్ డైరెక్టర్ సుకుమార్ కలిసి ప్రియదర్శి హీరోగా ఓ సినిమాను నిర్మించబోతున్నారు. బన్నీ వాస్ వర్క్స్, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించనున్నాయి. ఈ సినిమాలో తెలంగాణ ఫోక్ సాంగ్స్ ద్వారా పేరు తెచ్చుకున్న నటి నాగదుర్గ హీరోయిన్ గా నటించనుంది. ఈ మూవీ టీమ్ తాజాగా జీనియస్ డైరెక్టర్ సుకుమార్ ను కలిసి బ్లెస్సింగ్స్ తీసుకున్నారు. ఈ మూవీ టీమ్ కు తన బెస్ట్ విశెస్ అందించారు సుకుమార్. ఈ సందర్భంగా హీరోయిన్ నాగదుర్గ బర్త్ డే సెలబ్రేషన్స్ జరిపారు. కంటెంట్ డ్రివెన్ ఫిలింస్ చేయడంలో ప్రసిద్ధి పొందిన సుకుమార్, బన్నీవాస్ కాంబినేషన్ లో వస్తున్న ఈ సినిమాపై మూవీ లవర్స్ లో మంచి అంచనాలు ఏర్పడుతున్నాయి. ప్రామిసింగ్ మూవీస్ చేస్తున్న ప్రియదర్శి హీరో కావడం, ఏ ఫోక్ సాంగ్ చేసినా మిలియన్స్ లో వ్యూస్ రాబట్టే క్రేజ్ ఉన్న నాగదుర్గ హీరోయిన్ గా అరంగేట్రం చేస్తుండటంతో ఈ ప్రాజెక్ట్ మరింత క్రేజీగా మారింది. తెలంగాణ ఫ్యామిలీ బ్యాక్ డ్రాప్ స్టోరీతో ఎంటర్ టైనింగ్ డ్రామాగా ఈ సినిమాను యువ దర్శకుడు వంశీరెడ్డి దొండపాటి రూపొందించనున్నారు.

ఈ నెల 25న ప్రారంభం కానున్న ఈ మూవీ వచ్చే నెల నుంచి రెగ్యులర్ షూటింగ్ జరుపుకోనుంది. ఈ క్రేజీ కాంబో మూవీ గురించి మరిన్ని డీటెయిల్స్ త్వరలో మేకర్స్ వెల్లడించనున్నారు.

# ఆగస్ట్ లో టాక్సిక్ విడుదల..



**వుదయం:** రాకింగ్ స్టార్ యశ్ 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్-అప్స్' ఏర్పడిన అంచనాలు, వరల్డ్ వైడ్‌గా ఉన్న క్రేజ్ గురించి అందరికీ తెలిసిందే. ఈ సినిమా రిలీజ్ డేట్‌ను తాజాగా ప్రకటించారు. ఫాదర్స్ డే సందర్భంగా ఓ స్పెషల్ పోస్టర్‌ను రివీల్ చేస్తూ ఆగస్ట్ 26న సినిమాని రిలీజ్ చేయబోతోన్నట్టుగా ప్రకటించారు. ఇక ఈ పోస్టర్‌ను గమనిస్తే యశ్ రెండు డిఫరెంట్ లుక్స్‌లో కనిపిస్తున్నారు. సరికొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్ అందించేలా 'టాక్సిక్'ను రూపొందించారు.వరమహాలక్ష్మి, ఓనం, ఈద్, రక్షాబంధన్ వంటి పండుగలతో పాటు లాంగ్ వీకెండ్, సెలవుల్ని సద్వినియోగం చేసుకోవాలని టీం ఫిక్స్ అయింది. దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో 'టాక్సిక్'కి పెరిగిన డిమాండ్‌తో లాంగ్ వీకెండ్, పండుగ సీజన్లు బాగానే కలిసి వస్తాయని మేకర్స్ భావిస్తున్నారు. 'టాక్సిక్' గ్లింప్స్, టీజర్, పోస్టర్లు, ఆర్టిస్టుల కారెక్టర్ ఫస్ట్ లుక్ పోస్టర్లు అన్నీ కూడా ప్రాజెక్ట్ మీద హైప్‌ను పెంచేశాయి. ప్రఖ్యాత దర్శకురాలు గీతూ మోహన్‌దాస్, రాకింగ్ స్టార్ యశ్ కాంబోలో రానున్న ఈ మూవీని కేవీఎన్ ప్రొడక్షన్స్, యశ్ స్వీయ బ్యానర్ మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ నిర్మిస్తున్నాయి.

# 'ది ప్యారడైజ్' నుంచి విక్రమ్ మాలిక్ గా రాఘవ్ జుయల్ పవర్ ఫుల్ ఫస్ట్ లుక్ రిలీజ్

**వుదయం:** నేచురల్ స్టార్ నాని పాన్ వరల్డ్ స్పెక్టాకిల్ 'ది ప్యారడైజ్' ఇప్పటికే భారతీయ సినీ పరిశ్రమలో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో ఒకటిగా నిలిచింది. విడుదలైన ప్రతి అప్డేట్‌తో ఈ సినిమాపై అంచనాలు మరింత పెరుగుతూనే ఉన్నాయి. దర్శకుడు శ్రీకాంత్ ఓదెల తన అద్భుతమైన విజన్‌తో ది ప్యారడైజ్ ను ఒక్కో అడుగు విస్తరిస్తూ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీని పెంచుతున్నారు. టైటిల్ గ్లింప్స్, కీలక పాత్రల పరిచయాల తర్వాత తాజాగా మరో ప్రధాన పాత్రను మేకర్స్ పరిచయం చేశారు.ఈ చిత్రంలో విక్రమ్ మాలిక్ పాత్రలో నటిస్తున్న రాఘవ్ జుయాల్ ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. ఈ పాత్ర కోసం రాఘవ్ పూర్తిగా కొత్త అవతార్‌లో కనిపిస్తూ అందరినీ ఆశ్చర్యపరుస్తున్నారు. రా, డేంజరస్, భయానకమైన వ్యక్తిత్వంతో ఉన్న పాత్రలో ఆయన ఒదిగిపోయారు. కర్లీ హెయిర్, ఆభరణాలు, రగ్గడ్ లుక్, అధికారం ప్రతిబింబించే హావభావాలతో విక్రమ్ మాలిక్ పాత్రను ఎంతో పవర్‌ఫుల్‌గా ప్రజెంట్ చేశారు.



# 'ఇరుముడి' నుంచి ఫాదర్స్ డే స్పెషల్ పోస్టర్ రిలీజ్



**వుదయం:** నేచురల్ స్టార్ నాని పాన్ వరల్డ్ స్పెక్టాకిల్ 'ది ప్యారడైజ్' ఇప్పటికే భారతీయ సినీ పరిశ్రమలో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో ఒకటిగా నిలిచింది. విడుదలైన ప్రతి అప్డేట్‌తో ఈ సినిమాపై అంచనాలు మరింత పెరుగుతూనే ఉన్నాయి. దర్శకుడు శ్రీకాంత్ ఓదెల తన అద్భుతమైన విజన్‌తో ది ప్యారడైజ్ ను ఒక్కో అడుగు విస్తరిస్తూ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీని పెంచుతున్నారు. టైటిల్ గ్లింప్స్, కీలక పాత్రల పరిచయాల తర్వాత తాజాగా మరో ప్రధాన పాత్రను మేకర్స్ పరిచయం చేశారు.ఈ చిత్రంలో విక్రమ్ మాలిక్ పాత్రలో నటిస్తున్న రాఘవ్ జుయాల్ ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. ఈ పాత్ర కోసం రాఘవ్పూర్తిగా కొత్త అవతార్‌లో కనిపిస్తూ అందరినీ ఆశ్చర్యపరుస్తున్నారు. రా, డేంజరస్, భయానకమైన వ్యక్తిత్వంతో ఉన్న పాత్రలో ఆయన ఒదిగిపోయారు. కర్లీ హెయిర్, ఆభరణాలు, రగ్గడ్ లుక్, అధికారం ప్రతిబింబించే హావభావాలతో విక్రమ్ మాలిక్ పాత్రను ఎంతో పవర్‌ఫుల్‌గా ప్రజెంట్ చేశారు. మాస్ మహారాజా రవితేజ, ప్రముఖ పాన్-ఇండియా నిర్మాణ సంస్థ 'మైత్రీ మూవీ మేకర్స్' నిర్మిస్తున్న 'ఇరుముడి' చిత్రం కోసం దర్శకుడు శివ నిర్వాణ జతకట్టారు. ఈ చిత్రానికి సంబంధించిన 'ది హార్ట్ ఆఫ్ ఇరుముడి' గ్లింప్స్ కు వచ్చిన అద్భుతమైన స్పందనతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి.

# హనుమాన్ 3D లో అద్భుతంగా ఉంది



**వుదయం సినిమా:** సూపర్ హీరో తేజ సజ్జ సెన్సేషనల్ బ్లాక్‌బస్టర్ హనుమాన్. ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్స్ పై కె.నిరంజన్ రెడ్డి నిర్మించిన ఈ సినిమా 2024లో విడుదలై రికార్డ్ బ్రేకింగ్ కలెక్షన్స్ తో పాన్ ఇండియా ఘన విజయాన్ని సాధించింది. ఈ చిత్రాన్ని జూన్ 25న 3Dలో గ్రాండ్ గా రిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా మేకర్స్ 3D ట్రైలర్ లాంచ్ ఈవెంట్ నిర్వహించారు. సుప్రీం హీరో సాయి దుర్గ తేజ్ ఈ వేడుకకు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. హనుమాన్ 3D ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో సుప్రీం హీరో సాయి దుర్గ తేజ్ మాట్లాడుతూ.. ఈ వేడుకకు విచ్చేసిన అందరికీ ధన్యవాదాలు. మా నిర్మాతలు నిరంజన్ రెడ్డి గారు, చైతన్య రెడ్డి గారు చాలా ప్యాషనేట్‌గా తెలుగు ప్రేక్షకులకు కొత్త టెక్నాలజీతో మంచి సినిమా చూపించాలని భావించి హనుమాన్ చిత్రాన్ని నిర్మించారు. ఇప్పుడు హనుమాన్ 3D రూపంలో వస్తోంది. దయచేసి మీరందరూ జూన్ 25న థియేటర్లకు వచ్చి సినిమా చూడండి. ఈ సినిమాలో చివరి 20 నిమిషాలు నాకు మళ్లీ మళ్లీ చూడాలనిపిస్తుంటుంది. హనుమంతుడు నా బెస్ట్ ఫ్రెండ్. ఆయనను మళ్లీ ప్రత్యక్షంగా చూసిన ఫీలింగ్ ఈ సినిమా ఇస్తుంది. అందరూ కలిసి జూన్ 25న థియేటర్లకు రండి.

Printed, Published & Owned by Sirikonda Maria, Printed at Ashish Publications H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : Sirikonda AUGUSTIN . RNI No.: APTEL/2013/52694. E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.